# పద్మపురాణము



అమరానాథ్ అమర్

# పద్మపురాణము



# అష్టాదశ పురాణం పరిచయం

వ్యాస భగవానుడు 18 పురాణాలను రచించాడు. వీటినే అష్టాదశ పురాణాలు అంటారు. మనిషి నియమబద్ధమైన జీవనం సాగించి మోక్షమార్గం పొందగలిగే ధర్మసూక్షాలను తెలియజేసేవి పురాణాలు. నేటికీ మన గ్రామాలలో, దేవాలయాలలో ఈ పురాణాలు ప్రవచింబడుతున్నాయి. అష్టాదశపురాణాల గురించి క్లుప్తంగా.....

**01. మత్సపురాణం :** దీనిలో 14,000 శ్లోకాలున్నాయి. మత్స్యావతార రూపంలో విష్ణువు మనువుకి బోధించినది మత్స్యపురాణం. మరణించిన పితృదేవతలకు భక్తిశ్రద్ధలతో శ్రాద్ధవిధిని జరపాలని ఉపదేశిస్తున్నట్లు ఇందులోని వాటిని బట్టి తెలుస్తుంది.

**02. మార్కండేయపురాణం :** ఇందులో 9,000 శ్లోకాలున్నాయి. మార్కండేయ మహర్షిచే చెప్పబడింది. శివ, విష్ణు మహత్యం, చండీహోమం మొదలైనవి ఇందులో ఉన్నాయి.

**03. భాగవత పురాణం :** ఈ పురాణంలో 18,000 శ్లోకాలు కలవు. వేదవ్యాసుడు శుకునకు, శుకుడు పరీక్షత్ మహారాజుకు చెప్పిన విష్ణు అవతారాలు, కృష్ణచరిత్ర ఇందులోని అంశాలు

**04. భవిష్యపురాణం :** ఈ పురాణంలో 14,500 శ్లోకాలున్నాయి. సూర్యభగవానునిచే మనువుకు చెప్పబడినవి. వర్ణాశ్రమ ధర్మాలు, భవిష్యత్ సంగతులు ఇందులో చెప్పబడినవి

**05. బ్రహ్మపురాణం :** ఈ పురాణంలో 10,000 శ్లోకాలున్నాయి. ధర్మాన్ని రక్షించడం ద్వారా రాజ్యం, స్వర్గం, ఆయువు, కీర్తి, మెక్షం సిద్ధిస్తాయని ఈ పురాణం చెబుతుంది.

**06. బ్రహ్మాండపురాణం :** ఇందులో12,000 శ్లోకాలున్నాయి. లలితా సహస్రనామ స్తోత్రాలు భారతదేశపు భౌగోళిక వర్ణన, ఖగోళశాస్త్రం ఇందులో ఉన్నాయి.

**07. బ్రహ్మ వైవర్త పురాణం :** దీనిలో 18,000 శ్లోకాలున్నాయి. సృష్టికర్త,

www.sanatanadharm.com

# అష్టాదశ పురాణం పరిచయం

సృష్టికి సంబంధించిన విషయాలు, అతిథి మర్యాదలు ఇందులో ఉన్నాయి.

**08. వరాహ పురాణం :** ఇందులో 24 వేల శ్లోకాలున్నాయి. విష్ణు ఆరాధన, వ్రతకల్పాలు, పుణ్యక్షేత్ర వర్ణన ఇందులో ఉన్నాయి.

**09. వామనపురాణం :** దీనిలో 10,000 శ్లోకాలున్నాయి, పులస్త్యమహర్షి నారదునకు ఉపదేశించినవి. శివ, విష్ణు, ఆరాధని, భూగోళం, ఋతువర్ణన ఇందులో ఉన్నాయి.

**10. వాయిపురాణం :** ఇందులో 24,000 శ్లోకాలున్నాయి. ఇది వాయిదేవునిచే చెప్పబడింది. కాలమానం, సౌరమండల వర్ణన ఇందులో చెప్పబడివనవి.

**11. విష్ణుపురాణం :** ఇందులో 23,000 శ్లోకాలున్నాయి. పరాశరుడు తన శిష్యునికి బోధించినవి. శివకేశవుల మధ్య భేదం లేదని బోధిస్తుంది.

**12. అగ్నిపురాణం :** దీనిలో 15,400 శ్లోకాలున్నాయి. అగ్నిచే వశిష్టునకు ఉపదేశింపబడినది. దీనిలో వ్యాకరణం, ఛందస్సు, వైద్యం, లౌకిక ధర్మాలు, జ్యోతిష్యం, ఖగోళం వంటి శాస్త్రాలున్నాయి.

**13. నారదపురాణం :** నారదపురాణంలో 25,000 శ్లోకాలున్నయి. నారదుడు నలుగురు బ్రహ్మమానస పుత్రులకు ఉపదేశించినది. శివస్తోత్రం, వేదాంగాలు మొదలైనవి ఇందులో ఉన్నాయి.

**14. స్కందపురాణం :** దీనిలో 81,000 శ్లోకాలున్నాయి. ఇది కుమారస్వామిచే చెప్పబడింది. శ్రీ సత్యనారాయణస్వామి వ్రతం వంటి అనేకమైన వ్రతాలు గురించి చెప్పబడినవి.

**15. లింగపురాణం :** దీనిలో శివుని ఉపదేశాలు, శివమహిమ, ఖగోళ, జ్యోతిష్య, భూగోళ శాస్త్రాలు గురించి వివరింపబడ్డాయి.

**16. గరుడపురాణం :** ఇందులో 19,000 శ్లోకాలున్నాయి. ఇది విష్ణువుచే గరుత్మంతునికి ఉపదేశించబడిన పురాణం. జనన మరణాలు,

# అష్టాదశ పురాణం పరిచయం

**17. కూర్మపురాణం:-** దీనిలో 17,000 శ్లోకాలున్నాయి. కూర్మావతారంలో చెప్పబడింది. శివ, విష్ణు ఆరాధన, పుణ్యక్షేత్రాల ప్రశస్తి ఇందులో ఉన్నాయి.

**18. పద్మపురాణం:-** పద్మపురాణంలో 85,000 శ్లోకాలున్నాయి. పూజలు, విభూతి, ధర్మము మొదలగు వాటిని గురించి వివరించేదే పద్మపురాణం.

కశ్యపుడు తదితరులకు ఇచ్చారు. అలా వేదాలు పరంపరాగతంగా సాగిపోతూ ఉన్నాయి. వేదాలు ప్రజలకు క్లిష్టమైనవి కనుక అందుబాటులో లేనివి కనుక వేదవ్యాసుడు వేద ఉపనిషత్తుసారంతో కూడిన అష్టాదశ పురాణాలను రచించారు. పురాణాలను వ్యాసుడు తన శిష్యుడైన రోమహర్షణుకి చెప్పారు. రోమహర్షుడు తిరిగి వాటిని తన శిష్యులైన త్రైయారుణి, కశ్యపుడు, సావర్ణి లాంటి శిష్యులకు అందించారు. ఆ తర్వాత అలా ఒకరి నుండి ఒకరికి సంక్రమించాయి.

ఇట్లు.
అమరానాథ్ అమర్





www.sanatanadharm.com

# Ashtadasa Puranalu

# అష్టాదశ పురాణాలు













www.sanatanadharm.com

అమరానాథ్ అమర్

# పద్మపురాణము



## విషయ సూచిక.


పద్మపురాణంలో చెప్పిన ప్రధాన విషయాలు................-01

పద్మపురాణ ప్రాశస్త్యం ......................................................-03

క్షీరసాగర మథనం..............................................................-03

మహాలక్ష్మి ఆవిర్భావం..........................................................-07

దక్షుడు చేసిన సృష్టి...........................................................-08

కశ్యప వంశం ...................................................................-10

వినత సంతానం.................................................................-11

కద్రువ సంతానం................................................................-11

కశ్యపుడి ఇతర సంతానం....................................................-12

జ్యేష్ఠపూర్ణిమా వ్రతం ..........................................................-12

గర్భిణీస్త్రీలు పాటించాల్సిన నియమాలు...............................-14

మన్వంతరాలు....................................................................-15

పృథు మహారాజు కథ..........................................................-17

పితృవంశాల చరిత్ర.............................................................-19

కర్ణ-అర్జునుల జన్మవృత్తాంతం...............................................-22

దేవతలు చేసిన రుద్రస్తుతి ..................................................-27

శంకరుడు చేసిన బ్రహ్మస్తుతి...............................................-27

శంకరుడు చేసిన శ్రీహరి స్తవం.............................................-28

బ్రహ్మ సభా వర్ణనం............................................................-30

దేవతలు చేసిన బ్రహ్మస్తుతి.................................................-33

పాపాలు వాటి ఫలితాలు.....................................................-35

త్రివిధ భక్తి స్వరూపం ........................................................-36

గురుసేవా విధానం.............................................................-38

గృహస్థ ధర్మం...................................................................-39


www.sanatanadharm.com

అమరానాథ్ అమర్

# పద్మపురాణము



## విషయ సూచిక.


ఉత్తమ బ్రాహ్మణుడి లక్షణం ........................................-40
దేవీ క్షేత్రతీర్థ ప్రశంశ........................................-41
గాయత్రీ దేవి వరదానం........................................-45
గాయత్రీమంత్ర ఫలం........................................-46
శంకరకృత గాయత్రీ స్తుతి........................................-47
బ్రహ్మ చేసిన యజ్ఞ వైభవం........................................-49
నారాయణుడు చేసిన బ్రహ్మస్తుతి........................................-50
సరస్వతీ తీర్థ మహిమ........................................-51
అగస్త్యుడు సముద్రాన్ని త్రాగటం........................................-53
దేవతలు చేసిన అగస్త్య స్తుతి ........................................-54
సప్తర్షి ఆశ్రమం........................................-55
ఋషులు చెప్పిన ధర్మం........................................-56
ధనం గురించి మహర్షుల అభిప్రాయం........................................-57
ఆకలితో ఉన్నవాడి స్థితి........................................-60
అన్నదాన విధి........................................-61
వృక్షాలు-అవి ఇచ్చే ఫలితాలు........................................-61
సౌభాగ్య శయన వ్రతం ........................................-62.
నాగ తీర్థం........................................-65
శివదూతీ చరిత్ర........................................-68
శివుడు చేసిన శివదూతీ స్తుతి........................................-70
శ్రీరాముడు చేసిన శంకరస్తుతి........................................72
రాముడు చేసిన శివస్తుతి........................................-72
బ్రహ్మదేవుడి వరప్రదానం........................................-74
శ్రీహరి చేసిన బ్రహ్మ స్తుతి........................................-75
రుద్రుడు చేసిన బ్రహ్మ స్తుతి........................................-76
భూలోకంలో బ్రహ్మ క్షేత్రాలు........................................-78
గోపూజా మంత్రం........................................-80
ప్రహ్లాదుడి పూర్వజన్మ వృత్తాంతం శివశర్మ చరిత్ర.........-80


www.sanatanadharm.com

అమరానాథ్ అమర్

# పద్మపురాణము



## విషయ సూచిక.


ధర్మోపాఖ్యానం........................................-88
సోమశర్మ వృత్తాంతం........................................-92
సోమశర్మ చేసిన శ్రీహరి స్తవం........................................-93
అంగుడు చేసిన వాసుదేవ స్తుతి........................................-97
వాసుదేవ స్తుతి........................................-97
దాన మాహాత్మ్యం........................................-100
మాతాపితల సేవాఫలం........................................-105
బ్రహ్మ ఘాతకులు........................................-107
పాపులు-పాపాలు........................................-108
సుకృత కర్మ ఫలం........................................-110
తులసీ మాహాత్మ్యం ........................................-111
ఉసిరికాయ ప్రాశస్త్యం........................................-111
పద్మపురాణం ఫలశ్రుతి........................................-112


::::::::::::::::::::::::::::::::::::::::::::::::::::::::::::::::::::::::

www.sanatanadharm.com



# పద్మపురాణము



శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ |
ప్రసన్నవదనం ధ్యాయేత్సర్వ విఘ్నోపశాంతయే ||
నారాయణం నమస్కృత్య నరంచైవ నరోత్తమమ్ |
దేవీం సరస్వతీం వ్యాసం తతో జయముదీరయేత్ ||

అష్టాదశ పురాణాలలో రెండవది పద్మపురాణం. "హృదయం పద్మ సంజ్ఞతమ్" అన్న మాట ప్రకారం శ్రీమహావిష్ణువు హృదయంతో ఈ పురాణం పోల్చబడింది. పురాణ పురుషుడైన శ్రీమహావిష్ణువు నాభికమలం నుంచి మొదలైన సృష్టిని ఆధారంగా చేసుకుని చెప్పబడ్డ పురాణం కాబట్టి దీనికి పద్మపురాణం అనే పేరు వచ్చింది. "పాద్మం పంచపంచాశత్సహస్రాణీహ పఠ్యతే" అన్న వచనం ప్రకారం ఈ పురాణంలో మొత్తం 55 వేల శ్లోకాలున్నాయి.

యథా పంచేంద్రియస్సర్వ ః శరీరీతి నిగద్యతే |
తథేదం పంచభిః ఖండైరుదితం పాపనాశనమ్ ||

మానవులకి కళ్ళు, ముక్కు, చెవులు, నాలుక, చర్మం అనే అయిదు ఇంద్రియాలు ఎలా ఉన్నాయో అదేవిధంగా ఈ పురాణంలో కూడా 5 ఖండాలున్నాయి. అవి 1. సృష్టి ఖండం 2. భూమిఖండం 3. స్వర్గ ఖండం 4. పాతాళ ఖండం 5. ఉత్తర ఖండం అని.

## పద్మపురాణంలో చెప్పిన ప్రధాన విషయాలు

**1. సృష్టి ఖండం :-** ఈ ఖండంలో మొత్తం 82 అధ్యాయాలున్నాయి. వీటిలో - పుష్కర మాహాత్మ్యం, వేదపాఠలక్షణం, దానప్రశంశ, వ్రత ప్రశంశ, పార్వతీ కల్యాణం, తారకోపాఖ్యానం, గయాదిమాహాత్మ్యం, కాలకేయాది అసురులవధ, గ్రహాల అర్చనావిధానం, అర్జునకర్ణుల ఉత్పత్తి, సోమవంశ వర్ణనం, క్రోష్టువంశ వర్ణనం, పృథుమహారాజు వృత్తాంతం బ్రహ్మచేసిన యజ్ఞం, వైష్ణవధర్మం, భీమద్వాదశీ వ్రతవిధి, ఆదిత్యశయన వ్రతవిధి, వృక్షాలునాటే విధి, వామనావతార చరిత్ర, నాగతీర్థవర్ణనం, ప్రేత పంచక కథ, మార్కండేయుడి చరిత్ర, అన్నదాన మహిమ, పద్మంనుంచి బ్రహ్మపుట్టటం, తారకాసుర యుద్ధం లాంటి ప్రధాన విషయాలు సవివరంగా చెప్పబడ్డాయి.

**2. భూమి ఖండం :** ఈ ఖండంలో మొత్తం 125 అధ్యాయాలున్నాయి. వీటిలో ప్రధానంగా శివశర్మ కథ, సువ్రతోపాఖ్యానం, పాపపుణ్యవివక్ష, బలదైత్యవధ, వృత్రాసురవధ, పృథుచరిత్ర, వేనుడిచరిత్ర, సునీథ చరిత్ర, వేనోపాఖ్యానం, అంగవశీకరణం, సుకళా చరిత్ర, సుదేవి చరిత్ర, వీరధర్మ వర్ణనం, పద్మావతీ చరితం శుక్రదమన వివాదం, కృకల ధర్మ సంవాదం, పితృతీర్థవర్ణనం, మాతృ పితృతీర్థ

www.sanatanadharm.com అమరనాథ్ అమర్

# పద్మపురాణము

మాహాత్మ్యం నహుష యయాతి చరిత్ర, శరీరదోష వర్ణనం, సుకృత, దుష్కృత కర్మవిపాకం, శివధర్మకథనం, యమలోక పీడా వర్ణనం, యయాతి యవ్వనం, శర్మిష్ఠాదేవయానుల వృత్తాంతం, గురుతీర్థనిరూపణం, రాజజైమిని సంవాదం, హుండదైత్యుడి వధ, అశోక సుందరి కథ, కామోదాఖ్యానం, విహుండవధ, చ్యవన కుంజల సంవాదం, సిద్ధాఖ్యానం లాంటి ప్రధాన విషయాలు ఈ ఖండంలో వివరంగా వర్ణించబడ్డాయి.

**3. స్వర్గ ఖండం :** ఈ ఖండంలో మొత్తం 39 అధ్యాయాలున్నాయి. వీటిలో -బ్రహ్మాండోత్పత్తి వర్ణనం, భూమిలోక సంస్థానం, తీర్థాఖ్యానం, నర్మదావృత్తాంతం, కురుక్షేత్రంలో ఉండే ప్రసిద్ధతీర్థాలు, కాళిందీ పుణ్యకథ, కాశీమాహాత్మ్యం, గయామాహాత్మ్యం, ప్రయాగ మాహాత్మ్యం, కర్మయోగ నిరూపణం, వ్యాస జైమిని సంవాదం, సముద్ర మథనం, వ్రతాఖ్యానం, ఊర్జపం చాహమహాత్మ్యం, సర్వాపరాధాలనీ తొలగించే దివ్యస్తోత్రం లాంటి ప్రధాన విషయాలు ఈ స్వర్గ ఖండంలో చెప్పబడ్డాయి.

**4. పాతాళఖండం :** ఈ ఖండంలో మొత్తం 113 అధ్యాయాలున్నాయి. వీటిలో -రామరాజ్యాభిషేచనం, రాముడు చేసిన అశ్వమేధయాగం, పౌలస్త్యవంశ చరిత్ర, హయచర్య, పవిత్రమైన వివిధ రాజుల కథలు. జగన్నాథుడి వర్ణన, సకలపాపాల్నీ పోగొట్టే బృందావన మాహాత్మ్యం, కృష్ణావతారాన్ని ధరించిన శ్రీహరి లీలలు, మాధవస్నాన మాహాత్మ్యం వివిధ రకాల దానాలు వాటి ఫలితాలు, భూవరాహ సంవాదం, యమ-బ్రాహ్మణుల కథ, రాజదూత కథ, శ్రీకృష్ణ స్తోత్రాలు, శివ-శంభు సమాయోగం, దధీచోపాఖ్యానం, భస్మ మాహాత్మ్యం, శివమాహాత్మ్యం, దేవరాతసుతుడి ఉపాఖ్యానం, పురాణజ్ఞుడి ప్రశంశ, గౌతమాఖ్యానం, శివగీతా, రామకథ, భరద్వాజుడి ఆశ్రమం లాంటి ప్రధాన విషయాలన్నీ ఈ పాతాళ ఖండంలో చెప్పబడ్డాయి.

**5. ఉత్తర ఖండం :** ఇందులో మొత్తం 282 అధ్యాయాలున్నాయి. వీటిలో ప్రధానంగా శివుడు పార్వతిదేవికి చెప్పిన 'పర్వతాఖ్యానం', జలంధర కథ, గంగా, ప్రయాగ కాశీ, గయాతీర్థక్షేత్రాల పుణ్యకథలు, అన్నదాన మహిమ, మహాద్వాదశీవ్రతం,ఇరవైనాలుగు ఏకాదశుల మాహాత్మ్యం, విష్ణు ధర్మ సమాఖ్యానం, విష్ణు సహస్రనామం, కార్తీక వ్రతమాహాత్మ్యం, మాఘస్నాన ఫలం, జంబూతీర్థమహిమ, నృసింహోత్పత్తి, దేవశర్మాఖ్యానం, గీతా మాహాత్మ్యం, భక్తి మహిమ, శ్రీమద్భాగవత మహిమ, ఇంద్ర ప్రస్థమాహాత్మ్యం, మంత్ర రత్నాభిధానం, మత్స్యాది అవతారాలు, రామనామశతకం, రామనామ మహిమ లాంటి ప్రధాన విషయాలు ఈ అయిదో ఖండంలో సవివరంగా చెప్పబడ్డాయి.

www.sanatanadharm.com

# పద్మపురాణము



## పద్మపురాణ ప్రాశస్త్యం

పురాణం సర్వశాస్త్రాణాం ప్రథమం బ్రహ్మణా స్మృతమ్ |
బహుశాస్త్రం సమభ్యస్య బహువేదాన్ సవిస్తరాన్ ||

అన్ని శాస్త్రాలకన్నా బ్రహ్మదేవుడు మొట్ట మొదట పురాణశాస్త్రాన్నే స్మరించాడు. ఎన్ని శాస్త్రాలు చదివినా, ఎన్ని వేదాలు పారాయణ చేసినా పురాణ శ్రవణం చేయని వారికి పరమాత్మ సాక్షాత్కారం లభించదు.

ఏవంయన్మహిమాలోకేలోక విస్తారకారణమ్ |
తస్య విష్ణోః పరేశస్య నానావిగ్రహధారిణః |
ఏవం పురాణ రూపంవై తత్రపాద్మం పరంమహత్ ||

సకలలోకాల్నీ తరింపచేసే మాహాత్మ్యం కలిగినవాడు, నానావిధ అవతారాల్ని ధరించేవాడు అయిన శ్రీమన్నారాయణుడు పురాణ పురుషుడు. ఆయన శరీరంలో వివిధ అవయవాలే అష్టాదశపురాణాలు. వాటిలో సర్వోత్తమమైనది పద్మపురాణం.

ఏతదేవ మహాపద్మమద్భుతం యన్మయం జగత్ ।
తద్వృత్తాంతాశ్రయం తస్మాత్పద్మమిత్యుచ్యతే బుధైః ||
పాద్మమేతత్పురాణాంతు స్వయం దేవో భవద్ధరిః ||

ఈ పద్మం మహాద్భుతమైనది. ఈ చరాచర ప్రపంచమంతా పద్మస్వరూపమే. అలాంటి పద్మ (జగత్తు) వృత్తాంతాన్ని వివరించేది కాబట్టి దీన్ని పద్మపురాణం అన్నారు. ఈ పద్మ పురాణాన్ని శ్రీహరి హృదయంగా చెప్పినప్పటికీ తిరిగి ఈ పురాణం సాక్షాత్తు శ్రీహరి సంపూర్ణ స్వరూపంగా వర్ణించబడింది.

## క్షీరసాగర మథనం

ఒకనాడు అత్రి కుమారుడైన దుర్వాసమహర్షి భూమండలమంతా సంచరిస్తున్న సమయంలో ఆయనకి ఒక విద్యాధర స్త్రీ కనిపించింది. ఆమె చేతిలో సువాసనలు వెదజల్లుతున్న అందమైన పూలమాల ఉంది. దాన్ని చూసి ముచ్చటపడ్డ దుర్వాసుడు తనకిమ్మని అడిగాడు. ఎంతో సంతోషంగా ఆ విద్యాధరి తన చేతిలోని మాలని ఆయనకిచ్చింది. ఆ మాలను గ్రహించిన దుర్వాసుడు ఎంతో ఆనందించి అక్కడ నుంచి బయలుదేరి దివ్యమైన ప్రదేశాలు చూస్తూ తన సంచారాన్ని కొనసాగించాడు.

అమరానాథ్ అమర్

www.sanatanadharm.com

# పద్మపురాణము



అన్నిలోకాలూ తిరుగుతూ దుర్వాసుడు ఒకనాడు స్వర్గానికి వచ్చాడు. దారిలో ఆయనకి ఐరావతం మీద ఊరేగుతూ వస్తున్న దేవేంద్రుడు కనిపించాడు. దుర్వాసుడు వెంటనే తన తలమీద ధరించిన పూలమాలని ఐరావతం మీద కూర్చున్న ఇంద్రుడి మీదకి విసిరేసాడు. ఇంద్రుడు దాన్ని అందుకుని అంతేవేగంతో తన ఐరావతం మీదకి తిరిగి విసిరాడు. ఆ మాల ఐరావతం కుంభస్థలాన్ని అలంకరించి కైలాసం మీద ఉన్న గంగ లాగా శోభించింది. తన తలమీద పడ్డ పూలమాల సువాసన ఏనుగు నాసాగ్రాలకి సోకింది. " ఆ పూలవాసనకి మత్తెక్కిన ఐరావతం తన తొండంతో దాన్ని తీసి నేలకేసి కొట్టింది. అది చూసిన దుర్వాసుడికి ఆగ్రహం కలిగింది. తానెంతో గౌరవంతో సమర్పించిన పూలహారాన్ని దేవేంద్రుడు ఏనుగుమీదకి నిర్లక్ష్యంగా విసిరేస్తాడా। వాడికి ఎంత పొగరు? అని భావించాడు. వెంటనే "దేవేంద్రా! నీకు మదం ప్రకోపించింది. లక్ష్మీప్రదమైన నేనిచ్చిన పూలమాలని ధరించకుండా నిర్లక్ష్యంగా విడిచిపెట్టావు. కనీసం ఇచ్చిన నన్ను అభినందించలేక పోయావు. నీ పాపానికి గాను నీ త్రిభువన సామ్రాజ్య సంపద నశించుగాక! నీ పాలనలో ఉన్న ముల్లోకాలూ లక్ష్మీ హీనమైపోగాక! అని శపించాడు.

దుర్వాసుడి శాపం విన్నాక ఒక్కసారిగా ఇంద్రుడి కళ్ళు తెరుచుకున్నాయి. తను చేసిన అపరాధమేమిటో అతడికి తెలిసింది. వెంటనే ఏనుగుని దిగి దుర్వాసుడి కాళ్ళపై పడ్డాడు. ఎంతవేడుకున్నా పరమ కోపిష్ఠి అయిన దుర్వాసుడు ఇంద్రుణ్ణి కనికరించలేదు. అతడి ప్రార్థన ఏమాత్రం వినకుండా అక్కణ్ణుంచి వెళ్ళి పోయాడు. ఇక చేసేదేం లేక ఇంద్రుడు తన అమరావతికి తిరిగి బయలుదేరాడు.

దుర్వాసుడి శాపం ఫలించటం ప్రారంభమైంది. దేవేంద్రుడి పాలనలో ఉన్న అన్నిలోకాల్లో సంపదలు తరిగిపోసాగాయి. ఎక్కడ యజ్ఞయాగాలు కొనసాగటం లేదు. తపస్సులు చేయటం లేదు. దానధర్మాలు లేవు. ఇలా ప్రపంచమంతా తేజోహీనంగా మారిపోయింది. అన్ని రకాలుగా లోకాలన్నీ అంధకార బంధురంగా మారిపోయాయి. ఇదే తగిన సమయంగా భావించారు దానవులు. బలహీనులై, తేజోవిహీనులుగా మారిపోయిన

www.sanatanadharm.com

# పద్మపురాణము



దేవతలమీద దాడి చేసారు. వారి ధాటికి తట్టుకోలేక దేవతలందరూ తమ తమ లోకాల్ని విడిచి పారిపోయారు. ఆ విధంగా దానవుల దాడి నుంచి తప్పించుకున్న దేవతలంతా ఒకచోటికి చేరి, ఈ కష్టాల నుంచి గట్టె కెంచగలిగేవాడు శ్రీహరేనని తీర్మానించారు. వెంటనే అందరూ కలిసి సామూహికంగా శ్రీహరిని చేరి ఆయన్ని శరణువేడారు. దేవతల బాధలు విన్న శ్రీహరి వారిని ఓదార్చి "దేవతలారా! మీరేమీ చింతించకండి, ముందు మీరంతా వెళ్ళి దానవులతో సంధిచేసుకోండి. మీరు వారు కలిసి క్షీరసాగరాన్ని మథించండి. దానికోసం మంధర పర్వతాన్ని కవ్వంగా వాసుకి సర్పాన్ని త్రాడుగా చేసుకోండి. నేను మీకు సహాయంగా ఉంటాను. సముద్ర మథనం ద్వారా అమృతం ఆవిర్భవిస్తుంది. దాన్ని త్రాగటం వల్ల మీరు అమిత బలశాలురుగా మారి అమరులౌతారు ఇక వెళ్ళి వెంటనే పని ప్రారంభించండి" అని చెప్పి పంపాడు.

శ్రీహరి మాట ప్రకారం దేవతలు దానవులతో సంధికుదుర్చుకుని, మంధర పర్వతం వాసుకి సర్పం సాయంతో క్షీరసాగరాన్ని మథించటం ప్రారంభించారు. ఆ మథనంలో మొదటగా సురపూజిత అయిన కామధేనువు ఆవిర్భవించింది. దాన్ని చూసి దేవతలు దానవులు ఇద్దరూ ఎంతో ఆనందించారు. దాన్ని దేవతలు గ్రహించారు. తిరిగి మథనం ప్రారంభమైంది. కొద్ది సేపటికి ఆ సముద్రంలోనించి మత్తు గొలిపే చూపులతో, తూలుతున్న శరీరంతో వారుణీ శక్తి పుట్టింది. ఆమె ఆకారాన్ని చూసి దేవతలు తిరస్కరించగా దైత్యులు ఎంతో ఆనందంతో ఆ వారుణీ శక్తిని స్వీకరించారు. తరువాత పారిజాత వృక్షం ఆవిర్భవించి దేవతల నందన వనంలో స్థిరంగా నిలిచింది. దాని తరువాత అరవై కోట్ల అప్సర గణాలు ఆవిర్భవించారు. పుణ్యజీవులైన వారంతా దేవదానవుల చేత గౌరవించబడ్డారు. వారి తరువాత చల్లని వెన్నెలలు కురిపిస్తూ చంద్రుడుదయించాడు. తన తలలో శిరోభూషణంగా అలంకరించుకుంటానని శంకరుడు చంద్రుణ్ణి గ్రహించాడు. ఆ వెంటనే భయంకరమైన జ్వాలలు వెదజల్లుతూ కాలకూట విషం ఆవిర్భవించింది. దాని చూసి దేవదానవులిద్దరూ భయపడిపోయారు.

www.sanatanadharm.com


అందరి ప్రార్థన విన్న పరమేశ్వరుడు

# పద్మపురాణము



దేవతలమీద దాడి చేసారు. వారి ధాటికి తట్టుకోలేక దేవతలందరూ తమ తమ లోకాల్ని విడిచి పారిపోయారు. ఆ విధంగా దానవుల దాడి నుంచి తప్పించుకున్న దేవతలంతా ఒకచోటికి చేరి, ఈ కష్టాల నుంచి గట్టె కెంచగలిగేవాడు శ్రీహరేనని తీర్మానించారు. వెంటనే అందరూ కలిసి సామూహికంగా శ్రీహరిని చేరి ఆయన్ని శరణువేడారు. దేవతల బాధలు విన్న శ్రీహరి వారిని ఓదార్చి "దేవతలారా! మీరేమీ చింతించకండి, ముందు మీరంతా వెళ్ళి దానవులతో సంధిచేసుకోండి. మీరు వారు కలిసి క్షీరసాగరాన్ని మథించండి. దానికోసం మంధర పర్వతాన్ని కవ్వంగా వాసుకి సర్పాన్ని త్రాడుగా చేసుకోండి. నేను మీకు సహాయంగా ఉంటాను. సముద్ర మథనం ద్వారా అమృతం ఆవిర్భవిస్తుంది. దాన్ని త్రాగటం వల్ల మీరు అమిత బలశాలురుగా మారి అమరులౌతారు ఇక వెళ్ళి వెంటనే పని ప్రారంభించండి" అని చెప్పి పంపాడు.

శ్రీహరి మాట ప్రకారం దేవతలు దానవులతో సంధికుదుర్చుకుని, మంధర పర్వతం వాసుకి సర్పం సాయంతో క్షీరసాగరాన్ని మథించటం ప్రారంభించారు. ఆ మథనంలో మొదటగా సురపూజిత అయిన కామధేనువు ఆవిర్భవించింది. దాన్ని చూసి దేవతలు దానవులు ఇద్దరూ ఎంతో ఆనందించారు. దాన్ని దేవతలు గ్రహించారు. తిరిగి మథనం ప్రారంభమైంది. కొద్ది సేపటికి ఆ సముద్రంలోనించి మత్తు గొలిపే చూపులతో, తూలుతున్న శరీరంతో వారుణీ శక్తి పుట్టింది. ఆమె ఆకారాన్ని చూసి దేవతలు తిరస్కరించగా దైత్యులు ఎంతో ఆనందంతో ఆ వారుణీ శక్తిని స్వీకరించారు. తరువాత పారిజాత వృక్షం ఆవిర్భవించి దేవతల నందన వనంలో స్థిరంగా నిలిచింది. దాని తరువాత అరవై కోట్ల అప్సర గణాలు ఆవిర్భవించారు. పుణ్యజీవులైన వారంతా దేవదానవుల చేత గౌరవించబడ్డారు. వారి తరువాత చల్లని వెన్నెలలు కురిపిస్తూ చంద్రుడుదయించాడు. తన తలలో శిరోభూషణంగా అలంకరించుకుంటానని శంకరుడు చంద్రుణ్ణి గ్రహించాడు. ఆ వెంటనే భయంకరమైన జ్వాలలు వెదజల్లుతూ కాలకూట విషం ఆవిర్భవించింది. దాని చూసి దేవదానవులిద్దరూ భయపడిపోయారు.

www.sanatanadharm.com



అందరి ప్రార్థన విన్న పరమేశ్వరుడు

# పద్మపురాణము



ఆ విషాన్ని తన కంఠంలో ధరించాడు. అందువల్లనే ఆయన నీలకంఠుడయ్యాడు. ఆయన త్రాగగా మిగిలిన గరళాన్ని అక్కడే ఉన్న నాగులు త్రాగాయి.

## మహాలక్ష్మి ఆవిర్భావం

క్షీరసాగర మథనం కొనసాగుతోంది. కాలకూట విషం తరువాత కొద్దిసేపటికి అమృతభాండం ధరించిన ధన్వంతరి ఆ పాల సముద్రం నుంచి ఆవిర్భవించాడు. ఆ తరువాత వరుసగా ఉచ్చైశ్రవం (గుర్రం), ఐరావతం జన్మించాయి. వాటి వెంటే వికసించిన తామరపువ్వు మీద కూర్చుని సర్వాలంకార సంశోభిత అయిన మహాలక్ష్మి దేవి పాలసముద్రం నుంచి బైటికి వచ్చింది. సర్వమంగళకారిణి అయిన ఆ దేవిని చూసి ఋషులు, మునులు ఎంతో ఆనందించి శ్రీ సూక్తంతో ఘనంగా స్తుతించారు. ఆమె రాక సందర్భంగా విశ్వావసు గంధర్వులు పాటలు పాడగా, అప్సరగణాలు నాట్యాలు చేశారు. గంగాది నదులు దేవి స్నానం కోసం విచ్చేశాయి. దిగ్గజాలన్నీ స్వర్ణ కుంభాలతో గంగాజలాన్ని తీసుకుని మహాలక్ష్మి దేవిని అభిషేకించాయి. క్షీరసాగరుడు స్వయంగా పైకివచ్చి ఎప్పటికీ వాడిపోని పద్మాలమాలని దేవికి సమర్పించాడు.

దేవశిల్పి విశ్వకర్మ లక్ష్మిదేవికి దివ్యమైన స్వర్ణాభరణాల్ని తయారుచేసి ఇవ్వగా వాటిని ధరించి సర్వాలంకార సంశోభితగా మహాలక్ష్మిదేవి అందరికీ దర్శనమిచ్చింది. మహా సౌందర్యంతో కోటి సూర్యులకాంతితో వెలుగొందుతున్న ఆ దేవిని చూసి ఆమె లావణ్యానికి మైమరచిపోయి దేవతలు, దానవులు ఎవరికి వారు ఆమెని స్వీకరించాలని పోటీపడ్డారు. అదే సమయంలో బ్రహ్మదేవుడు అక్కడికి వచ్చి లక్ష్మిదేవిని శ్రీహరికి సమర్పించాడు. అందరూ చూస్తుండగా బ్రహ్మమాటని గౌరవించిన శ్రీహరి లక్ష్మిదేవిని తన వక్షఃస్థలం మీద ధరించాడు.

శ్రీహరిచేత వరించబడ్డ లక్ష్మిదేవి ఆయనతో "స్వామీ! నన్ను స్వీకరించినందుకు చాలా సంతోషం. నన్నెప్పుడూ మీరు విడవకండి. మీ హృదయమే నాకు తగిన స్థానం. మీ ఆజ్ఞల్ని నేను శిరసావహిస్తాను" అని సవినయంగా అని, తన చేతిలో ఉన్న పూలమాలని ఆయన మెళ్ళో వేసింది.

www.sanatanadharmm.com

అమరానాథ్ అమర్

# పద్మపురాణము



ఆ దివ్య దృశ్యాన్ని చూసి దేవతలంతా ఎంతో సంతోషించి వారి మీద పూలవాన కురిపించారు.

లక్ష్మీదేవి తమకి దక్కకుండా శ్రీహరిని వరించటంతో దానవులంతా ఎంతో బాధపడ్డారు. దేవతల మీద వారికి కోపం వచ్చింది. వారికి ధన్వంతరి అమృతభాండం పట్టుకుని కనిపించాడు. అంతే ఒక్కసారిగా ఆయన చేతిలో ఉన్న భాండాన్ని లాక్కుని పరుగెత్తారు. అది చూసి దేవతలంతా ఎంతో ఆందోళనపడ్డారు. శ్రీహరి వారిని ఊరడించి మోహినీ రూపాన్ని ధరించి వారి ముందుకెళ్ళాడు. తన మాయోపాయంతో వారందర్నీ పరవశుల్ని చేసి, మోహపరిచి అమృతాన్ని మొత్తం దేవతలకే దక్కేలా చేసాడు. దానవుల దగ్గరకొచ్చేసరికి ఒక్క చుక్క కూడా మిగల్లేదు. దాంతో ఆగ్రహించిన అసురులు ఆయుధాలు ధరించి దేవతలపై తిరగబడ్డారు. అయితే అప్పటికే అమృతం తాగిన కారణంగా దేవతలు అమితబలవంతులై అసురుల దాడిని తిప్పికొట్టారు. అంతేకాదు వారిని తమ స్థానాల నుంచి తరిమేశారు.

ఆ విధంగా దేవతలధాటికి తట్టుకోలేక అసురులంతా పారిపోగా దేవతలు సంతోషించి తమకింత మేలుచేసిన శ్రీహరిని పరిపరివిధాలుగా ప్రార్థించి, తమతమ లోకాలకి వెళ్ళిపోయారు. ఇక ఆనాటి నుంచి అసురులు సురాపానవ్యసనులై స్త్రీ లోలులై పాతాళానికి వెళ్ళి అక్కడే నివసించసాగారు. ఎప్పుడైతే మహాలక్ష్మీదేవి ఆవిర్భవించిందో వెంటనే అన్ని లోకాలూ తిరిగి ప్రకాశించాయి. అందరికీ ధర్మబుద్ధి కలిగింది. సూర్యుడు పోయిన కాంతిని తిరిగి పొందాడు. అగ్ని తన పూర్వ తేజస్సుతో తిరిగి ప్రజ్వరిల్లాడు. ఆ విధంగా ముల్లోకాలూ లక్ష్మీకళతో వైభవంగా విరాజిల్లాయి. అప్పుడు బ్రహ్మదేవుడు దేవతలతో "సురులారా! జగన్నాథుడైన శ్రీహరి జగద్రక్షకుడైన శంకరుడు మీకెప్పుడూ అండగా వుంటారు. వారిని మీరెప్పుడూ ఉపాసిస్తూ వుండాలి. వారే మీకు వరప్రదాతలు" అని చెప్పి తన సత్యలోకానికి వెళ్ళిపోయాడు. ఆ విధంగా మహాలక్ష్మీదేవి క్షీరసాగరం నుంచి ప్రాదుర్భవించింది.

## దక్షుడు చేసిన సృష్టి

బ్రహ్మదేవుడు సృష్టిరచనలో భాగంగా మొదట దేవగణాల్ని సృష్టించాడు. అయితే ఆ గణాలు ఆయన అనుకున్నంతగా వృద్ధి చెందలేదు. అప్పుడు బ్రహ్మ

www.sanatanadharm.com అమర్నాథ్ అమర్

# పద్మపురాణము



మానసపుత్రుడైన దక్షప్రజాపతి తనకు పుట్టిన వేలమంది సంతానాన్ని పిలిచి వారందరితో "మీరంతా సంతానాన్ని మరింతగా వృద్ధి చేయండి" అని ఆదేశించాడు. దక్షుడి పుత్రుల్లో హర్యక్షులు సంతానాన్ని కనటానికి సిద్ధపడగా నారదుడు వచ్చి వారితో "మీరు భూమండలమంతా పర్యటించి ఆ తరువాత సృష్టిని పెంపొందించండి" అని హితబోధచేసాడు. దానితో వారు సంచారానికి వెళ్ళిపోయారు. ఎంతకాలమైనా తిరిగిరాలేదు. హర్యక్షులు ఆ విధంగా రాకపోయేసరికి దక్షప్రజాపతి వారిణి అనే తన భార్య ద్వారా వెయిమంది పుత్రుల్ని కన్నాడు. శబలాశ్వులుగా ప్రసిద్ధిచెందిన ఆ దక్షపుత్రులు సంతానాన్ని పెంపొందించటానికి సిద్ధపడగా తిరిగి నారదమహర్షి వారి దగ్గరకొచ్చి హర్యశు ్వలకి చెప్పినట్టే లోక సంచారం చేసి ఆ తరువాత సంతానాన్ని కనమన్నాడు. నారదుడి ఆదేశాన్ని మన్నించి వారు కూడా లోకసంచారానికి బయలుదేరారు. ఎంతకాలమైనా వారు కూడా తిరిగి వెనక్కి రాలేదు. దక్షుడు తన పుత్రులు తిరిగి రానందుకు బాధపడి వారిణి అనే తన మరో భార్య ద్వారా 60 మంది స్త్రీ సంతానాన్ని కన్నాడు. వారిలో పదిమంది కుమార్తెల్ని ధర్ముడికి, పదమూడు మంది కుమార్తెల్ని కశ్యప ప్రజాపతికి, ఇరవైఏడుమంది కుమార్తెల్ని సోముడికి (చంద్రుడు), ముగ్గురు పుత్రికల్ని అరిష్టనేమికి, భృగుపుత్రుడికి ఇద్దర్ని, కృతాశ్వుడికి ఇద్దర్నీ, అంగిరసుడికి మిగిలిన ఇద్దరు కుమార్తెల్ని ఇచ్చి వివాహం జరిపించాడు.

1. అరుంధతి 2. వసువు 3. జావి 4. లంబ 5. భానువు 6. మరుత్వతి 7. సంకల్ప 8. మూహూర్త 9. సాధ్య 10. విశ్వ అనే ఈ పదిమంది దక్ష కుమార్తెలు ధర్ముణ్ణి వివాహం చేసుకున్నారు. వీరికి విశ్వేదేవుళ్ళు కుమారులుగా జన్మించారు.

సాధ్యకి జన్మించినవారు సాధ్యులు మరుత్వతి కుమారులు - మరుత్వంతులు, వసువు సంతానం వసువులు, భానువుకి జన్మించిన వారు భానువులు, ముహూర్తకి పుట్టిన పుత్రులు ముహూర్తులు, లంబకి జన్మించిన వారు ఘోషులు, జామికి పుట్టినవారు నాగవీథి, అరుంధతికి భూతలంలో ఉన్నవారు సంతానంగా కలిగారు. ఈ విధంగా వీరంతా జన్మించి నాలుగుదిక్కులా వ్యాపించారు.

www.sanatanadharm.com

# పద్మపురాణము



**అష్టవసువులు :** దక్షుడికి కుమార్తెలకి జన్మించిన వారిలో అష్టవసువులు సుప్రసిద్ధులు. 1. ఆపుడు 2. ధ్రువుడు 3. సోముడు 4. ధరుడు 5. అనిలుడు 6. అనలుడు 7.ప్రత్యూషుడు 8. ప్రభాసుడు అనేవారు.

**ఏకాదశరుద్రులు :** బ్రహ్మ మానసపుత్రులుగా జన్మించిన వారిలో ప్రఖ్యాతి చెందిన వారు ఏకాదశ రుద్రులు. 1. అజైక పాత్తు 2. హర్భుధ్యుడు 3. విరూపాక్షుడు 4. రైవతుడు 5. హరుడు 6. బహుర్ధురూపుడు 7. త్ర్యంబకుడు 8. సురేశ్వరుడు 9. సావిత్రుడు (వైవశ్వతుడు) 10. జయంతుడు 11. పినాల వీరితోపాటు పన్నెండోవాడైన అపరాజితుడు కూడా ప్రసిద్ధిచెందాడు. వీరందర్నీ గణేశ్వరులంటారు. త్రిశూలధారులైన ఈ పన్నెండుమందికీ 84 కోట్లమంది పుత్రులు జన్మించారు. వారంతా నలుదిశలా వ్యాపించి సృష్టిని రక్షిస్తుంటారు.

## కశ్యప వంశం

కశ్యపప్రజాపతికి దితి, అదితి, దనువు, అరిష్ట, సురన, సురభి, వినత, తామ్రా, క్రోధావశా, ఇరా, కద్రువ అనే వారు భార్యలు. వైవస్వత మన్వంతరంలో అదితి సంతానంగా జన్మించిన ఆదిత్యులు పన్నెండుమంది. ఆ పన్నెండు మందీ ఎవరంటే 1. ఇంద్రుడు 2. ధాత 3. భగుడు 4.త్వష్ట 5. మిత్రుడు 6. వరుణుడు 7. అర్యముడు 8. వివస్వంతుడు 9. సవిత 10. పూష 11. అంశుమంతుడు 12. విష్ణువు. వీరంతా వేయి కిరణాలతో వెలుగొందుతారు.

కశ్యప్రజాపతికి 'దితి' అనేభార్య ద్వారా దైత్యులు జన్మించారు. వీరంతా ప్రతికల్పంలో పుడుతూ నశిస్తూ వుంటారు. కశ్యపుడికి దితి ద్వారా జన్మించిన దైత్యుల్లో ప్రముఖులు ఇద్దరు. 1.హిరణ్యాక్షుడు 2. హిరణ్యకశిపుడు. వీరిలో హిరణ్యకశిపుడికి తిరిగి నలుగురు పుత్రులుదయించారు. వారు 1. ప్రహ్లాదుడు 2. అనుహ్లాదుడు 3. సంహ్లాదుడు 4. ఆహ్లాదుడు అనేవారు.

ప్రహ్లాదుడి సంతానం 1. ఆయుష్మంతుడు 2. శిబి 3. బాష్కలి 4. విరోచనుడు అనేవారు. వారిలో విరోచనుడు బలి చక్రవర్తిని కన్నాడు. ఆ బలిచక్రవర్తికి వందమంది పుత్రులు, వారందరిలోకీ పెద్దవాడు బాణుడు కాగా, మిగిలిన 99 మందీ ధృతరాష్ట్రాదులు. బలికుమారుడైన బాణాసురుడు పరమశివభక్తుడు.

www.sanatanadharm.com అమరనాథ్ అమర్

వేయిచేతులు కలిగినవాడు సకల శాస్త్రాలు తెలిసిన పండితుడు. బాణుడు

# పద్మపురాణము

చేసిన కఠోరతపస్సుకి ఎంతో సంతోషించిన శంకరుడు ప్రత్యక్షమై ఎప్పుడు అతడికి అతడి నగరానికీ రక్షకుడుగా వుంటున్నాడు.

కశ్యపుడి కుమారుడైన హిరణ్యాక్షుడికి కంధకుడు, భూతసంతాపనుడు, శ్రీ మహానాగుడు అనే పుత్రులుదయించారు. వారందరూ మనుమలు, మునిమనుమలతో కలిసి 77 కోట్లమందిగా విస్తరించారు. వీరు మహాబలశాలురు. తేజో సంపన్నులు.

కశ్యపుడు 'దనువు' అనే భార్య ద్వారా వందమంది పుత్రుల్ని కన్నాడు. వారంతా బలసంపన్నులు. ఆ వందమందిలో 'విప్రచిత్త' అనేవాడు ప్రధానుడు. అతడి తరువాత పదహారు తలలున్న శకుని, అయోముఖుడు, సుపర్వుడు అనేవారు వీరులుగా ప్రసిద్ధి చెందారు.

దనువుకి పుట్టిన కుమారుల్లో స్వర్భానువుకి 'సుప్రభ' పులోముడికి 'శచీదేవి' యముడికి 'ఉపదానవి' కుహువుకి 'మండోదరి' వృషపర్వుడికి శర్మిష్ఠ-చడ, వైశ్వానరుడికి ప్రలోమ-కాలిక అనేవారు కూతుర్లుగా జన్మించారు. వీరంతా మరీచుడికి భార్యలుగా వుండి ఎంతోమంది సంతానాన్ని కన్నారు. మహాబలాఢ్యులైన వారి సంతానం మొత్తం అరవైవేలమంది. వారంతా హిరణ్యపురంలో నివసిస్తూ తమ తపస్సుద్వారా బ్రహ్మని మెప్పించి ఎన్నో వరాలు పొందారు.

## వినత సంతానం

కశ్యపుడికి 'వినత' ద్వారా గరుత్మంతుడు, అరుణుడు అనే ఇద్దరు జన్మించారు. వీరిద్దరూ పక్షిరాజులే. అలాగే వినతకి కూతురుగా సౌదామిని (మెఱుపు) జన్మించింది. ఆమె చీకటిని చెండాడుతుంది. వీరిలో సంపాతి, జటాయువు అనే ఇద్దరూ అరుణుడి పుత్రులుగా జన్మించారు. సంపాతి కొడుకు భభ్రువుకాగా, జటాయువుకి కర్ణికారి, శతగామి అనే ఇద్దరు పుత్రులు ఉదయించారు. క్రమంగా వీరి వంశం పుత్రపౌత్రాభివృద్ధి చెందింది. వినత కుమారుడైన గరుత్మంతుడికి 'సురన' అనే భార్య ద్వారా వేయిమంది జన్మించారు.

## కద్రువ సంతానం

కశ్యపుడికి భార్యల్లో ప్రసిద్ధురాలు కద్రువ. ఆమె కశ్యప ప్రజాపతి ద్వారా వేయిమంది నాగుల్ని పుత్రులుగా కన్నది. వారిలో శేషుడు, వాసుకి,

www.sanatanadharm.com



కర్కోటకుడు, శంఖుడు, ఐరావతుడు, కంబలుడు అనేవారు సుప్రసిద్ధులు, వీరందరికీ మనుమలు, మునిమనుమలు అసంఖ్యాకంగా ఉదయించారు. వారిలో ధనుంజయుడు, పతంజలి అనేవారు ప్రముఖులు. తదనంతర కాలంలో జనమేజయ మహారాజు చేసిన సర్పయాగంలో పడి లక్షలాది సర్పగణాలన్నీ నాశనమైపోయాయి.

## కశ్యపుడి ఇతర సంతానం

కాశ్యపుడి ద్వారా 'మహిషి' అనే భార్య కోరలుగల జంతువుల్ని, కాకుల్ని కన్నది. సురభి అనే భార్య గేదెల్లి ఆవుల్ని కన్నది. అలాగే 'ముని' భార్య ముని గణాలని, అప్సర గణాల్ని, కిన్నర గంధర్వాదుల్ని ఎంతో మందిని కన్నది. 'ఇర' అనే భార్య గడ్డి చెట్లని తీగల్ని, పొదల్ని కన్నది. 'ఖన' అనే మరోభార్య కోట్లాదిమంది యక్షుల్ని రాక్షసుల్ని కనగా, వారంతా అసంఖ్యాకంగా సృష్టిని వృద్ధిచేశారు. ఇలా కశ్యపుడి దాయాదులు వందలు వేల సంఖ్యలో భూమండలమంతా వ్యాపించారు. ఇది స్వారోచిష మన్వంతరంలో జరిగిన సృష్టి. వీరి తరువాత కశ్యప ప్రజాపతి 'దితి' ద్వారా 49 మంది మరుద్గణాలని కన్నాడు. వారంతా వీరులుగా దేవప్రభువులుగా కీర్తిగాంచారు.

## జ్యేష్ఠపూర్ణిమా వ్రతం

మహాప్రభావవంతమైన ఈ జ్యేష్ఠ పూర్ణిమావ్రతాన్ని పూర్వం కశ్యపుడి భార్య అయిన 'దితి' ఆచరించి 49 మంది మరుత్తుల్ని కన్నది.

వ్రతవిధానం : జ్యేష్ఠపూర్ణిమనాడు ఉదయాన్నే స్నాన సంధ్యలు ముగించుకుని పూజామందిరంలో కలశస్థాపన చేయాలి. ఆ కలశంలో తెల్లటి బియ్యం, వడ్లు నింపి దానిలో ఒక చెఱకుగడని ఉంచాలి. దానికి మంచి గంధాన్ని పూసి తెల్లటి వస్త్రాన్ని కప్పాలి. ఆ కలశం చుట్టూ భక్ష్యాల్ని, యథాశక్తి బంగారాన్ని ఉంచి బెల్లం కూడా వేసి, దానిమీద రాగి బిందెని బోర్లించాలి. దానిమీద బంగారు తామరపూవు దుద్దుమీద బ్రహ్మని, సావిత్రిని చక్కెరతో బొమ్మలుగా చేసి ప్రతిష్ఠించాలి. ఆ ప్రతిమలకి నైవేద్యాన్ని సమర్పించాలి. ఒకవేళ శక్తిలేక ఇంత తతంగాన్ని చేయలేనివారు బెల్లంతో బ్రహ్మ పేరుతో ఒక ప్రతిమని తయారుచేసి దాన్ని తెల్లటి పూలతో అక్షతలతో, నువ్వులతో ఇలా అర్చించాలి.

# పద్మపురాణము

**అంగపూజ :** ఓం బ్రహ్మణే నమః పాదౌ పూజయామి, ఓం సౌభాగ్యదాయై నమః జంఘే పూజయామి, ఓం విరించయే నమః - ఊరూం పూజయామి. ఓం మన్మథాయనమః కటిం పూజయామి, ఓం స్వచ్ఛోదరాయ నమః ఉదరం పూజయామి. ఓం అతుద్రాయనమః - వక్షః స్థలం పూజయామి. ఓం పద్మముఖాయ నమః ముఖం పూజయామి ఓం వేదపాణయే నమః బాహూం పూజయామి. ఓం సర్వాత్మనే నమః శిరః పూజయామి. అని బ్రహ్మ ప్రతిమని భక్తి శ్రద్ధలతో పూజించి, ఆ తరువాత పద్మాన్ని కూడా పూజించాలి. ఈ విధంగా బ్రహ్మ ప్రతిమకి, కుంభానికి, పద్మానికి పూజ చేసిన తరువాత మర్నాడు సూర్యోదయాన యోగ్యుడైన బ్రాహ్మణుడికి ఆ కుంభాన్ని దానం చేయాలి. అలాగే ఆ విప్రుడికి భోజన దక్షిణ తాంబూలాన్ని సమర్పించి, తరువాత తాను ఉప్పు లేకుండా ఆహారాన్ని భుజించాలి. బ్రహ్మదేవుడు సర్వలోక పితామహుడు. కనుక ఆయన్ని

ప్రీయతామత్ర భగవాన్ సర్వలోక పితామహః ।
హృదయేసర్వలోకానాం యస్త్వా నిందో భిధీయతే ॥
(శ్లో॥ 20, అధ్యా - 7)

"సర్వలోక పితామహుడవైన ఓ బ్రహ్మదేవా! సర్వలోకాలలో అంతరంగ మూర్తివై వున్న పితామహా! నేను చేసిన వ్రతం వల్ల నీవు సంప్రీతిని పొందుగాక" అని చెప్పి ఈ వ్రతాన్ని బ్రహ్మదేవుడికి సమర్పించాలి. ఆ రోజు రాత్రి కేవలం పళ్ళు తిని నేలమీద నిద్రపోవాలి.

**ఉద్యాపన :** ఈ విధంగా పన్నెండు నెలలపాటు ప్రతిజ్యేష్ఠ పూర్ణిమకీ ఈ వ్రతాన్ని చేయాలి. ఒకవేళ అలా పన్నెండు నెలలూ చేయలేకపోతే తిరిగి పదమూడో నెల రాగానే ఘృత ధేనువు, మంచిపరుపు, తలగడ, మంచం ఇవన్నీ దక్షిణ తాంబూలాలతో సహా యోగ్యుడైన విప్రుడికి దానం చేయాలి. శక్తి ఉన్నవారు బ్రహ్మ ప్రతిమని బంగారంతో, సావిత్రి ప్రతిమని వెండితో తయారు చేయించి యోగ్యులైన విప్రదంపతుల్ని పిలిచి వారిని చక్కగా పూజించి, బ్రహ్మ సావిత్రులుగా వారిని భావించి ఈ రెండు ప్రతిమల్నీ వారికి దానం చేయాలి. ఈ విధంగా దానాలు చేసిన తరువాత ఆ విప్రదంపతుల ఆశీర్వచనాల్ని స్వీకరించి, బ్రహ్మ నామాలు చెబుతూ నువ్వులతో యథాశక్తి

www.sanatanadharm.com
అనురాధ్ అమర్

# పద్మపురాణము



హోమం చేయాలి. హోమానంతరం ఆవునెయ్యితో పాయసం తయారు చేయించి విప్రులకి అన్నసంతర్పణ చేసి యథాశక్తి పూలమాలలతో సహా దక్షిణ లివ్వాలి.

**వ్రతఫలం :** పురుషులు గానీ, స్త్రీలు గానీ ఈ వ్రతాన్ని చేసినట్లైతే సకల పాపాలనుంచీ విముక్తులవుతారు.

ఇహలోకే వరాన్ పుత్రాన్సౌభాగ్యం ధ్రువమశ్నుతే |
యో బ్రహ్మ నస్మృతో విష్ణురానందాత్మా మహేశ్వరః ||
(28,-7)

బ్రహ్మ దేవుడి ప్రీతిగా ఈ జ్యేష్ఠ పూర్ణిమా వ్రతాన్ని శ్రద్ధా, భక్తులతో ఆచరించినవాడు ఇహలోకంలో పుత్ర సౌభాగ్యాన్ని పొందుతాడు. బ్రహ్మ అంటే ఆనందస్వరూపుడైన పరమాత్మ. ఆయనే మహావిష్ణువూ మహేశ్వరుడూ కూడా. కనుక సుఖం కావలసిన వారు బ్రహ్మని స్మరించాలి.

పరమ పవిత్రం, పుత్ర సంతాన కారకం అయిన ఈ వ్రతాన్ని 'దితి' అత్యంత భక్తి శ్రద్ధలతో ఆచరించింది. దానివల్ల ఇంద్రుణ్ణి చంపగలిగిన కుమారుణ్ణి సంతానంగా పొందింది.

**గర్భిణీస్త్రీలు పాటించాల్సిన నియమాలు:-**

పూర్వం కశ్యపప్రజాపతి తన భార్య 'దితి' గర్భాన్ని ధరించగా ఆమెకి గర్భిణీస్త్రీ ఏవిధమైన నియమాలు పాటించాలి? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? అన్న విషయాల్ని ఈ విధంగా తెలియచేసాడు. ఇవి ఆనాడే కాదు ఈనాడు కూడా అందరూ ఆచరించతగ్గ నియమాలి.

* సంధ్యా సమయంలో భోజనం చేయకూడదు.
* చెట్ల మొదల్లో నిలబడకూడదు.
* అతిగా నిద్రపోకూడదు, నీళ్ళలో దిగరాదు.
* రోలు రోకలి వీటిజోలికి వెళ్ళకూడదు.
* శూన్యంగా ఉన్న ఇంటిలోకి వెళ్ళకూడదు.
* పుట్టలున్న చోట నిలబడకూడదు.
* మనసుని ఆందోళనకి గురికాకుండా చూసుకోవాలి.
* నేలమీద బొగ్గులతో, బూడిదలో గోళ్ళతో రాయకూడదు.

www.sanatanadharm.com

# పద్మపురాణము

* ఎప్పుడూ పడుకునే ఉండకూడదు.
* వ్యాయామం, అధిక శారీరక శ్రమ చేయకూడదు.
* ఊక, బొగ్గులు, బూడిద, ఎముకలు పుర్రెలున్న చోట కూర్చోకూడదు.
* ఇతరులతో కలహమాడకూడదు. తలంటుకోకూడుదు.
* తలవిరబోసుకుని తిరగకూడదు.
* అపరిశుభ్రంగా ఉండరాదు. ఉత్తరం వైపు తల పెట్టకూడదు.
* తలకిందకి వాల్చి పడుకోకూడదు
* బట్టవిప్పుకొని, తడికాళ్ళతో ఉండరాదు
* అమంగళకరమైన మాటలు అనకూడదు
* ఎక్కువగా పరిహాసాలాడకూడదు
* మాంగల్యాభివృద్ధి కోరి అగరుధూపాలతో దైవపూజ చేయాలి
* అన్నిరకాల మూలికలు వేసి స్నానం చేయాలి
* భర్త క్షేమాన్నే నిత్యం కోరుతూ చిరునవ్వుతో ఉండాలి.
* ఎలాంటి స్థితిలోనూ భర్తని అసహ్యించుకోకూడదు
* అయ్యో నేను చిక్కిపోయాను, బలహీనమైపోయాను, నాకు వార్ధక్యం వచ్చింది, నా కుచాలు చిన్నవైపోయాయి, నా ముఖం ముడతలు పడింది అని భావించి ఆందోళన చెందకూడదు.

ఈ విధంగా గర్భిణీస్త్రీలు నియమాల్ని శ్రద్ధగా పాటించినట్లైతే సకల శుభలక్షణాలు కలిగిన సంతానాన్ని అనాయాసంగా పొందుతారు.

## మన్వంతరాలు

**1. స్వాయంభువ మన్వంతరం:** స్వాయంభువ మన్వంతరంలో దేవతల్ని యాములు అంటారు. ఈ స్వాయంభువ మనువుకి అగ్నీధ్రుడు, అగ్నిబాహువు, విభువు, సవనుడు, జ్యోతిష్మంతుడు, ద్యుతిమంతుడు, భవ్యుడు, మేధ, వసువు, మేధాతిధి అనే పదిమందీ పుత్రులు. వీరంతా ప్రతిమన్వంతరంలో జన్మిస్తూ ఉంటారు.

**2. స్వారోచిష మన్వంతరం :** స్వారోచిష మనువుకి 1.నభుడు 2. నభస్సుడు 3. ప్రభృతి 4. భావనుడు అనే నలుగురు పుత్రులున్నారు. ఆయన పరిపాలనా కాలంలో 1.కీర్తివర్ధనుడు 2. దత్తుడు 3. అగ్నిచ్యవనుడు

www.sanatanadharm.com
అమరానాథ్ అమర్

# పద్మపురాణము



4. స్తంభుడు 5. ప్రాణుడు 6. కశ్యపుడు 7. బృహస్పతి అనేవారు సప్తర్షులుగా ఉన్నారు. ఆ కాలంలో ఉన్న దేవతల్ని 'తుషితులు' అని పిలిచేవారు.

3. ఔత్తమ మన్వంతరం : ఈ మన్వంతరంలో ఉండే దేవతల్ని 'ఊర్జులు' అంటారు. ఔత్తమనువుకి ఇషువు, ఊర్జస్సు, శుచి, శుక్రుడు, మధుడు, మాధవుడు, నభుస్యుడు, నభస్సు, నహుడు, సహస్యుడు అనే పదిమందీ పుత్రులుగా ఉన్నారు. ఈ మన్వంతరంలో సప్తర్షులుగా ఉన్నవారు - 1. భిండి 2. కుతండుడు 3. దాల్భ్యుడు 4. శంఖుడు 5. ప్రజాపతి 6. మితి 7. సంమితి అనే ఏడుగురు.

4. తామస మన్వంతరం : ఈ మన్వంతరంలో ఉండే దేవతలు సాధ్యలు అని వ్యవహరించబడ్డారు. తామసమనువుకి అకల్మషతపుడు, ధన్వి, తపోమూలుడు, తపోరాశి, తపస్యుడు, సుతపస్యుడు, పరంతపుడు అనేవారు పుత్రులుగా జన్మించారు. ఈ మన్వంతరానికి 1.కపి 2. వృద్ధువు 3. అగ్ని 4. రకపి 5. కవి 6. ఈషుడు 7. జన్యధాముడు అనే ఏడుగురూ సప్తర్షులుగా ఉన్నారు.

5. రైవత మన్వంతరం : ఈ మన్వంతరంలో ఉండే దేవతలు పదిమంది. వారిని భూతరజస్సు అనగా ప్రకృతులు అని వ్యవహరిస్తారు. వారి పేర్లు అవిశుడు, తత్త్వదర్శి, నీతిమంతుడు, హవ్యవుడు, కపిముక్తుడు, నిరుత్సకుడు, సత్వుడు, నిర్మోహుడు, ప్రకాశకుడు, ధర్మవీర్యుడు, బలోపేతుడు. ఈ మన్వంతరానికి |- 1 దేవబాహువు 2. సుబాహువు 3. పర్జన్యుడు 4. సమయుడు 5. ముని 6. హిరణ్యరోముడు 7. సప్తాశ్వుడు అనే ఏడుగురూ సప్తర్షులుగా ఉంటారు.

6. చాక్షుష మన్వంతరం : చాక్షుషమన్వంతరంలో దేవతలు పంచమజనులుగా పిలువబడతారు. రురువు ప్రభృతులు చాక్షుషమనువుకి పుత్రులుగా జన్మించగా, ఈ మన్వంతరానికి 1. భృగువు 2. సుదాముడు 3. సహిష్ణువు 4. నారదుడు 5. వివస్వంతుడు 6. విరజుడు 7. కృతి అనేవారు సప్తర్షులుగా ఉన్నారు.

7. వైవస్వత మన్వంతరం : ఈ మన్వంతరానికి సప్తర్షులుగా 1. అత్రి 2. వశిష్ఠుడు 3. కశ్యపుడు 4. గౌతముడు 5. భారద్వాజుడు 6. విశ్వామిత్రుడు 7. జమదగ్ని వున్నారు. ఈ మన్వంతరంలో వీరు ధర్మ వ్యవస్థని కాపాడుతుంటారు.

www.sanatanadharmm.com
అమరానాథ్ అమర్

# పద్మపురాణము



**8. సావర్ణి మన్వంతరం :** ఇది రాబోయే మన్వంతరం. ఇందులో 1.అశ్వత్థామ 2. శరద్వంతుడు 3. కౌశికుడు 4. గాలిపుడు 5. శతానందుడు 6. కాశ్యపుడు 7. పరుశురాముడు సప్తర్షులుగా ఉంటారు.

**9. అర్కసావర్ణి మన్వంతరం :** 1.ధృతి 2. వరీయుడు 3. యవసువు 4. సుపర్ణుడు 5. ధృతి 6. వరిష్ఠు 7. వీర్యుడు 8. సుమతి 9. వసువు 10. శుక్రుడు అనేవారు అర్కసావర్ణికి పుత్రులుగా జన్మిస్తారు.

ఈ విధంగా తొమ్మిదిమంది మనువులు మన్వంతరాలతో పాటు రౌచ్యమన్వంతరం, భేతిమన్వంతరం, బ్రహ్మసావర్ణి మన్వంతరం, యేరు సావర్ణి మన్వంతరం లాంటివి కూడా ఏర్పడతాయి. ఆయా మన్వంతరాలన్నీ ఒక్కొక్కటీ వేయియుగాల పాటు ఉండి ఆ తరువాత అన్నీ నశిస్తాయి. తిరిగి నూతనంగా మన్వంతరాలు ఏర్పడతాయి.

## పృథు మహారాజు కథ

పూర్వం కృతయుగం చివర్లో 'అంగుడు' అనే ప్రజాపతి ఉండేవాడు. ఆ ప్రజాపతి మృత్యువు కుమార్తెని వివాహం చేసుకున్నాడు. ఆమె అంద విహీనురాలు. కొంతకాలానికి అంగుడి ద్వారా ఆమెకి 'వేనుడు' అనే కుమారుడు జన్మించాడు. వేనుడు అధర్మపరుడు. పరమకాముకుడు. అధర్మాన్ని పెంచి పెద్దచేసాడు. దేవతల మీదకి దండెత్తి వారి భార్యల్ని అపహరించాడు. అలా ఎన్నోరకాలుగా దౌర్జన్యాలు చేస్తూ పరమక్రూరమైన వాడుగా పేరుపొందాడు. వేనుడి అకృత్యాల్ని సహించలేని ఋషులందరూ ఒకనాడు సమావేశమై అతన్ని చంపాలని నిశ్చయించుకుని అందరూ కలిసి అతన్ని శపించారు. వారి శాప ప్రభావంతో వేనుడు మరణించాడు. రాజులేని రాజ్యం అల్లకల్లోలమవుతుందని భావించిన ఋషులందరూ మరణించిన వేనుడి కళేబరాన్ని మధించటం ప్రారంభించారు. అప్పుడు ఆ వేనుడి శరీరం నుంచి మ్లేచ్ఛజాతులు పుట్టారు. కొద్దిసేపటి తరువాత తిరిగి అతడి శరీరం నుంచి తల్లి అంశతో కాటుకలా నల్లగా ఉండేవారు జన్మించారు. అలాగే తన తండ్రి అంశతో వేనుడి కుడిభుజం నుంచి ధనుర్బాణాలతో, గదతో, రత్నకవచంతో ప్రకాశిస్తున్న ఒక శిశువు ఉదయించాడు. అతడే ధర్మమూర్తి అయిన పృథుచక్రవర్తి. ఆయిన సాక్షాత్తు విష్ణువే.

www.sanatanadharm.com

# పద్మపురాణము



వేనుడి శరీరం నుంచి జన్మించిన ఆ పృథుచక్రవర్తి విప్రులచేత పట్టాభిషిక్తుడై కఠోరమైన తపస్సుచేసి శ్రీహరి అనుగ్రహంతో సకల భూమండలానికీ ప్రభువయ్యాడు. ఒకనాడు పృథుచక్రవర్తి వేదాలు పఠించక, యజ్ఞయాగాదులు చేయక, ధర్మశూన్యంగా ఉన్న భూమిని చూసి కోపంగా తన బాణంతో దాన్ని వధించబోయాడు. అది గ్రహించిన భూదేవి వెంటనే ఒక ఆవు రూపాన్ని ధరించి పరుగెత్తింది. పృథుచక్రవర్తి దాన్ని వెంబడించాడు. అలా పరుగెత్తిన భూదేవికి అలుపొచ్చింది. ఇక పారిపోయే శక్తిలేక ఒకచోట నిలబడి, తన దగ్గరకొచ్చిన పృథువుతో "మహారాజా! నన్నేం చేయమంటారు? చెప్పండి" అని వినయంగా ప్రార్థించింది.

పృథువు భూదేవితో "ఓ సువ్రతా! ఈ ప్రపంచం కోరినదంతా వెంటనే ఇవ్వు" అని అడిగాడు. భూదేవి సరేనంది. పృథువు వెంటనే స్వాయంభువ మనువుని దూడగా చేసి భూమి (గోవు) నుంచి పాలు పితికాడు. అలా పితుకగా వచ్చిన పాలని త్రాగి ప్రజలందరూ ఆనందంగా జీవించారు. ఆ తరువాత సోముణ్ణి (చంద్రుణ్ణి)దూడగా చేసి ఋషులందరూ పాలుపితికారు. ఇలా వరుసగా బృహస్పతి, మనువు, యముడు, ధృతరాష్ట్రుడనే నాగుడు, త్రిమూర్ధుడు, యక్షులు, రౌప్యనుడు, వసురుచి, మేరుపర్వతం సాలవృక్షం ఇలా ఎందరో భూమిని (గోవుని) పిదికారు. తద్వారా ఎన్నో రకాల వస్తువులు లోకంలో ఆవిర్భవించాయి. పృథురాజ్యంలో ప్రజలందరూ పూర్ణాయుష్కులు. దారిద్ర్యం అన్నమాటే వారెవరికీ తెలియదు. ఎవ్వరికీ అక్కడ ధనాశలేదు. దుఃఖం, శోకం అనేవి కనిపించవు. అంత ధర్మబద్ధంగా పృథువు ప్రజల్ని పాలిస్తున్నాడు. అమిత బలపరాక్రముడైన ఆ మహారాజు తన వింటికొనతో మహాపర్వతాల్ని పైకిలేపి లోకహితం కోసం భూమినంతా ఎగుడు దిగుడుగా ఉన్న దాన్ని చక్కగా చదును చేసాడు. అప్పుడు భూమి పంటలు పండటానికి అనువుగా మారింది. ఆయన రాజ్యంలో ఎవరూ ఆయుధాలు పట్టటం లేదు. వారికా అవసరమే కలగలేదు. శత్రువన్నవాడు లేడు. ప్రజలందరూ ధర్మాన్ని అనుసరించే తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఆ విధంగా భూమిని పాలించిన పృథుచక్రవర్తికి భూదేవి కూతురుతో సమానంగా వున్నందు వల్ల ఆమెకి పృథివీ అనేపేరు వచ్చింది.

అమరానాథ్ అమర్

www.sanatanadharm.com

# పద్మపురాణము



## పితృవంశాల చరిత్ర

స్వర్గలోకంలో ఉండే పితృదేవతలు సాకారులు (ఆకారంతో ఉండేవారు), నిరాకారులు (ఆకారంలేనివారు) అని రెండు రకాలుగా ఉంటారు. వీరిలో సాకారులు నాలుగు రకాలుగా ఉంటే నిరాకారులు మూడు రకాలుగా వున్నారు. వీరంతా ఓజశ్శక్తి సంపన్నులు వైరాజు కుమారులు. దేవగణాలు పూజించే వారినే వైరాజులంటారు. యోగభ్రష్టులైన వారంతా సనాతనమైన లోకాల్ని చేరుకుంటారు. వారంతా బ్రహ్మదేవుడి పగలు పూర్తవగానే దాని చివర బ్రహ్మవాదులై పూర్వజన్మ జ్ఞానాన్ని, యోగాన్ని, సాంఖ్యాన్ని పొంది పునరావృత్తి లేని స్థితిని పొందుతారు. అందుకే శ్రాద్ధాన్ని యోగులకే పెట్టాలి.

**హిమవంతుడి సంతానం :** ఈ వైరాజులకి మానసపుత్రిక మేనకాదేవి. ఈమెనే పర్వతరాజు హిమవంతుడు వివాహం చేసుకున్నాడు. హిమవంతుడి పుత్రుడు మైనాకుడు. ఆ మైనాకుడి పుత్రుడు క్రేంచుడు. అతని పేరు మీదుగానే సప్తద్వీపాలలో ఒకదానికి క్రౌంచద్వీపం అనే పేరు వచ్చింది. పరమనిష్ఠా గరిష్ఠురాలైన హిమవంతుడి భార్య మేనకాదేవి యోగశక్తి సంపన్నులైన ముగ్గురు కుమార్తెల్ని కన్నది. వారే ఉమ-ఏకవర్ణ-అపర్ణ అనేవారు. వారు ముగ్గురూ వరుసగా ఉమ రుద్రుడికి, ఏకవర్ణ భృగుమహర్షికి, అపర్ణ వైగీషవ్యుడికి పత్నులయ్యారు.

**అచ్ఛోద వృత్తాంతం :** ఊర్ధ్వలోకాల్లో సోమపథం అనే లోకాలున్నాయి. "ఆ లోకాల్లోనే పితృదేవతలుంటారు. వారిని భావనచేయాలి. యజ్ఞం చేసిన వారిని అగ్నిష్వాత్తులని, క్రవ్యాదుల్ని చేసిన వారిని పితరులని అంటారు. పితృదేవతల్ని ఉద్దేశించి ఇచ్చిన ద్రవ్యాన్ని కవ్యం అని వ్యవహరిస్తారు. పితృదేవతలకి అచ్ఛోదయసుందరి అనే ఆమె కూతురుగా జన్మించింది. పితృదేవతలు ఆమె పేరు మీదగానే అచ్ఛోదనం అనే సరస్సుని ఏర్పరిచారు. అచ్ఛో వేయి దివ్యసంవత్సరాలు తపస్సు చేయగా, ఆమె తపస్సుకి సంప్రీతులైన పితృదేవతలు ఆమెకి వరమివ్వటానికి వచ్చారు. వచ్చిన వారంతా దివ్య మాలల్ని, గంధాను లేపనాల్ని ధరించి నవమన్మథాకారులుగా ఉన్నారు. వారిలో 'అమావాస్య' అనే పితృదేవతని చూసి అచ్ఛోద కామభావాన్ని పొందింది. ఆ వ్యభిచార దోషం కారణంగా ఆమె

www.sanatanadharm.com

# పద్మపురాణము

యోగభ్రష్టురాలై భూలోకంలోకి జారిపోయింది. ఆ విధంగా భూలోకంలోకి జారిపడ్డ అచ్ఛోద అమావాస్య పురుషుడి మీద తనకున్న ప్రేమని విడవలేదు. అమావాస్య పురుషుడు కూడా ఆమెని మోహించాడు. వెంటనే ఆమెని తనలోకానికి తీసుకువెళ్ళాడు. కొన్నాళ్ళు గడిచాక ఆచ్ఛోదకి తానుచేసిన తప్పు తెలిసి వచ్చింది. సిగ్గుతో తలవంచుకుని తిరిగి తనకి తపఃశక్తిని ప్రసాదించమని పితృదేవతల్ని వేడుకుంది. పశ్చాత్తాపపడిన అచ్ఛోదని పితృదేవతలు క్షమించారు.

**వ్యాసావతారం :** మహాత్ములైన పితృదేవతలు అచ్ఛోద ద్వారా రాబోయేకాలంలో ఒక దేవకార్యం జరగబోతోందని తెలుసుకున్నారు. ఆమెతో ఇలా అన్నారు. "అచ్ఛోదా! దివ్యశరీరంతో స్వర్గలోకంలో ఉంటూ ఏ కొంచెం పని చేసినా దాని కర్మఫలం దివ్య శరీరంతోనే అనుభవించబడుతుంది. దేవత్వంతో ఉన్నప్పుడు కర్మఫలాలు అప్పటికప్పుడే పరిపాక దశని పొందుతాయి. ఇక మానుష ఉపాధితో చేసిన కర్మలు చనిపోయిన తరువాత గానీ ఫలించవు. అందువల్ల నీవు కోరినట్టు నీ తపస్సుద్వారా సంపాదించిన పుణ్యఫలాల్ని ఇరవై ఎనిమిదో ద్వాపరంలో అనుభవిస్తావు. ఆ జన్మలో నీవు నీచవంశంలో పుడతావు. పితృదేవతలతో తప్పుచేసిన ఫలితంగా నీవలా జన్మించాల్సి వస్తుంది.

ఓ అచ్ఛోదా! భూలోకంలో నీవు వసురాజు అనేవాడికి కూతురుగా జన్మిస్తావు. కన్యత్వంతోనే నీవు పుణ్యలోకాల్ని పొందుతావు. పరాశరుడి ద్వారా నీకు ఒక కుమారుడు పుడతాడు. బదరీ ద్వీపంలో అతడు జన్మించినందువల్ల అతడు బాదరాయణుడనే పేరుతో వర్ధిల్లుతాడు. ఆ మహాపురుషుడే ఒక్కటిగా వున్న వేదాల్ని నాలుగు భాగాలుగా విభజించటంతో వేదవ్యాసుడని పూజించబడతాడు. సముద్రవంశంలో పౌరవంశానికి చెందిన శంతనుడు జన్మిస్తాడు. ఆయనకి విచిత్రవీర్యుడు, చిత్రాంగదుడు అనే ఇద్దరు పుత్రులు. వారిద్దర్నీ చూసిన నీవు ఎంతో ఆనందించి ఆ తరువాత 'ప్రోష్టపద్యష్టకా' అనే రూపంతో తిరిగి పితృలోకాన్ని చేరతావు. భూలోకంలో సత్యవతిగా జీవించిన నీవు పితృలోకంలో అష్టకగా వుండి అందిరికీ ఆయురారోగ్య ఐశ్వర్యాల్ని ప్రసాదిస్తావు. అలాగే భూలోకంలో అచ్ఛోదయ సరస్సుగా

# పద్మపురాణము



రూపొంది జనుల్ని తరింపచేస్తావు" / ఈ విధంగా పితృదేవతలు పలికి అక్కణ్ణుంచి అదృశ్యమయ్యారు. వారు చెప్పిన విధంగానే అచ్ఛోద భూలోకంలో సత్యవతిగా జన్మించి శ్రీహరి అవతారుడైన వ్యాసమహర్షిని కని తిరిగి తన పితృలోకానికి చేరుకుంది.

**రెండో పితృగణం :** స్వర్గలోకంలో బర్హిషులతో పాటు గొప్పవర్చస్సుతో వెలిగిపోయే విభ్రాజులనే వారు కూడా వున్నారు. వారితో పాటే సువ్రతులనే పితృదేవతలు కూడా అక్కడే కొలువున్నారు. ఆ బర్హిష లోకంలో ఎన్నో దివ్య విమానాలున్నాయి. సంకల్ప మాత్రంతోనే మంచి ఫలాల్ని ప్రసాదించే వృక్షాలున్నాయి. శ్రాద్ధాన్ని శ్రద్ధగా పెట్టినవారు ఆ లోకంలో ఆనందంగా నివసిస్తుంటారు. ఆలోకంలో దానవులు, దేవగణాలు, అలాగే గంధర్వ, అప్సర, యక్ష రక్షో గణాలుకూడా వున్నాయి. భూలోకంలో యజ్ఞయాగాలు చేసిన పులస్త్యుడి పుత్రులు వందలాదిమంది తపో యోగం ద్వారా ఆ లోకాన్ని చేరుకున్నారు. ఆ దివ్య లోకంలో పులస్త్యపుత్రులు మానసపుత్రిక 'పీవరి' అనే కన్య నివసిస్తోంది. 'పీవరి' గొప్ప యోగిని. ఎంతో గొప్ప తపస్సు చేయగా పరమాత్మ ఆమెకి ప్రత్యక్షమయ్యాడు. ఆమె ఆ పరమాత్మకి నమస్కరించి "ప్రభూ! ఇంద్రియనిగ్రహం కలిగినవాడిని, యోగవంతుడైన ఒక ఉత్తముణ్ణి నాకు భర్తగా ప్రసాదించు" అని కోరుకుంది. అప్పుడా పరమాత్మ "పీవరీ! వ్యాసమహర్షి పుత్రుడు శుకమహర్షి! నీవడిగిన లక్షణాలన్నీ అతడికున్నాయి. నీవతడిని వివాహం చేసుకో. మీ ఇద్దరికీ 'కృత్తి' అనే కుమార్తె జన్మిస్తుంది. ఆమె పాంచాలరాజు సాత్వతుడికి భార్య అవుతుంది.

నీ లాగానే యోగసిద్ధాంతపారంగతురాలైన 'కృతి' బ్రహ్మదత్తుడనే పుత్రుణ్ణి కంటుంది. అలాగే నీకు శుకుడి ద్వారా కృష్ణుడు, గౌడుడు, శంభువు అనే కుమారులు కూడా జన్మిస్తారు. వీరికి మానస పుత్రికగా 'గోప' అనే కన్య ఉదయిస్తుంది. ఆమె స్వర్గలోకంలో గొప్ప పేరు ప్రతిష్ఠలు సంపాదిస్తుంది. ఆ 'గోప' సాధ్యులకి పత్నిగా మారి వారి కీర్తిని పెంపొందిస్తుంది.

సూర్యమండలంలో హవిర్భాగాలని అందుకునే అంగిరసుడి పుత్రులు ఆ పితృలోకంలో ఉన్నారు. అది పుణ్యతీర్థాలలో శ్రాద్ధాలు పెట్టే క్షత్రియులుండే లోకం. అక్కడున్న వారంతా రాజులకి పితృదేవతలు.

www.sanatanadharm.com

# పద్మపురాణము

ఈ పితృదేవతలకి మానసపుత్రిక యశోద. ఆమె అంశుమంతుడికి భార్య, పంచజుడికి కోడలు, దిలీపుడి తల్లి, భగిరథుడికి మామ్మ.

**మూడో పితృగణం :** ఇక కోరిన కోరికలు ప్రసాదించే లోకాలు మరికొన్ని ఉన్నాయి. వాటిలో సధన్వులు అనే పితృదేవతలుంటారు. అక్కడే ఆజ్యవములు అనే లోకాలున్నాయి. అవి కర్దమ ప్రజాపతికి చెందిన లోకాలు. పులహుడి వంశానికి చెందిన వారు ఈ లోకంలో ఉన్నారు. వారంతా వైశ్యులు. శ్రాద్ధం శ్రద్ధగా చేసిన వైశ్యులు. వారందర్నీ ఒక్కసారిగా దర్శిస్తారు. ఈ వైశ్యపితృదేవతల మానస పుత్రిక 'విరజ'. ఈమె నహుషుడి భార్య అవగా వారికి యయాతి చక్రవర్తి జన్మించాడు. తరువాత ఈ విరజ బ్రహ్మలోకానికి చేరుకుని అక్కడ 'అష్టక'గా మారింది.

**నాలుగో పితృగణం :** బ్రహ్మలోకానికి పైన 'సుమనో' అనే లోకాలున్నాయి. ఇందులో 'సోమవులు' అనే పేరుతో పితృదేవతలు శాశ్వతంగా నివసిస్తుంటారు. వారంతా ధర్మమూర్తులు. బ్రహ్మ కన్నా పైనున్నవారు. ప్రళయకాలంలో ఈ యోగులందరూ బ్రహ్మలో లీనమై తిరిగి ఆవిర్భవిస్తుంటారు.
ఈ పితృదేవతల మానసపుత్రిక "నర్మదానది". పశ్చిమ సముద్రంలో కలిసే ఈ పవిత్రనది భూమండలాన్నంతా పవిత్రం చేస్తుంది. "ఓ పీవరీ!" ఈ పితృదేవతల అనుగ్రహంతోనే మానవులందరూ సృష్టించబడ్డారు.
వారి అనుగ్రహం శ్రాద్ధం పెట్టిన వాడిమీద ఎప్పుడూ ఉంటుంది. ఆది సర్గలో ఉన్న పితృదేవతల కోసమే శ్రాద్ధవిధి నిర్దేశించబడింది. కనుక శ్రద్ధగా శ్రాద్ధం పెట్టినవాడికి పితృదేవతల అనుగ్రహంతో ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలుగుతాయి" అని పీవరికి బోధించి పరమాత్మ అదృశ్యమయ్యాడు.

## కర్ణ-అర్జునుల జన్మవృత్తాంతం

పూర్వం బ్రహ్మదేవుడు శివుణ్ణి చూసి తన అయిదో తలతో హేళనగా నవ్వగా అందుకు కోపం వచ్చిన శివుడు తన గోటితో ఆయన తలని తెంచేశాడు. దానితో బ్రహ్మకి కోపం వచ్చినుదుటి మీద చెమట పట్టింది. ఆయన ఆ చెమటని తీసి ఒక్కసారి ఆగ్రహంతో నేలపై విసిరికొట్టాడు. నేలపై పడిన వెంటనే ఆ చెమట నుంచి విల్లు, అమ్ముల పొది, వేయికవచాలు ధరించిన కింకరుడు ఆవిర్భవించాడు. బ్రహ్మ అతణ్ణి చూసి ఇదుగో ఈ రుద్రుడు

www.sanatanadharm.com

# పద్మపురాణము

దుర్మార్గుడు ఇతన్ని చంపు అని ఆజ్ఞాపించాడు. మహాభీకరంగా వున్న ఆ కింకరుణ్ణి చూసి రుద్రుడు పరుగెత్తగా కింకరుడు వెంటనే ఆయన్ని పట్టుకోవాలని వెంబడించాడు. అలా కింకరుణ్ణి తప్పించుకోవాలని పరుగెడుతున్న రుద్రుడు సరాసరి వైకుంఠానికి వచ్చి శ్రీహరిని శరణువేడాడు. విష్ణువు ఆయనకి అభయమిచ్చి, రుద్రుణ్ణి తరుముతూ వచ్చిన సహస్రకవచుణ్ణి చూసి ఒక్కసారి గట్టిగా హుంకరించాడు. అది విని తట్టుకోలేక ఆ సహస్రకవచుడు మూర్ఛపోయాడు. అప్పుడు శ్రీహరి శంకరుణ్ణి పిలిచి 'శంకరా! నీకేం కావాలో కోరుకో' అని అడగగా శంకరుడు వెంటనే తన చేతిలోని కపాలాన్ని చాచి శ్రీహరీ! నాకు భిక్షని ప్రసాదించు అని కోరాడు. అది చూసి ఇంతకంటే భిక్ష ఇవ్వటానికి తగినవాడెవడు? అని భావించిన శ్రీహరి తన కుడి చేతిని ముందుకి చాపాడు. శంకరుడు వెంటనే తన శూలంతో ఆయన చేతిని ఖండించాడు.

శ్రీహరి భుజం నుంచి రక్తం ధారలుగా కారటం మొదలయ్యింది.

మహాభీకరంగా అగ్ని జ్వాలలా ఉన్న ఆ రక్తధార ఏభైయోజనాల నిడివితో వచ్చి, సరాసరి శంకరుడి చేతిలో వున్న కపాలంలోకి పడింది. అలా ఆ రక్తధార వెయ్యి దివ్య వర్షాల పాటు ఆ కపాలంలో పడుతూనే ఉంది. అంతకాలం శంకరుడు ఆ రక్తాన్నే భిక్షగా స్వీకరిస్తున్నాడు. ఒకనాడు శ్రీహరి "శంకరా! నీ భిక్షా పాత్ర నిండిందా" అని అడిగాడు. ఆ మాట విని శంకరుడు తన చేతి వేళ్ళని కపాలంలో ముంచి 'శ్రీహరీ! కపాలం నిండింది' అని సమాధానమిచ్చాడు.

శ్రీహరి చూస్తుండగా శంకరుడు కపాలంలో ఉన్న రక్తంలో తన వేళ్ళని ఉంచి వెయ్యి దివ్యసంవత్సరాలు దాన్ని మథించాడు. అప్పుడు ఆ రక్తంలోనించి నురుగులు, బుడగలు బైటికి వెలువడ్డాయి. కొద్దిసేపటికి ఆ రక్తం కిరీటాన్ని ధరించి, చేతిలో విల్లు, వీపుమీద అమ్ములపొది ఉంచుకుని ఒక మహాపురుషుడు కనిపించాడు. శ్రీహరి ఆశ్చర్యంగా అతణ్ణి చూసి వీడెవడయ్యా అని శంకరుణ్ణి అడిగాడు. "శ్రీహరీ! ఇతడు నరుడు" రాబోయే కాలంలో నారాయణుడవైన నీకు మిత్రుడై అసురసంహారం చేయటంలో తోడ్పడతాడు. నరనారాయణులుగా మీరు లోకంలో ప్రసిద్ధి చెందుతారు.

www.sanatanadharm.com

# పద్మపురాణము

ఈ నరుడు సర్వ విజయుడు. బ్రహ్మతేజస్సు, నీ చేతి నుంచి కారిన రక్తం, నా దృష్టినుంచి ఆవిర్భవించిన తేజస్సు ఈ మూడూ కలిసి జన్మించిన ఈ నరుడు శత్రువుల్ని అవలీలగా జయిస్తాడు. ఇతన్ని ఇంద్రాది దేవతలు కూడా జయించలేరు" అని శంకరుడు చెప్పగానే అది విని శ్రీహరి ఎంతో ఆశ్చర్యపోయాడు.

కపాలంలోనే ఉన్న ఆ మహావీరుడు తననే చూస్తూ ఆశ్చర్యపోతున్న హరిహరుల్ని చూసి నమస్కరించి "ప్రభూ! నేనేం చేయాలో ఆజ్ఞాపించండి" అని అడిగాడు. శ్రీహరి వెంటనే అతన్ని కపాలంలో నుంచి బైటికి లాగాడు. కపాలంనుంచి బైటపడి నుంచున్న నరుడితో "ఇదిగో ఇక్కడ మూర్ఛపోయి కనిపిస్తున్నాడే వీడు మహాభయంకరుడు. బ్రహ్మదేవుడి చెమట నుంచి పుట్టాడు. వీడికి వెయ్యి కవచాలున్నాయి. నా హుంకారంతో ఇలా మూర్ఛపోయాడు. వెంటనే వీణ్ణి మేల్కొల్పి వాడి అంతుచూడు" అని చెప్పి శ్రీహరి శంకరులిద్దరూ అదృశ్యులయ్యారు.

నరుడు శ్రీహరి చెప్పినట్టుగానే మూర్ఛపోయిన సహస్రకవచుణ్ణి నిద్రలేపాడు. ఇద్దరికీ మధ్య యుద్ధం ప్రారంభమయ్యింది. వారిద్దరి ధనుష్టంకారాల ధ్వని ముల్లోకాల్లో ప్రతిధ్వనించింది. వారి యుద్ధం రెండు దివ్య వర్షాలు కొనసాగింది. నరుడు సహస్రకవచుడి కవచాల్ని తన అస్త్రాలతో బ్రద్దలుచేసాడు. వీరిద్దరి మధ్యా సాగుతున్న పోరుని చూసి శ్రీహరి బ్రహ్మ దగ్గరకి వెళ్ళి "బ్రహ్మా! నా రక్తం నుంచి పుట్టిన నరుడి చేతిలో నీ చెమట నుంచి పుట్టిన సహస్రకవచుడు నేలపై పడ్డాడు" అని చెప్పాడు. అది విని బాధపడ్డ బ్రహ్మ ఈ జన్మలో నరుడికే విజయం దక్కుతుంది. అతడికి జయం కలుగుగాక అని" అన్నాడు. ఆ మాటలు విని శ్రీహరి సంతోషించాడు. ఇద్దరూ కలిసి యుద్ధరంగానికి వచ్చారు. నరుడు సహస్రకవచుడు చేస్తున్న యుద్ధాన్ని ఆపించారు. వారిద్దరితో వీరులారా! ఇంకో జన్మలో అనగా కలి ద్వాపరయుగ సంధిలో తిరిగి మీ ఇద్దరికీ మధ్య మహాయుద్ధం ఏర్పడుతుంది. అప్పటి దాకా మీరు యుద్ధాన్ని విరమించండి అని అన్నాడు శ్రీహరి. ఆయన మాట విని వారిద్దరూ వెంటనే యుద్ధాన్ని ఆపేశారు. అప్పుడు శ్రీహరి సూర్యుణ్ణి, ఇంద్రుణ్ణి పిలిచి ముందుగా సూర్యుడితో భాస్కరా! ఇదిగో బ్రహ్మ స్వేదం నుంచి పుట్టిన సహస్రకవచుడు

www.sanatanadharm.com అనుగ్రహాన్ అమర్

# పద్మపురాణము



వీడు. ఇతన్ని ద్వాపరయుగం చివర అంశతో దేవతల కార్యసిద్ధికోసం అవతరింపచేయి. భూలోకంలో యదుకులానికి చెందిన ఒక మహావీరుడికి పృత(కుంతి) అనే సుందరాంగి కూతురుగా జన్మిస్తుంది. కాలక్రమంలో ఆమెకి దుర్వాస మహర్షి దివ్య మంత్రాన్ని ఉపదేశిస్తాడు. ఆ మంత్రాన్ని పరీక్షించాలనుకుని కన్యగా ఉన్న ఆ పృథ నిన్ను ఆహ్వానిస్తుంది. నీవామెకి పుత్రుణ్ణి ప్రసాదించు. కన్యకు పుట్టినవాడు కాబట్టి అతడు కానీనుడుగా ఉదయిస్తాడు. అతడి ద్వారా దేవకార్యం సిద్ధిస్తుంది" అని చెప్పాడు.

శ్రీహరి ఆదేశాన్ని విన్న సూర్యుడు "ప్రభూ! తమరు చెప్పినట్టే నేను పృథకి పుత్ర సంతానాన్ని ప్రసాదిస్తాను. నాకు ఆమెకి జన్మించిన పుత్రుడు కర్ణుడుగా మహాదాతగా విఖ్యాతి చెందుతాడు" అని చెప్పి నమస్కరించాడు.

తరువాత శ్రీహరి ఇంద్రుణ్ణి పిలిచి, "సహస్రాక్షా! ఇదిగో నా రక్తం నుంచి ఆవిర్భవించినవాడు ఇతడే నరుడు. ఇతన్ని ద్వాపర యుగాంతంలో నీ అంశతో భూమిమీద అవతరింపచేయి. భూలోకంలో పాండురాజు పృథ (కుంతి), మాద్రి అనే ఇద్దర్నీ భార్యలుగా గ్రహించి అరణ్యాలకి వెళతాడు. అక్కడ ఒక లేడివల్ల పాండురాజు శాపానికి గురౌతాడు. దానితో వైరాగ్యం పొంది శతశృంగ పర్వతం మీదకి వెళ్ళి కాలం గడుపుతాడు. ఒకనాడు అతడికి సంతానం కావాలనిపిస్తుంది. ఆ విషయాన్నే తన భార్యలతో చెబుతాడు. అప్పుడు పెద్ద భార్య పృథ(కుంతి) ఆయనతో స్వామీ! నేను మానవమాత్రుల్ని ప్రార్థించి పుత్రుల్ని పొందను దేవతల అనుగ్రహంతోనే పుత్రుల్ని కంటాను అని చెబుతుంది. పాండురాజు అంగీకారంతో పృథ నిన్ను ప్రార్థిస్తుంది. ఓ ఇంద్రా! అప్పుడు నీవు నీ అంశతో ఆమెకి పుత్ర సంతానాన్ని ప్రసాదించు" అని ఆదేశించాడు.

శ్రీహరి మాటలు విన్న ఇంద్రుడికి బాధ కలిగింది. శ్రీహరితో "ప్రభూ! తమరు ఈ మన్వంతరంలో ఇరవైనాలుగో యుగం గడిచాక రఘుకులంలో రాముడిగా జన్మించారు. ఆ జన్మలో సీతాదేవి కోసం మీరు అన్వేషిస్తూ సూర్యుడి పుత్రుడైన సుగ్రీవుడి క్షేమం కోరి నా పుత్రుడైన వాలిని దారుణంగా వధించారు. ఆ బాధ నన్ను ఇప్పటికీ వెంటాడుతుంది. అందువల్ల నేను నరుణ్ణి నా పుత్రుడుగా గ్రహించలేను"అన్నాడు.

www.sanatanadharm.com

# పద్మపురాణము



ఇంద్రుడి ఆవేదన విన్న శ్రీహరి అతన్ని అనునయించి"ఇంద్రా! భూభారం తగ్గించటానికి నీవు ఈపనిచేయాల్సిందే. నీద్వారా జన్మించిన కుమారుడికి నేను యుద్ధరంగంలో సారధిగా ఉంటాను. అతడి చేతే సూర్యుడి పుత్రుడైన కర్ణున్ని వధింపచేస్తాను. నీ కుమారుడి ద్వారా దుర్మార్గులైన కౌరవులందర్నీ చంపిస్తాను చాలా" అని అనగానే ఇంద్రుడు ఎంతో ఆనందించాడు. ప్రభూ! నాకు చాలా సంతోషంగా ఉంది. మీ ఆజ్ఞప్రకారం నరుణ్ణి నా కుమారుడుగా స్వీకరిస్తున్నాను అని తన ఆమెదాన్ని తెలియచేసాడు" శ్రీహరి కూడా ఆనందించాడు.

ఆ విధంగా సూర్యుణ్ణి - ఇంద్రుణ్ణి దేవకార్యం కోసం నియమించి, వారిద్దర్నీ పంపించిన శ్రీహరి బ్రహ్మని పిలిచి "చతుర్ముఖా! ఈ ముల్లోకాల్నీ సృష్టించిన వాడివి నీవు. నీవు పుట్టించిన వాడినే చంపాలని చూసావు. నీవు అవమానించబట్టే శంకరుడు నీ అయిదో తలని తెంచాడు. అందుకని శంకరుణ్ణి చంపటానికి నీవొక కింకరుణ్ణి సృష్టించటం ధర్మమా! చెప్పు. జరిగిందోదో జరిగింది. నీవు చేసిన పాపానికి తగిన ప్రాయశ్చిత్తం చేసుకో. పుణ్యక్షేత్రంలో అగ్ని హోత్రాన్ని ఆచరించు. నీ భార్యతో కలసి దివ్య తీర్థాలలో యజ్ఞయాగాలు చెయ్యి. గార్హపత్యం, దక్షిణాగ్ని, అహవనీయం అనే మూడు అగ్నులకీ మూడు కుండాల్ని ఏర్పాటుచేయి. గుండ్రంగా ఉండే కుండంలో ఆత్మని అర్చించు, అలాగే విల్లులా ఉండే అర్ధచంద్రాకార కుండంలో శ్రీహరినైన నా కోసం హోమం చేయి. చతుష్కోణంగా వుండే హోమకుండంలో శంకరుణ్ణి గురించి హవిస్సులు వేయి. ఋగ్యజుస్సామ మంత్రాలతో అర్చన కొనసాగించు. అగ్నిహోత్రం కన్నా మించిన పరిహారం లేదు "అని చెప్పగా బ్రహ్మ ఆయన చెప్పిన విధంగానే అన్ని కార్యాలూ ఆచరించి తాను చేసిన తప్పుకి ప్రాయశ్చిత్తం చేసుకున్నాడు. పరమేశ్వరుడు, శ్రీహరి ఈ ఇద్దరే సత్పథంలో ఉన్నవాళ్ళు. ఆ మహాత్ములకి తెలియనిదేదీ లేదు. బ్రహ్మదేవుడి అయిదో తలపైకి ఉంటుంది. అందుకే ఆయన రజో గుణంతో నిండి ఉన్నాడు. ఆ గుణం కారణంగా ఈ సకల సృష్టికీ తానొక్కడే కారకుడన్న అహంకారం ఆయనకుదయించింది. నా కంటే గొప్పవాడు మరొకడులేడు అని తనని తానే స్తుతించుకునేవాడు.

www.sanatanadharm.com
అమరానాథ్ అమర్

# పద్మపురాణము



## దేవతలు చేసిన రుద్రస్తుతి

నమః కపాలినే నిత్యం మహాకాలన్య కాలినే |
ఐశ్వర్య జ్ఞాన యుక్తాయ సర్వభోగప్రదాయినే ||1
నమో హర్ష విలాసాయ సర్వదేవమయాయ చ |
కలే సంహారకర్తా త్వం మహాకాలః స్మృతోహ్యసి|| 2
భక్తానా మార్తినాశస్త్వం దుఃఖాంత స్తేన చోచ్యతే |
శంకరోస్యాశు భక్తానాం తేన త్వం శంకరః స్మృతః ||3
ఛిన్నం బ్రహ్మశిరో యస్మాత్వం కపాలం బిభర్షిచ |
తేన దేవ కపాలీ త్వం స్తుతో హ్యద్య ప్రసీద నః ||4
(శ్లో||115-118,అధ్యా-14)

ఈ విధంగా దేవతలు చేసిన స్తుతికి ఎంతో సంతోషించిన శంకరుడు దేవతలందర్నీ వారి వారి నగరాలకి పంపి తాను మాత్రం అక్కడే వున్నాడు. కొద్దిసేపటికి శంకరుడికి జ్ఞానోదయమైంది. బ్రహ్మ తలని తెంచి తాను బ్రహ్మ హత్యా పాపాన్ని అంటించుకున్నానే అని బాధపడ్డాడు. అందుకు ప్రాయశ్చిత్తంగా ఋగ్యజుస్సామ మంత్రాలతో బ్రహ్మనిలా స్తుతించాడు.

## శంకరుడు చేసిన బ్రహ్మస్తుతి

అప్రమేయ ! నమస్తేస్తు వరమన్య వరాత్మనే ||
అద్భుతానాం ప్రసూతి స్వ తేజసాం నిధి రక్షయ |
విజయా ద్విశ్వభావస్తం సృష్టికర్తా మహాద్యుతే |
ఊర్ధ్వ వక్త్ర నమస్తే స్తు నత్వాత్మక ! ధరాత్మక !
జలశాయి స్తైలోత్పన్న జలాలయ నమోస్తుతే||
జలజోత్ఫుల్లపత్రాక్ష జలదేవపితామహ |
త్వయా హ్యుత్పాదితః పూర్వం సృష్ట్యర్థ మహమీశ్వర ||
యజ్ఞాహుతి సదాహర యజ్ఞాంగేశ నమో స్తుతే |
స్వర్ణగర్భ పద్మ గర్భ దేవగర్భ ప్రజాపతే||
త్వం యజ్ఞస్త్వం వషట్కారః స్వధా త్వం పద్మసంభవ |
వచనేన తు దేవానాం శిరశ్చిన్నం మయా ప్రభో||



అమరానాథ్ అమర్



బ్రహ్మహత్యాభిభూతో 2 స్మి మాం త్వం పాహి జగత్పతే |
ఇత్యుక్తో దేవదేవేన బ్రహ్మ వచన మబ్రవీత్||
(శ్లో।। 122-128,అధ్యా-14)

ఓ అప్రమేయా! పరాత్పరా! ప్రజాపతీ! నాతప్పు మన్నించు. దేవతలందరూ కోరగా వెనకా ముందూ ఆలోచించకుండా నీ తలని తుంచాను. దానివల్ల బ్రహ్మహత్యా పాపం నన్ను చుట్టుకుంది. దానినుంచి రక్షించు" అని ప్రార్థించాడు. శంకరుడి ప్రార్థన విన్న బ్రహ్మ "శంకరా! నీకు నా మీద కోపం పోయి, అనుగ్రహం కలిగింది చాలా సంతోషం. బ్రహ్మ హత్యాపాపం ఎలా తొలగుతుందో నా మిత్రుడైన శ్రీహరి నీకు చెబుతాడు. బ్రహ్మ హత్యాదోషనివారణ కోసం నీవు వ్రతాన్ని ఆచరించు. ఆ తరువాత నీవెంతో గొప్పవాడివవుతావు" | అని చెప్పాడు. శివుడు శ్రీహరిని స్మరించగా ఆయన వెంటనే ప్రత్యక్షమయ్యాడు. శంకరుడు ఎంతో భక్తితో ఆయన్నిలా స్తుతించాడు.

## శంకరుడు చేసిన శ్రీహరి స్తవం

పరంపరాణా మమృతం పురాణం పరాత్పరం విష్ణు మనంతవీర్యం |
స్మరామి నిత్యం పురుషం వరేణ్యం నారాయణం నిష్ప్రతిమం పురాణమ్ ।। 1
పరాత్పరం పూర్వజ ముద్రవేగం గంభీర గంభీరదియాం ప్రధానమ్ |
నతో స్మి దేవం హరిమీశితారం పరాత్పరం ధామ పరం చ ధామ ।। 2
పరాపరం తత్పరమం చ ధామ పరాత్పరేశం పురుషం విశాలమ్ ।
నారాయణం స్తోమి విశుద్ధభావం పరాపరం సూక్ష్మ మిదం ససర్జ ।। 3
సదా స్థితత్వాత్పురుషం ప్రధానం శాంతం ప్రధానం శరణం మమాస్తు ।
నారాయణం వీతమలం పురాణం పరాత్పరం విష్ణు మపార పారమ్ || 4
పురాతనం నీతిమతాం ప్రధానం ధృతిక్షమా శాంతివరం క్షితీశమ్ |
శుభం సదాస్తౌమి మహానుభావం సహస్రమూర్ధాన మనేక పాదం ।। 5
అనంతబాహుం శశిసూర్యనేత్రం క్షరాక్షరం క్షీరసముద్ర నిద్రమ్ |
నారాయణం స్తోమి పరమ్పరేశం పరాత్పరం యత్రిదశైరగమ్యం ।। 6
త్రిసర్గసంస్థం త్రి హుతాశ నేత్రం త్రితత్వ లక్ష్యం త్రిలయం త్రినేత్రమ్ |
నమామి నారాయణ మప్రమేయం కృత సిత ద్వాపర తశ్చరక్తం।। 7

# పద్మపురాణము

కలౌ చ కృష్ణం తషుథో నమామి నసర్జ యో వక్త్ర త ఏవ విప్రాన్
భుజాంతరాత్ క్షత్ర మధోరు యుగ్మాద్విశః వదాగ్రాచ తథైవ శూద్రాన్ ॥ 8
నమామి తం విశ్వతనుం పురాణం | పరాత్పరం పారగ మప్రమేయమ్ ।
సూక్ష్మమూర్తి మహామూర్తిం విద్యామూర్తి మమూర్తికం |
కవచం సర్వదేవానాం నమస్యే వారిజేక్షణమ్ || 9
సహస్ర శీర్షం దేవేశం సహస్రాక్షం మహాభుజం |
జగత్సంవాప్య తిష్టంతం నమస్యే పరమేశ్వరమ్ ॥ 10
శరణ్యం శరణం దేవం విష్ణుం జిష్ణుం సనాతనం |
నీలమేఘ ప్రతీకాశం నమస్యే శార్ఞపాణినమ్|| 11
శుద్ధం సర్వగతం నిత్యం వ్యోమరూపం సనాతనం |
భావభావ వినిర్ముక్తం నమస్యే సర్వగం హరిమ్ ॥12
(శ్లో॥ 138-150,అధ్యా-14)

శంకరుడు చేసిన స్తుతికి సంతోషించిన శ్రీహరి శంకరా! ఎందుకు నన్ను పిలిచావు? అని మృదువుగా అడిగాడు. "శ్రీహరీ! నేను వెంటనే పవిత్రుణ్ణవ్వాలి. నేను బ్రహ్మ హత్యాపాపంచేసాను. ఆ పాప ఫలితంగా నా శరీరమంతా నల్లబడిపోయింది. నేనేం చేస్తే నాకీ పాపం తొలగిపోతుందో చెప్పు" అని అడిగాడు శంకరుడు.

శంకరా! బ్రహ్మహత్యా మహా ఉగ్రమైంది. అది పూర్తిగా ప్రాయశ్చిత్తం చేసుకుంటే గానీ తొలగిపోదు. కనుక నీవు త్రికాలాలలో శరీరమంతా భస్మాన్ని పూసుకుని నీ చేతికంటిన కపాలంలో పుణ్యతీర్థాలన్నీ సంచరించు. అలా కొన్నాళ్ళు తిరిగాక నీకు బ్రహ్మహత్యాదోషం తొలగిపోతుంది" అని చెప్పి అదృశ్యమయ్యాడు లక్ష్మీనాథుడు. శంకరుడు శ్రీహరి చెప్పిన విధంగానే త్రికాలాల్లో భస్మాన్ని ధరించి, కపాలంతో భిక్షని స్వీకరిస్తూ అన్ని లోకాలూ సంచరించాడు. ఎక్కడా ఆ కపాలం ఆయన చేతినుంచి ఊడలేదు. చివరికి శంకరుడు అవిముక్త క్షేత్రమైన వారణాసికి చేరుకున్నాడు. అక్కడ శంకరుడి చేతినుంచి కపాలం ఊడిపడింది. ఆ సన్నివేశం జరిగిన ప్రాంతమే కాలక్రమంలో కపాలమోచన తీర్థంగా ప్రసిద్ధి చెందింది.

# పద్మపురాణము



## బ్రహ్మ సభా వర్ణనం

పర్వతాల్లో గొప్పదైన మేరుపర్వత శిఖరం మీద 'శ్రీనివాసపురం' అనే నగరం నిర్మించబడింది. అందమైన బంగారుమయ సౌధాలతో, చక్కని ఉద్యానవనాలతో, మనసుకి ఆనందాన్ని కలిగించే సుందర జలపాతాలతో, నెమళ్ళు చిలకలు ఇత్యాది పక్షుల కిలకిలా రావాలతో ఆ నగరం సర్వాంగ సుందరంగా శోభిస్తోంది. దివ్యమైన ఆ నగరంలో 'వైరాజం' అనే భవనం వుంది. ఆ భవనమంతా అందమైన శిల్పాలతో స్తంభాలతో అలంకరించబడింది. అది ఒక దివ్యసభామందిరం. దేవతలందరికీ హాయిని చేకూరుస్తూ రంగురంగుల రత్నాల కాంతితో మెరిసిపోతోంది. ఎందరో ఋషి, ముని సంఘాలు ఆ సభా భవనంలో వున్నారు. ద్విజులు చేసే సామగానం ఆ మందిరమంతా శ్రుతి శుభగంగా ప్రతిధ్వనిస్తోంది. బ్రహ్మానందదాయకంగా వున్న ఆ సభా భవనంలో సృష్టికర్త అయిన బ్రహ్మదేవుడు ధ్యాననిష్ఠుడై కూర్చున్నాడు. ధ్యానంలో ఉన్న బ్రహ్మదేవుడికి ఒక మంచి ఆలోచన కలిగింది. ఆయన //లోక కల్యాణం కోసం గొప్ప యజ్ఞాన్ని చేయాలనుకున్నాడు దానికి తగిన స్థానం ఈ భూతలంలో ఎక్కడుంది. కాశీక్షేత్రం నుంచి, ప్రభాస తీర్థం వరకూ ఎన్నో దివ్యతీర్థాలున్నాయి. అవేకాక నా ఆజ్ఞతో రుద్రుడు నిర్మించిన కాశి, ప్రయాగ, నైమిశం, 'శృంఖలం, కాంచి, భద్ర, దేవిక, కురుక్షేత్రం, సరస్వతి, ప్రభాసం లాంటి తీర్థాలు ఇంకెన్నో ఉన్నాయి. అయితే నేను వీటన్నిటికన్నా గొప్పతీర్థాన్ని నిర్మించాలి. శ్రీహరి నాభికమలం నుంచి కదా నేను పుట్టింది. నా వల్ల ఆవిర్భవించిన తీర్థం పుష్కర (పద్మం) తీర్థం అనే పేరుతో విఖ్యాతి చెందాలి" అని ఆలోచిస్తూ బ్రహ్మదేవుడు భూలోకంలో ఉన్న ఒక దివ్యవనంలోకి ప్రవేశించాడు. ఆ వనం నానాలతలతో అందమైన రంగురంగుల పూలతో పక్షుల కిలకిలరావాలతో మృగాల గుంపుతో పూలపరిమళాలతో విరాజిల్లుతోంది.

**బ్రహ్మతో వృక్షదేవతల సంభాషణ :** జగత్పిత అయిన బ్రహ్మదేవుడు తాముండే వనంలోకి ప్రవేశించగానే అక్కడి పూలచెట్లు, వివిధ రకాల వృక్షాలు ఎంతో ఆనందించాయి. ఆయనకి స్వాగతం పలుకుతున్నట్టుగా పూలవాన

www.sanatanadharm.com

# పద్మపురాణము



కురిపించాయి. వృక్షదేవతలు తనపై కురిపించిన అభిమానానికి బ్రహ్మదేవుడు కరిగిపోయాడు. వారి పూజల్ని స్వీకరించి వరం కోరుకోమన్నాడు. "బ్రహ్మ మాటలకి సంతోషించిన వృక్షదేవతలు వినయంగా ఆయనకి నమస్కరించి "పితామహా! శరణాగతవత్సలా!
పరమదయామూర్తివైన నీవు ఎప్పుడూ మా దగ్గరే నివసించు" అని కోరారు. వారి కోరికని మన్నించిన బ్రహ్మ వారితో "వృక్ష దేవతలారా! మీ కోరిక ఫలిస్తుంది. రాబోయేకాలంలో ఈ వనం మహాక్షేత్రంగా ప్రసిద్ధిచెందుతుంది. ఇక్కడ వున్న ఈ వృక్షాలన్నీ నిత్య యవ్వనంతో విలసిల్లుతూ స్వేచ్ఛా సంచారులై మానవులకి తపఃఫలాన్ని సిద్ధింపచేస్తూ విరాజిల్లుతాయి" అని వారిని ఆశీర్వదించాడు.

**బ్రహ్మ పుష్కరాన్ని (పద్మాన్ని) విసరటం :** ఆ వనంలో బ్రహ్మదేవుడు వెయ్యి సంవత్సరాలు నివసించాడు. ఒకనాడు ఆయన ఆ పుణ్యభూమి మీద ఒక పుష్కరాన్ని (పద్మం)విసిరాడు. ఆ పుష్కరం తాకిడికి పాతాళం కూడా కంపించింది. భూమిపైనున్న సముద్రాలు ఉప్పొంగాయి. చెలియలికట్టదాటి ముందుకు వచ్చాయి. పిడుగుపడిందేమో అనుకుని అడవిలో వున్న వన్యమృగాలన్నీ భయంతో చెల్లాచెదురయ్యాయి. పెద్ద పెద్ద పర్వత శిఖరాలు విరిగి పడ్డాయి. ఆకాశంలో ఉన్న గంధర్వనగరాలు నేలకూలాయి. కారుమబ్బులు ఆకాశమంతా కమ్మి కుంభవృష్టి కురిపించాయి.
ఈ విధంగా చరాచర ప్రపంచమంతా అల్లకల్లోలంగా మారిపోయింది. దేవతలు అసురులు ఏంజరిగిందో! ఏం జరుగుతుందో తెలియక చాలా ఆందోళన పడ్డారు. కొద్ది సేపటికి అందరూ ధైర్యం తెచ్చుకుని బ్రహ్మ దేవుడి కోసం వెతికారు. ఎక్కడా వారికాయన కనపడలేదు. అసలు ఈ భూమి ఎందుకు కంపించిందో వారికి అర్థంకాలేదు. ఇదేదో మహాఉత్పాతానికి నాందిగా వుందని భావించి అందరూ కలిసి సరాసరి విష్ణువు దగ్గరకి వెళ్ళారు. "స్వామీ! మేమింతవరకూ భూమ్మీద ఇలాంటి సంఘటన చూడలేదు. సముద్రాలన్నీ /ఒక్కసారిగా ఉప్పొంగాయి. మహా మహా పర్వతాలు నేలకూలాయి. ఏం జరుగుతోందో మాకు తెలియటం లేదు ప్రభూ! బ్రహ్మకోసం మేము అన్ని చోట్లా వెతికాం. ఎక్కడా ఆయన జాడ మాకు

www.sanatanadharm.com



తెలియలేదు. ఇప్పుడు మా గతి "ఏమిటి? మాకు చాలా భయంగా ఉంది" అని విన్నవించారు. అంతా విన్న శ్రీహరి "దేవతలారా! భయపడకండి. బ్రహ్మదేవుడు ఒక పద్మాన్ని తీసుకుని వెళ్ళాడు. ఆయనకి భూమండలంలో ఒక పవిత్రమైన క్షేత్రంలో యాగం చేయాలని సంకల్పం కలిగింది. పద్మాన్ని ధరించి ఒక పర్వతం మీదకి ఎక్కుతున్నప్పుడు ఆయన చేతిలోంచి ఆ పద్మం జారి భూమి మీదపడింది. అందుకే ఆ ధ్వని వచ్చింది. అది విని మీరంతా ఏదో జరిగిందని భయపడ్డారు. అంతే" అన్నాడు. అది విని దేవతలంతా భయాన్ని వీడారు. తిరిగి వారితో"దేవతలారా! భూలోకంలో బ్రహ్మచేతిలోని పద్మం ఒక సుందరమైన వనంలో పడింది. అది పరమపవిత్రమైన స్థలం. అక్కడి వృక్షాలన్నీ బ్రహ్మని అక్కడే నివసించమని కోరాయి. బ్రహ్మ కూడా ఆ స్థలంలో నివసించటానికి సిద్ధపడ్డాడు. అది రాబోయే కాలంలో పుష్కరం అనే పేరుతో బ్రహ్మక్షేత్రంగా విశ్వవిఖ్యాతి చెందుతుంది. మీరందరూ నాతో కలిసిరండి. అందరం అక్కడికి వెళ్ళి బ్రహ్మని ఆనందింపచేద్దాం" అని చెప్పి అందరిని తీసుకుని ఆ వనం దగ్గరకి వెళ్ళాడు శ్రీహరి.

**బ్రహ్మవనం :-** శ్రీహరితో కలిసి దేవతలంతా బ్రహ్మ ఉన్న వనంలోకి ప్రవేశించారు. దేవతలందరూ ప్రవేశించగానే బ్రహ్మదేవుడికోసం వెతికారు. ఎక్కడా ఆయన కనిపించలేదు. అలా ఆ వనంలో తిరుగుతున్న దేవతలకి వాయుదేవుడు ఎదురయ్యాడు. "వాయుదేవా! నీకు బ్రహ్మగారు కనిపించారా!" అని అడిగారు దేవతలు. దేవతలారా! తపస్సు చేయకుండా మీరాయన్ని దర్శించలేరు. అని చెప్పాడు వాయువు. అదివిని వారంతా ఖిన్నులయ్యారు. అయ్యో! ఇప్పుడెలాగ బ్రహ్మని దర్శించటం అని అనుకున్నారు. దానికి తగిన మార్గం సూచించమని వాయువునే అడిగారు. వాయుదేవుడు వారితో "మీరంతా బ్రాహ్మీదీక్షని స్వీకరించి ఆయన్ని ప్రార్థిస్తే మీకాయన దర్శనమిస్తాడు అని చెప్పాడు. అయితే ఆ దీక్ష నీవే మాకియ్యి" అని అడిగారు దేవతలు. వారి కోరికలని మన్నించిన వాయుదేవుడు వేదోక్త విధానంగా దేవతలందరికీ బ్రాహ్మీ దీక్షని ఇచ్చాడు.

# పద్మపురాణము



## దేవతలు చేసిన బ్రహ్మస్తుతి:-

వాయువు ద్వారా బ్రహ్మదీక్షని స్వీకరించిన దేవతలు ఎంతో భక్తి శ్రద్ధలతో జగత్పిత అయిన ఆ బ్రహ్మదేవుణ్ణి త్రికరణ శుద్ధిగా ధ్యానించగా, వారి భక్తి శ్రద్ధల్ని గమనించిన బ్రహ్మవెంటనే వారికి సాక్షాత్కరించాడు. ఎంతో కాలం నుంచీ తామెదురుచూస్తున్న చతుర్ముఖుడు ఒక్కసారిగా దర్శనమిచ్చే సరికి దేవతలంతా ఆనందంతో పొంగిపోయి, మంగళకరమైన మాటలతో ఆయన్నిలా స్తుతించారు.

నమస్కుర్మః సునియతాః క్రతువేద ప్రదాయినే |
లోకానుకంపినే దేవసృష్టి రూపాయతే నమః ||1
భక్తానుకంపినే_త్యర్థం వేదజాప్యస్తుతాయచ |
బహురూప స్వరూపాయ రూపాణాం శతథారిణే || 2
సావిత్రీపతయే దేవ గాయత్రీపతయే నమః |
పద్మాసనాయ పద్మాయ పద్మవక్త్రయ తే నమః ||3
వరదాయ వర్షార్హాయ కూర్మాయచమృగాయచ
జటామకుట యుక్తాయస్రువస్రుచనిథారిణే || 4
మృగాంక మృగధర్మాయ ధర్మనేత్రాయతే నమః |
విశ్వనామ్నే థ విశ్వాయ విశ్వేశాయనమో నమః || 5
ధర్మనేత్రత్రాణ మస్మాదధికం కర్తుమర్హసి |
వాఙ్మనః కాయభావైస్త్వాం ప్రపన్నాస్మః పితామహః || 6
ఏవం స్తుత స్తదాదేవైర్ బ్రహ్మ విదాం వరః |
ప్రదాస్యమిస్మృతోబాఢమమోఘుం దర్శనం హివః ||7
బ్రువంతు వాంఛితం పుత్రాః ప్రదాస్యామి వరాన్వరాన్ |
ఏవముక్తా భగవతా దేవా వచన మబ్రువన్||8
ఏషఏవాద్య భగవన్ సుపర్యాప్తోమహాన్వరః |
జనితోనః సుశబ్దా కమలం క్షిపతా త్వయా || 9
కిమర్థం కంపితాభూమిర్లోకాశ్చాకులితాః కుతః |
నైతన్నిరర్థకం దేవ ఉచ్యతామత్ర కారణమ్ ||10
(శ్లో||125,అధ్యా-15)

www.sanatanadharm.com

అమరానాథ్ అమర్

# పద్మపురాణము



ఈ విధంగా దేవతలందరూ చేసిన స్తుతిని విని బ్రహ్మ ఎంతో సంతోషించాడు. "దేవతలారా! ఎంతో భక్తి శ్రద్ధలతో మీరు బ్రహ్మదీక్షని వహించి, మీ స్తోత్రాలతో నన్ను సంతోషపరిచారు. మీకేం కావాలో కోరుకోండి" అన్నాడు. స్వామీ! మాకు ప్రత్యేకంగా ఏ కోరికాలేదు. అయితే మీ చేతిలోని పద్మం నేలమీద పడగానే పెద్ద ధ్వనివచ్చింది. ఆ ధ్వనికి భూమి మొత్తం కంపించింది. లోకాలన్నీ తలక్రిందులయ్యాయి. ఇదేదో ఊరికే జరిగింది కాదు. దీనికి కారణమేమిటో మాకు తెలుసుకోవాలనుంది" అని అడిగారు.

దేవతల కుతూహలాన్ని గమనించిన బ్రహ్మ వారితో సురులారా! దేవతలందరి మేలుకోరే నేనీ పద్మాన్ని జారవిడిచాను. భూలోకంలో వజ్రనాభుడనే అసురుడున్నాడు. వాడు పిల్లల ప్రాణాలు తీసే కర్కోటకుడు. మహాబల పరాక్రమవంతుడు. మీరంతా ఎలాంటి ఆయుధాలూ ధరించకుండా ఇక్కడికి వచ్చి తపస్సు చేయబోతున్నారన్న విషయం వాడికి తెలిసింది. అదే సమయంలో ఇంద్రాది దేవతలందర్నీ హతమార్చాలని వాడు పన్నాగం పన్నాడు. అది గ్రహించిన నేను నా చేతిలో ఉన్న పద్మాన్ని విసిరి వాణ్ణి సంహరించాను.

**పుష్కరక్షేత్ర ప్రశంస :** సురులారా! నా భక్తులైన వారెవరూ దుర్గతిపాలు కారు. వారికి ఎప్పుడూ సద్గతులే లభిస్తాయి. నేను సురాసురులకి, నరనాగులకి, సకలభూతాలకీ సమంగానే ఉంటాను. అందర్నీ ఒకేతీరుగా చూస్తాను. నాకెలాంటి భేదభావం లేదు. మీ క్షేమం కోసమే ఆ పాపాత్ముణ్ణి నేలకూల్చాను. పరమపవిత్రమైన ఈ పద్మాన్ని దర్శించటం వల్ల ఆ వజ్రనాభుడు పాపాత్ముడైనప్పటికి స్వర్గానికి చెరుకున్నాడు. ఇది నెను పద్మం విసిరిన కారణం. ఈ పద్మం పడిన ఈ ప్రాంతం పుష్కరం (పద్మం) అనేపేరుతో సుప్రసిద్ధ మవుతుంది. ఇది పరమ పవిత్రమైన పుణ్యక్షేత్రంగా వర్ణించబడుతుంది. నా భక్తుల్ని అనుగ్రహించటం కోసమే ఈ క్షేత్రాన్ని నేను స్మరించాను. ఈ పుష్కర మాసంలో వున్న వృక్షాలన్నీ నన్ను ప్రార్థించగా నేనిక్కడికి వచ్చాను. నాతోపాటు తపస్సులందరికీ అపూర్వ జ్ఞానాన్ని ప్రసాదించే శంకరుడు కూడా ఇక్కడికి వచ్చాడు.

www.sanatanadharm.com అమరనాథ్ అమర్

కనుక మీరు కూడా స్వార్థం విడిచి వివిధరూపాలతో ఇక్కడ నివసించండి.

# పద్మపురాణము



ఇక్కడికి వచ్చిన వారందరికీ మీ దర్శనాన్ని ప్రసాదించండి" అని చెప్పాడు.

**బ్రహ్మ గుప్తవ్రతం :** "సురులారా! జ్ఞానిని, విప్రుణ్ణి ఎప్పుడూ ద్వేషించకూడదు. అలా ద్వేషించినవాడికి పాపం చుట్టుకుంటుంది. కనుక వేదపారంగతుడైన బ్రాహ్మణుణ్ణి ఎప్పుడూ నిందించకూడదు. అలాంటి వాణ్ణి ఒక్కణ్ణి వధించినా కోటిమందిని వధించిన పాపం వస్తుంది. అలాగే అలాంటి ఒక్క పండితుడికి శ్రద్ధగా భోజనం పెట్టినా కోటిమందికి భోజనం పెట్టిన ఫలితం కలుగుతుంది. ఇందులో ఎలాంటి సందేహం లేదు. యతులకి పాత్రనిండా భిక్షని పెట్టినవాడు సకలపాపాలనుంచీ విముక్తుడవుతాడు. ఇలా యతులకి విప్రులకి దానం ధర్మం చేయటాన్నే బ్రహ్మగుప్త వ్రతమంటారు. ఈ వ్రతాన్ని ఆచరించినవాడికి పునర్జన్మ ఉండదు. వారికోసమే నేనీ వ్రతాన్ని రూపొందించాను" అని ప్రబోధించాడు బ్రహ్మ.

**పాపాలు వాటి ఫలితాలు :-**

* అగ్నిహోత్రాన్ని ప్రారంభించి ఇంద్రియనిగ్రహం లేక దాన్ని విడిచిపెట్టినవాడు యమకింకరుల చేత బంధించబడి 'రౌరవం' అనే నరకానికి వెళతాడు.

* లోకసంచారమే గొప్ప అనుకుని, నీచమైన పనులు చేసేవాడు సరాగి, శృంగార పురుషుడు, స్త్రీ ధన ప్రియుడు, ఎవరికీ పెట్టకుండా తానొక్కడే తినేవాడు, వ్యవసాయం, వ్యాపారం చేసేవాడు, వేదం చదవనివాడు, వేదాన్ని నిందించేవాడు, ఇతరుల భార్యల్ని పొందేవాడు, విపరీతంగా పాపాలు చేసిన వాడితో సంబంధ బాంధవ్యాలు నెరపేవాడు, ఉత్తమకర్మల్ని చేసేవారిని దూషించేవాడు నరకానికి వెళతారు.

* సంతోషం లేనివాడిని, భేదభావంతో ఉండేవాడిని, దుర్బుద్ధి కలిగినవాడిని, పాపిని ఎప్పుడూ తాకకూడదు. ఒకవేళ తెలియక తాకినా స్నానం చేస్తే శుద్ధుడవుతాడు. ఈ విధంగా బ్రహ్మ దేవతలతో పలికి దేవతలందరితో కలిపి అక్కడొక క్షేత్రాన్ని నిర్మించాడు.

**పుష్కరక్షేత్ర నిర్మాణం :** చంద్రానదికి ఉత్తర భాగం, సరస్వతీనదికి తూర్పు భాగంలో నందనవనం ఉంది. ఈ మధ్య ప్రదేశమంతా పుష్కర క్షేత్రమే. ఇది కల్పాంతం వరకూ నశించని క్షేత్రం. సృష్టికర్త అయిన బ్రహ్మదేవుడు ఇక్కడే అపూర్వమైన యజ్ఞవేదికని నిర్మించాడు. అది త్రైలోక్య పావనమైనది. దీన్ని

www.sanatanadharm.com అమరావార్ అమర్

# పద్మపురాణము

జ్యేష్ఠం ప్రథమం అని గ్రహించాలి. ఇది బ్రహ్మ దేవతాత్మకంగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడ మధ్యలో ఉన్న తీర్థాన్ని వైష్ణవీతీర్థం అంటారు. ఇది విష్ణు దేవతాత్మకం. అలాగే చివరి దాన్ని కనిష్ఠ తీర్థం అంటారు. అది రుద్ర దేవతాత్మకమైనది. ఈ విధానాన్నంతా బ్రహ్మ దేవుడు స్వయంగా ఏర్పరిచాడు. ఈ పుష్కరక్షేత్రం మొదట వేదాల్లో స్మరించబడింది. ఇక్కడున్న అరణ్యాన్ని కూడా పుష్కరారణ్యం అంటారు. ఇక్కడి దైవం బ్రహ్మదేవుడు. ఆయన తనకు తానుగా భూలోకవాసులందర్నీ అనుగ్రహించటానికి ఆవిర్భవించాడు.

ఆద్యమేతత్పరం క్షేత్రం గుహ్యం వేదేషు పఠ్యతే |
అరణ్యం పుష్కరాఖ్యంతు బ్రహ్మ సన్నిహితః ప్రభూః ||
అనుగ్రహో భూమిభాగే కృతావై బ్రహ్మణాస్వయం |
అనుగ్రహార్థం విప్రాణాం సర్వేషాం భూమి చారిణాం ||
రమతే తత్రభగవాన్ బ్రహ్మలోక పితామహః |
విష్ణూరుద్రోతదాదేవో వసవో_ప్యశ్వినావపి ||
మరుతశ్చమహేంద్రేణ రమంతే చ దివౌకసః |
ఏతత్తే తథ్యమాఖ్యాతం లోకానుగ్రహకారణమ్ ||
(శ్లో|| 152-155,అధ్యా-15)

లోకాలకి పితామహుడైన బ్రహ్మ అక్కడ నివసిస్తుంటాడు. విష్ణువు, రుద్రుడు, అశ్వినీదేవతలు, సప్తమరుత్తులు మహేంద్రుడితో సహా దేవతలంతా ఇక్కడే కొలువుంటారు. ఇది నిజంగా లోకానుగ్రహ కారకమైన క్షేత్రం. సంహితాక్రమంగా యథావిధిగా ఇక్కడ వేదమంత్రాల్ని పఠించినవారు బ్రహ్మ సన్నిధి చేరుకుంటారు.

### త్రివిధ భక్తి స్వరూపం

త్రివిధా భక్తిరుద్దిష్టా మనో వాక్కాయ సంభవా |
లౌకికీ వైదికీ చాపి భవేదాధ్యాత్మికీ త థా || 1
ధ్యానధారణ మాబుద్ధావ వేదార్థస్మరణేహియత్ |
బ్రహ్మప్రీతికరీ బైషా మానసీ భక్తిరుచ్యతే || 2

# పద్మపురాణము



మంత్రవేద నమస్కారైరగ్నిశ్రాద్ధాది చింతనైః |
జాప్యైశ్చాపశ్యక్త్యైశ్చైవ వాచికీ భక్తిరిష్యతే || 3
వ్రతోపావాస నియతైశ్చిత్తేంద్రియ నిరోదిభిః |
కృత్స్నై స్సాంతపనైశ్చాన్యైస్తథాచాంద్రాయణాదిభిః || 4
బ్రహ్మకృచ్ఛో పవాసైశ్చ స్తథాచాన్యై శుభ్ర ర్వతైః |
కాయికీ భక్తి రాఖ్యాతా త్రివిధాతు ద్విజన్మనామ్ । ||5
(శ్లో|| 164-168, అధ్యా-15)

మనసు, మాట, శరీరం ఈ మూడింటినీ త్రికరణాలంటారు. వీటిద్వారా ఏర్పడే భక్తి కూడా మూడు విధాలుగా వుంటుంది. అదే భక్తిని లౌకికీ, వైదికీ, ఆధ్యాత్మికీ అని కూడా అంటారు.

1. మానసీ భక్తి : ధ్యానం ధారణ, చక్కగా తెలుసుకుని, వేదార్థజ్ఞానాన్ని ఎరిగి, బ్రహ్మకి ప్రీతి కలిగిన భక్తిని మానసీభక్తి అంటారు. ఇది మానసికంగా భగవంతుడి ఎడల భక్తి ప్రపత్తుల్ని కలిగివుండే విదానం.

2. వాచికీ భక్తి : వేదమంత్రాలతో, తాంత్రిక మంత్రాలతో దేవతల్ని పూజించటం, వారికోసం యజ్ఞయాగాది క్రతువుల్ని ఆచరించటం, శ్రాద్ధం మొదలైన కర్మల ద్వారా పితృదేవతల్ని పూజించటం, ఆయా దేవతల అనుగ్రహ సిద్ధికోసం వారి మంత్రాల్ని జపంచేయటం ఇవన్నీ 'వాచికీ భక్తి'గా చెప్పబడతాయి.

3. కాయికీ భక్తి : వ్రతాలు, ఉపవాసాలు, నియమాలు ఆచరించటం ద్వారా ఇంద్రియాల్ని అదుపులో ఉంచుకోవటం, కృచ్ఛచాంద్రాయణ, సాంతపన, బ్రహ్మకృచ్ఛాది వ్రతాలు ఉపవాసాలు చేయటం వివిధ రకాల శుభవ్రతాల్ని శ్రద్ధగా ఆచరించటం ఇలాంటివాటిని 'కాయికీభక్తి' అంటారు. ఈ మూడు రకాల భక్తి విధానాలనీ ద్విజులు ఆచరించాలి.

1) లౌకిక భక్తి : ఆవుపాలు, పెరుగు, నెయ్యి, రత్నదీపాలు, దర్భోదకాలు, గంధం, పూలమాలలు, శాస్త్రంలో చెప్పిన రకరకాల ధాతువులు, గుగ్గులు, నల్ల అగరు లాంటి పరిమళ ద్రవ్యాలు, బంగారం, రత్నాలతో కలిసిన రంగు రంగుల నగలు, భక్ష్యభోజ్య, లేహ్య, చోష్య, పానీయాలు, నాలుగు రకాల పిండివంటలు సిద్ధంచేసి వీటిద్వారా పితృదేవతల్ని ఉద్దేశించి చేసే శ్రాద్ధాది కార్యాలు లౌకిక భక్తికి ఉదాహరణగా నిలుస్తాయి.

www.sanatanadharm.com

# పద్మపురాణము



**2) వైదిక భక్తి :** వేదమంత్రాలతో యజ్ఞయాగాది క్రతువుల్ని ఆచరించటం, వివిధ దేవతల ప్రీత్యర్థం మంత్ర హోమాల్ని నిర్వర్తించటం, అమావాస్య, పూర్ణిమా తిథుల్లో చేయదగిన అగ్నిహోత్రాలు, పురోడాశం, చరుక్రియ, ఇష్టి, ధృతి లాంటివి, ఋగ్యయాజులు చేసే సర్వయజ్ఞేయ కర్మలు, ఋగ్యజుస్సామమంత్రజపాలు, సంహితా పఠనాలు - ఇవన్నీ బ్రహ్మనుద్దేశించి చేస్తే దాన్ని వైదిక భక్తి అంటారు. అదేవిధంగా పంచ భూతాధి దేవతలైన - అగ్ని, భూమి, వాయువు, ఆకాశం, జలం, సూర్యచంద్రుల్ని ఉద్దేశించి చేసే బ్రహ్మదైవత్వమైన కర్మల్ని కూడా వైదిక భక్తి అనే అంటారు.

**3) ఆధ్యాత్మిక భక్తి :** ఈ ఆధ్యాత్మిక భక్తి రెండు విధాలుగా ఉంటుంది. 1. బ్రహ్మనుద్దేశించి చేసేది 2. సుఖి అనే యోగభక్తి. ప్రధానమైన చేతనాలు, ఇరవైనాలుగు తత్త్వాలు పురుషుడు ఇరవై అయిదోతత్త్వం. అతడే కర్మకి కర్త భోక్త. ఆత్మ అనేది నిత్యమైనది, అవ్యయమైనది. ప్రధానానికి సంబంధించిన ప్రయోజ్యత్వాన్ని వైధర్మం అంటారు. తత్త్వాలన్నీ వేరువేరు రకాలుగా చెప్పబడ్డాయి. అయితే ఈ తత్త్వాల కన్నిటికీ అతీతమైనది. పరబ్రహ్మం అది సచ్చిదానందమైనది. దాన్ని వేదాల ద్వారా తెలుసుకున్నారు మన పూర్వులు. దానినే సాంఖ్యభక్తి అంటారు.

యోగం ద్వారా బ్రహ్మమీద ఏర్పడేభక్తిని యోగభక్తి అంటారు. నిత్యం ప్రాణాయామం చేసి ధ్యానంలో స్థిరంగా నిలబడి జితేంద్రియుడై తన హృదయంలో ప్రజాపతి అయిన బ్రహ్మని ధ్యానిస్తూ ధారణని అభ్యసించాలి. తన హృదయంలో, ఒక పద్మం కర్ణిక మీద కూర్చుని ఎర్రటి వస్త్రాలు ధరించి, చక్కటి కళ్ళతో నాలుగు ముఖాలతో బ్రహ్మ సూత్రాన్ని ధరించి, వరదాభయ ముద్రల్ని ప్రదర్శిస్తూ ఉన్న చతుర్ముఖ బ్రహ్మని ధ్యానించాలి. దీన్నే యోగపూర్వక మైన మానససిద్ధి అంటారు. ఇదే బ్రహ్మ భక్తి.

**గురుసేవా విధానం:**

గురువు దగ్గర శిష్యుడు భక్తిశ్రద్ధలతో నివసించాలి. శ్రద్ధగా ఆయన దగ్గర అధ్యయనం చేయాలి. గురువు పడుకున్న తరువాతే తాను నిద్రించాలి.
*వారికన్నా ముందుగా మేలుకోవాలి. గురువుగారింట్లో పనులన్నీ చక్కబెట్టాలి.
* ఇంద్రియ నిగ్రహంతో ఏమాత్రం తొందర పాటు లేకుండా గురువుని

www.sanatanadharm.com
అనువాదాద్ అమర్

# పద్మపురాణము

నిత్యం గౌరవించాలి.
*గురువు భోజనం చేయకుండా తాను ముందుగా భుజించకూడదు.
*ఆయన నీళ్ళు త్రాగకుండా తాను ముందుగా త్రాగకూడుదు.
*గురువు నిల్చుని ఉండగా తాను కూర్చోకూడదు. గురువుకి సాష్టాంగదండ ప్రణామం చేయాలి.
*గురువుకి నమస్కరించేడప్పుడు ముందుగా తన గోత్ర ప్రవరలు చెప్పి నమస్కరించాలి. గురువు చెప్పిన పనులన్నీ శ్రద్ధగా చేయాలి. గురుభుక్త శేషాన్ని ఆరగించాలి. ఇది ధర్మశాస్త్రంలో చెప్పిన సిద్ధాంతం. బ్రహ్మచారి ధర్మాలుగా శాస్త్రాల్లో ఏవైతే చెప్పబడ్డాయో వాటన్నిటినీ ఆచరించి శిష్యుడు గురువుకి అత్యంత ప్రీతిపాత్రుడుగా మెలగాలి. భిక్షాన్నం స్వీకరించి, నేలమీదే పడుకుంటూ నియమపూర్వకంగా గురువునుంచి వేదార్థాల్ని అధ్యయనం చేయాలి. వేదాధ్యయనం పూర్తయిన తరువాత యథాశక్తి గురుదక్షిణ చెల్లించి సమావర్తనం చేయాలి. ఇది బ్రహ్మచర్యాశ్రమంలో నిర్వర్తించాల్సిన విధి.

## గృహస్థ ధర్మం

పూర్వం ధర్మశాస్త్ర కోవిదులైన మునులు గృహస్థ వృత్తుల్ని నాలుగు విధాలుగా ఏర్పరిచారు. 1. కుసూలవృత్తి = చాటెడు ధాన్యం 2. కుంభీవృత్తి = ఒక కడవెడు ధాన్యం 3. అశ్వస్తనివృత్తి = రేపటికి ఇంట్లో ఏమీలేని స్థితి
4. కాపోతివృత్తి = పావురంలాగా అప్పటికప్పుడు తినటానికి ఉంచుకోవటం. ఈ వృత్తులతో పాటు పుణ్యలోకాల్ని పొందే ధర్మతావృత్తి కూడా గృహస్థులకి చెప్పబడింది. ఇందులో షట్కర్మప్రవర్తకం, కర్మత్రయప్రవర్తకం అని మరో రెండు రకాల వృత్తులు కూడా విధించబడ్డాయి. ఈ వృత్తిల్ని ఆచరించటం వల్ల గృహస్థుడు బ్రహ్మనిష్ఠుడవుతాడు. గృహస్థధర్మం కన్నా గొప్ప ధర్మం మరొకటి లేదు. గృహస్థుడు కేవలం తన కోసమే అన్నం వండుకోకూడదు. అనవసరంగా పశువుల్ని చంపకూడదు. ప్రాణిగానీ అప్రాణి గానీ ఆయా వస్తువుల్ని సంస్కరించటం వల్ల, అలాగే వాటిని మంత్రపూర్వకంగా గ్రహించటం వల్ల అవి యజ్ఞార్హమవుతాయి.

# పద్మపురాణము

గృహస్థుడు ఎప్పుడూ పగలు నిద్రపోకూడదు. అలాగే రాత్రితొలి ఝాముచివర కూడా పడుకోకూడదు. భోజనం-తిరిగి భోజనం (పగలు-రాత్రి) చేసే మధ్యలో మరేదీ భుజించకూడదు. అసత్యం పలకకూడదు. గృహస్థుడి ఇంట్లో కనీసం ఒక్క బ్రాహ్మణుడైనా భుజించాలి. హవ్యాన్ని అందుకునే దేవతలు, కవ్యాన్ని అందుకునే పితృదేవతలు గృహస్థుడికి అతిథులుగా పూజనీయులుగా స్మృతులు చెబుతాయి. అన్ని భూతాలకీ కవ్యంలో భాగం వుంది. అందుకే గృహమేధి వండని పదార్థాలని కూడా కవ్యంగా పితృదేవతలకి సమర్పించవచ్చు. గృహస్థుడు ఎప్పుడూ విఘసాశి అనగా యజ్ఞశేషాన్ని ప్రసాదంగా (అమృతంగా) స్వీకరించేవాడుగా ఉండాలి.

**ఉత్తమ బ్రాహ్మణుడి లక్షణం :-**

* నిందకు ప్రతినింద చేయనివాడు ఉత్తమ బ్రాహ్మణుడు.
* దుర్మార్గుడి మాటని విననివాడు. వాడి పేరుని కూడా చెప్పనివాడు.
* తనకి ఏది అనుకూలమో అదే మాట్లాడేవాడు.
* ఎవరు తనని నిందిస్తున్నా సహనంగా ఉండేవాడు.
* పొగిడినా తెగిడినా ఎలాంటి ఆనందం విషాదం పొందనివాడు.
* అన్ని భూతాలకీ అభయాన్నిచ్చేవాడు.
* మనసు దెబ్బతిననివాడు - ఇంద్రియ నిగ్రహం కలిగినవాడు.
* ఎలాంటి వారికీ భయపడనివాడు.

ఈ విధమైన లక్షణాలతో ఉన్నవాడినే ఉత్తమ బ్రాహ్మణుడని అంటారు. అతన్నే దేవతలు గుర్తిస్తారు. అన్ని జ్ఞానాలూ జ్ఞానిలో లీనమైనట్టుగానే, ధర్మార్థాలనే పురుషార్థాలు ఒక అహింసలో రాణిస్తాయి. ఇంద్రియాలని అదుపులో పెట్టుకుని , బుద్ధిశాలిగా ప్రవర్తించే బ్రాహ్మణుడు సకల పాపాలనుంచీ విముక్తుడై స్వర్గాన్ని చేరుకుంటారు.

## యజ్ఞ పరిభాష

**హోమం:-**

1.హవనం = హోమం , 2. సవనం = యజ్ఞం , 3.హవ్యం చేసే పదార్థం, 4. హోత హోమం చేసేవాడు 5. స్థలి =దర్వి , 6.చమస=చతురస్రంగా ఉండేపాత్ర , 7. ఉలూఖలం = ఱోలు , 8. ప్రాగ్వంశము = పర్ణశాల

www.sanatanadharm.com అమర్‌నాథ్ అమర్

# పద్మపురాణము



9. వాజులు = హవిస్సులు 10. స్థండిలాలు =అగ్నిహోత్రం వెలిగించటానికి నేలమీద ఇసుకతో చేసిన ఏర్పాటు. (దర్భల్ని అగ్నిలో ఉంచే భూమి) 11.కుశలు = దర్భలు 12. చయము = ఇటుకలతో ఏర్పరిచిన అగ్నివేది 13. అగ్రేభుజం = ముందే ఆరగించేది 14. హోమభుజం = హోమం ఆరగించేది 15.శుభార్చిషం = ప్రదక్షిణార్చి 16. అధ్వర్యుగణం = అధ్వర్యుడి పరివారం 17. నేష్ట = ఉన్నత 18. హోతృగణం = హోతృప్రశంశ చేసే పరివారం 19. అచ్చావాకుడు = గ్రావాస్తుతు ఉద్గాతృగణము 20. ఉద్గాత ప్రస్తోత = ప్రతిహర్త, 21. బ్రహ్మ బ్రహ్మణాచ్ఛంసి, 22.అగ్నీధ్రుడు = హోత పాత్రలు, పవిత్రాలు, వేది, దీక్ష, చరువు, స్రుక్కు, స్రువం, సోమం, అవబృథం, హోమం చేసే అన్నం పక్వాన్నం, ప్రోక్షణి, దక్షిణకోసం ఇచ్చే ధనం, అధ్వర్యుడు, సామగుడు, సదస్సులు, సదనం, సదస్య, యూపం సమిధలు, ఉద్గాతృ గణం, ఉద్గాత, ప్రస్తోత, బ్రహ్మ ఇవన్నీ యజ్ఞానికి ఉపకరించే వస్తువులు వ్యక్తులు.

## దేవీ క్షేత్రతీర్థ ప్రశంశ

పూర్వం బ్రహ్మదేవుడు పుష్కర క్షేత్రంలో యాగం చేస్తుండగా ఆయనకి తన భార్య అయిన సావిత్రీదేవితో తగువు వచ్చింది. సావిత్రి రాకుండా ఆయన యాగాన్ని ప్రారంభించటంతో ఆమెకి ఆగ్రహం ముంచుకొచ్చింది. యాగశాలకి వచ్చిన సావిత్రి అక్కడికి విచ్చేసిన దేవతల్ని ఋషుల్ని అందర్నీ శపించింది. అయినా ఆమెకి ఆగ్రహం చల్లారలేదు. అప్పుడు జగన్నాథుడైన శ్రీహరి ఆమె దగ్గరకి వచ్చి ఎన్నో మంచి మాటలు చెప్పి ఆమెని సముదాయించాలని ప్రయత్నించాడు. అయినా ఆమె కోపం తగ్గలేదు. ఎందుకంటే తన సవతి అయిన గాయత్రిని పక్కనుంచుకుని బ్రహ్మదేవుడు యజ్ఞానికి ఉపక్రమించినందువల్లే ఆమెకంత ఆగ్రహం కలిగింది. సావిత్రిదేవి శక్తి సామాన్యమైనది కాదు. అందుకే ఆమెకెవరూ ఎదురు చెప్పలేక పోయారు. ఆమె దేవతల్నే కాదు దేవతల భార్యల్ని గౌరీ లక్ష్ముల్ని కూడా శపించింది. ఇక ఎలాగైనా ఆమెని శాంతింపచేయాలి లేకపోతే లోకవినాశం తప్పదని గ్రహించిన శ్రీహరి సావిత్రి ముందుకి వచ్చి రెండు చేతులూ జోడించి పరమభక్తితో ఇలా స్తుతించటం ప్రారంభించాడు.

# పద్మపురాణము

అమ్మా! సరస్వతీ! నీవు అన్ని భూతాల్లో కొలువున్నావు. అద్భుతరూపిణివైన నీవు అంతటా దర్శించతగిన దానివి. ఈ చరాచర ప్రపంచంలో నీవు లేని స్థానం లేదు. నిన్ను దర్శించాలనుకునే వారికి అన్ని స్థానాల్లో అన్ని రూపాల్లో కనపడతావు. నీ దివ్యానుగ్రహం పొందాలనుకున్నవారు 108 దివ్యతీర్థాలలో / 108 దివ్యరూపాలతో కొలువున్న నిన్ను ఈ దివ్య స్తోత్రంతో స్తుతించాలి తల్లీ అని ఆ స్తోత్రాన్నిలా పఠించాడు.

వారాణస్యాం విశాలాక్షీ నైమిషే లింగధారిణీ |
ప్రయాగే లలితాదేవీ కాముకా గంధమాదనే ||1
మానసే కుముదా నామ విశ్వకాయా తథాంబరే |
గోమంతే గోమతీ నామ మందరే కామచారిణీ || 2
మదోత్కటాచైత్రరథే జయంతీ హస్తినాపురే |
కాన్యకుబ్జే తథా గౌరీ రంభా మలయ పర్వతే ||3
ఏకామ్రకే కీర్తిమతీ విశ్వా విశ్వేశ్వరీ తథా |
కర్ణికే పురుహస్తేతి కేదారే మార్గదాయికా ||4
నంద్యాహిమవతః పృష్టే గోకర్ణే భద్రకాళికా |
స్థాణీశ్వరే భవానీ తు బిల్వకే బిల్వపత్రికా || 5
శ్రీశైలే మాధవీ దేవీ భద్రా భద్రేశ్వరీ తథా |
జయా వరాహశైలే తు కమలా కమలాలయే || 6
రుద్రకోట్యాం తు రుద్రాణీ కాళీ కాలంజరే తథా |
మహాలింగే తు కపిలా కర్కోటే మంగళేశ్వరీ ||7
శాలిగ్రామే మహాదేవీ శివలింగే జలప్రియా |
మాయాపుర్యాం కుమారీతు సంతానే లలితా తథా |8
ఉత్పలాక్షీ సహస్రాక్షే హిరణ్యాక్షే మహోత్పలా |
గయాయాం మంగళా నామ విమలా పురుషోత్తమే ||9
విపాశాయా మమోఘాక్షీ పాటలా పుణ్యవర్ధనే |
నారాయణీ సుపార్శ్వే తు త్రికూటే భద్రసుందరీ | 10
విపులే విపులా నామ కల్యాణీ మలయాచలే |
కోటవీ కోటితీర్థేతు సుగంధా మాధవీ వనే ||11

అమరానాథ్ అమర్

www.sanatanadharmam.com

# పద్మపురాణము



కుబ్జామ్రకే త్రిసంధ్యా తు గంగాద్వారే హరిప్రియా |
శివకుండే శివానందా నందినీ దేవికా తటే ||12
రుక్మిణీ ద్వారవత్యాం తు రాధా బృందావనే తథా |
దేవకీ మధురాయాంతు పాతాళే పరమేశ్వరీ ॥ 13
చిత్రకూటే తదా సీతా వింధ్యే వింధ్య నివాసినీ |
సహ్యాద్రే ఏక వీరా తు హరిశ్చంద్రే తు చంద్రికా ॥14
రమణా రామతీర్థే తు యమునాయాం మృగావతీ |
కరవీరే మహాలక్ష్మీ రమాదేవీ వినాయకే ॥ 15
ఆరోగ్యా వైద్యనాథే తు మహాకాళే మహేశ్వరీ |
అభయా పుష్ప తీర్థే తు అమృతా వింధ్య కందరే ॥ 16
మాండవ్యే మాండవీ దేవీ స్వాహా మహేశ్వరే పురే |
వేగవే తు ప్రచండాథ చండికామర కంటకే ॥17
సోమేశ్వరే వరారోహా ప్రభాసే పుష్కరావతీ ||
దేవమాతా సరస్వత్యాం పారా వారే తటే స్థితా | 18
మహాలయే మహాపద్మా పయోష్ణ్యాం పింగళేశ్వరీ |
సింహికా కృతశౌచే తు కార్తికేయే తు శంకరీ ॥ 19
ఉత్పలా వర్తకే లోలా సుభద్రా సింధు సంగమే।
ఉమా సిద్ధవనే లక్ష్మీ రనంగా భరతాశ్రమే ॥ 20
జాలంధరే విశ్వముఖీ తారా కిష్కింధ పర్వత
దేవదారు వనే పుష్టి ర్మేధా కాశ్మీర మండలే ॥ 21
భీమా దేవీ హిమాద్రౌ చ తుష్టి ర్విశ్వేశ్వరే తథా |
కపాల మోచనే శ్రద్ధా మాతా కాయావరోహణే ॥ 22
శంఖోద్ధారే ధ్వని ర్నామ ధృతిః పిండారకే తథా |
కాలా తు చంద్రభాగాయా మచ్ఛోదే సిద్ధిదాయినీ ॥ 23
వేణాయా మమృతా దేవీ బదర్యా మూర్వశీ తథా |
ఔషధీ చోత్తర కురౌ కుశద్వీపే కుశోదకా ॥ 24
మన్మథా హేమకూటే తు కుముదే సత్యవాదినీ ।
అశ్వత్థ వందనీయా తు నిధి ర్వైశ్రవణా_లయే ॥ 25

www.sanatanadharm.com

అమరానాథ్ అమర్

# పద్మపురాణము

గాయత్రీ వేదవదనే పార్వతీ శివసన్నిధౌ |
దేవలోకే తథేంద్రాణీ బ్రహ్మాస్యే తు సరస్వతీ ।। 26
సూర్యబింబే ప్రభా నామ మాతృణాం వైష్ణవీ తథా |
అరుంధతీ సతీనాం తు రామాసు చ తిలోత్తమా । 27
చిత్తే బ్రహ్మకళా నామ శక్తిః సర్వశరీరిణామ్ |
ఏత ద్భక్త్యామయా ప్రోక్తం నామా ష్టశత ముత్తమమ్ ||
అష్టోత్తరం చ తీర్థానాం శత మేతదుదాహృతమ్ |
యో జపేత్ శ్రణుయాద్వాపి సర్వపాపైః ప్రముచ్యతే ।।

**29 ఫలశ్రుతి :**

యేషు తీర్థేషు యః కృత్వా స్నానం పశ్యే న్నరోత్తమః |
సర్వపాప వినిర్ముక్తః కల్పం బ్రహ్మ పురే వసేత్ ।।
నానూ౨ ష్టక శతం యస్తు శ్రావయే దృష్మా సన్నిధౌ |
పౌర్ణమాస్యా మమాయాం వా బహుపుత్రో భవే న్నరః ।।
గోదానే శ్రాద్ధదానే వా అహ న్యహని వా పునః ।
దేవార్చన విధౌ శృణ్వ స్పరం బ్రహ్మ ధి గచ్ఛతి |
(శ్లో।।219-226,అధ్యా-1

**ఫలశ్రుతి :** - "ఈ తీర్థక్షేత్రాల ప్రశంశతో కూడిన దివ్యస్తోత్రాన్ని విన్నవాడు పఠించినవాడు సకల పాపాలనుంచీ విముక్తుడవుతాడు. అమ్మా! సావిత్రీ! ఈ పుష్కరక్షేత్రంలో స్నానం చేసి బ్రహ్మ సన్నిధిలో ఈ అష్టోత్తర శతదేవీ నామస్తోత్రాన్ని పౌర్ణమినాడు పఠించినవాడు బహుపుత్రవంతుడవుతాడు. అలాగే గోదానం చేసేడప్పుడు, శ్రాద్ధం చేసినప్పుడు, ప్రతి రోజూ దేవతార్చాన చేసే సమయంలో ఈ దివ్య స్తోత్రాన్ని పఠించినవాడు బ్రహ్మ సాయుజ్యాన్ని పొందుతాడు"

ఈవిధంగా విష్ణువుచేసిన స్తుతి విని సావిత్రీదేవి శాంతించింది. "నాయనా విష్ణూ!చాలా చక్కగా నన్ను స్తుతించావు. నీవు ధన్యుడివి. రాబోయే కృష్ణావతార సమయంలో నీవు నీ భార్యలతో ఆనందంగా ఉంటావు. నా కోపం పూర్తిగా తగ్గిపోయింది. వెళ్ళు వెళ్ళి బ్రహ్మగారు చేస్తున్న యాగాన్ని పరిసమాప్తి చేయి.

www.sanatanadharm.com



నీ మాట ప్రకారం నేను నా భర్త (బ్రహ్మ) దగ్గరుండి నీవు చెప్పినట్టే చేస్తాను" అని అన్నది. అది విని శ్రీహరి ఎంతో సంతోషించి సావిత్రిని వెంటబెట్టుకుని బ్రహ్మదగ్గరకి వెళ్ళి వారిద్దరితో యజ్ఞాన్ని పరిసమాప్తి చేయించాడు

**గాయత్రీ దేవి వరదానం:-**

బ్రహ్మయజ్ఞంలో ఆగ్రహించిన సావిత్రీదేవి సకలదేవతల్ని, వారి పత్నుల్ని శపించగా, ఆమె శాంతించిన తరువాత గాయత్రీదేవి పూర్వం సావిత్రి శపించిన వారందరికీ వరాల్ని ప్రసాదించింది. ఇంద్ర, విష్ణు, రుద్ర, బ్రహ్మ, అగ్ని, బ్రాహ్మణులందరినీ తన వరాలతో సంతృప్తి పరిచింది. బ్రాహ్మణుల్ని పిలిచి వారితో... విప్రులారా! మానవులందరూ మిమ్మల్ని సకల తీర్థాలలో సంతృప్తి పరిచినట్లైతే వారంతా వైరాజం అనే దివ్యలోకాన్ని చేరతారు. మానవులు శ్రాద్ధ కర్మలో బ్రాహ్మణుల్ని తృప్తి పరిచినట్లైతే దేవతలందరూ తృప్తిచెందుతారు. దేవతలందరూ యోగ్యులైన విప్రులద్వారా సమర్పించబడ్డ హవ్యాలని మాత్రమే భుజిస్తారు. అలాగే పితృదేవతలు కూడా మీరు సమర్పించిన కవ్యాలనే స్వీకరిస్తారు. మీరంతా ఈ విధంగా ముల్లోకాలనీ ధరించగల శక్తి సంపన్నులౌతారు.

ద్విజోత్తములారా! పరమపవిత్రమైన ఈ పుష్కరక్షేత్రంలో విశేషంగా స్నానంచేసి, వేదమాతనైన నన్ను జపిస్తే ప్రతిగ్రహాల వల్ల కలిగే దోషాలన్ని మీకు తొలగిపోతాయి.

పుష్కరేచా న్నదానేన ప్రీతాస్సుః సర్వదేవతాః |
ఏకస్మిన్ భోజితే విప్రే కోట్యాః ఫల మవాప్స్యతే ||
బ్రహ్మ హత్యాది పాపాని దుష్కృతాని కృతాని చ |
కరిష్యంతి నరాః సర్వే దత్వాయుష్మత్కరేధనం ||

(శ్లో|| 279-280,అధ్యా-17)

పవిత్రమైన పుష్కర క్షేత్రంలో అన్నదానం చేయటం వల్ల సకల దేవతలూ తృప్తి చెందుతారు. ఇక్కడ ఒక్క బ్రాహ్మణుడికి భోజనం పెడితే అది అనంతకోటి ఫలితాలనిస్తుంది.



అమరనాథ్ అమర్

# పద్మపురాణము



## గాయత్రీమంత్ర ఫలం:-

విప్రులారా! మూడు సార్లు నా గాయత్రీ మంత్రాన్ని జపిస్తే బ్రహ్మహత్యాది పాపాలన్నీ నశిస్తాయి.

మదీయేన తు జాప్యేన పూజనీయః త్రిభిః కృతై : |
బ్రహ్మా హత్యా సమం పాపం తత్క్షణా దేవ నశ్యతి ॥ 1
దశభి ర్జన్మభి ర్జాతు శతేన చ పురాకృతమ్ |
త్రియుగేన సహస్రేణ గాయత్రీ హంతి కిల్బిషమ్ ॥ 2
ఏవం జ్ఞాత్వా సదా పూతా జాప్యే తు మమ వై కృతే |
భవిష్యధ్వం న సందేహో నా 2 త్రకార్యా విచారణా ॥ 3
ప్రణవేన త్రిమాత్రేణ సార్థం జప్త్వా విశేషతః |
పూతాః సర్వే న సందేహో జప్త్వా మాం శిరసా సహ || 4
అష్టాక్షరా స్థితా చా2 హం జగద్వ్యాప్తం మయా త్విదమ్ |
మాతా హం సర్వ వేదానాం పదై స్సర్వై రలంకృతా || 5
జప్త్వా మాం భక్తితః సిద్ధిం ప్రాప్స్యంతి ద్విజసత్తమాః |
ప్రాధాన్యం మమ జాప్యేన సర్వేషాం వో భవిష్యతి ॥ 6
గాయత్రీ సార మాత్రో 2 పి వరం విప్రః నుసంయతః ।
నా_యంత్రిత శ్చతుర్వేదీ సర్వాశీ సర్వ విక్రయీ॥ 7
యస్మా ద్విప్రేషు సావిత్ర్యా శాపో దత్తః సదస్యథ |
ఆత్ర దత్తం హుతం చాం పి సర్వ మక్షయ కారకమ్ ॥ 8
దత్తో వరో మయా తేన యుష్మాకం ద్విజసత్తమాః |
అగ్నిహోత్రపరా విప్రా స్త్రికాలం హోమదాయినః ॥ 9
స్వర్గం తే తు గమిష్యంతి సైక వింశతిభిః కులైః |
ఏవం శక్రస్య విష్ణోశ్చ రుద్రస్య పావకస్య చ ॥10
బ్రహ్మణో బ్రాహ్మణానాం చ గాయత్రీ వర ముత్తమమ్ |
తస్మిన్నైవ పుష్కరే దత్వా బ్రహ్మణః పార్శ్వగా భవత్ ॥11
(శ్లో॥ 281-291,అధ్యా-17)

# పద్మపురాణము



వందసార్లు గాయత్రీమంత్రజపం చేస్తే పూర్వ జన్మల్లో చేసిన పాపాలు నశిస్తాయి. ఆరువేల సార్లు గాయత్రిని జపిస్తే సకల దోషాలూ తొలగిపోతాయి. విశేషంగా నా ఇరవైనాలుగక్షరాల గాయత్రీ మంత్రాన్ని శ్రద్ధగా జపించిన వారంతా పవిత్రులవుతారు. ఇందుకు సందేహము లేదు. నేను అష్టాక్షరిలో ఉంటాను. ఈ జగత్తంతా వ్యాపించి ఉన్నాను. నన్ను భక్తితో జపించినవాడు సిద్ధి పొందుతాడు.

నేను సకల వేదాలకీ తల్లిని, అన్ని పదాలలో అలంకరించబడినదాన్ని. నా దివ్యమంత్రం మీ అందరికీ అన్ని మంత్రాలకన్నా ముఖ్యమైనదవుతుంది. కేవలం గాయత్రీ మంత్రాన్ని జపించే బ్రాహ్మణుడు బ్రాహ్మణులందరిలోకీ శ్రేష్ఠుడవుతున్నాడు. నాలుగు వేదాలు చదివిన వాడైనా, సకల యజ్ఞాలు చేసిన వాడైనా గాయత్రీమంత్ర జపం చేయటం వల్లనే ధన్యుడవుతాడు.

విప్రోత్తములారా! సావిత్రీదేవి మిమ్మల్ని శపించినప్పటికీ నా మంత్ర జపాన్ని చేసినవారికి ఆమె శాపం ప్రభావంచూపదు. గాయత్రీ మంత్రానుష్ఠానం చేసినవారు, ఎలాంటి పూజలు, జపాలు, హోమాలు చేసినా అవన్నీ అక్షయమవుతాయి. నా దివ్యమంత్రంతో త్రికాలలో హోమంచేసే విప్రులు ఇరవైఒక్క తరాలవారితో పాటు స్వర్గలోకానికి వెళతారు.

ఈ విధంగా గాయత్రీదేవి బ్రాహ్మణులకి కూడా వరాలిచ్చి, స్వయంగా తన మంత్రజప ఫలితాల్ని వారికి వివరించి బ్రహ్మదేవుడి దగ్గరకి వెళ్ళింది. ఎంతో దయతో సావిత్రీదేవి ఇచ్చిన శాపాలన్నీ తొలగించి తమకి వరప్రదానం చేసిన గాయత్రీదేవిని శంకరుడు కృతజ్ఞతా పూర్వకంగా ఇలా స్తుతించాడు.

**శంకరకృత గాయత్రీస్తుతి:-**

నమోస్తుతే వేదమాత రష్టాక్షర విశోధితే |
గాయత్రీ దుర్గతరణీ వాణీ సప్త విధా తథా ||1
సర్వాణి స్తుతి శాస్త్రాణి గాధాశ్చ నిఖిలా స్తథా |
అక్షరాణి చ సర్వాణి లక్షణాని తథైవ చ ||2
భాష్యాది సర్వ శాస్త్రాణి యే చా న్యే నియమా స్తదా |
అక్షరాణి చ సర్వాణి త్వం తు దేవి! నమో స్తుతే ||3

www.sanatanadharm.com

అమరానాథ్ అమర్

# పద్మపురాణము

బిభ్రతీ విపులౌ బాహూ కదలీ గర్భ కోమలే ॥ 4
ఏణ శృంగం కరే గృహ్య పంకజం చ సునిర్మలమ్ ।
వసానా వసనే క్షామే రక్తే నోత్తర వాససా ॥ 5
శశి రశ్మి ప్రకాశేన హారేణోరసి రాజితా ।
దివ్య కుండల పూర్ణాభ్యాం కర్ణాభ్యాం సువిభూషితా ॥6
చంద్ర సాపత్న భూతేన ముఖేన త్వం విరాజసే ।
మకుటేనా ౧తి శుద్దేన కేశ ఖండేన శోభితా ॥ 7
భుజగాౡభోగ సదృశౌ భుజౌ తే భూషణం దివః ।
స్తనే తే రుచిరౌ దేవి వర్తులౌ సమచూచుకౌ ॥ 8
జఘనేనా 2_తిశుభ్రణ త్రివళీ భంగ దర్పితా ।౨
సుమధ్యవర్తినీ నాభి ర్గంభీరా శుభ దర్శినీ ॥9
విస్తీర్ణజఘనా దేవీ సుశ్రోణీ చ వరాననే ।
సుజాత వృత్తోరుయుగా సుజాను చరణా తథా ॥ 10
త్రైలోక్య ధారిణీ సాత్వం భువి సత్యోపయాచనా ।
భవిష్యసి మహాభాగే వరదా వరవర్ణినీ ॥11
చపుష్కరే చ కృతా యాత్రా దృష్ట్వా త్వాం సంభవిష్యతిః
జ్యేష్ఠమాసే పౌర్ణమాస్యా మగ్ర్యాం పూజాం చ లప్స్యసే ॥ 12
యే చ వా త్వత్ప్ర భావజ్ఞాః పూజయిష్యంతి మానవాః ।
న తేషాం దుర్లభం కించి త్పుత్రతో ధనతో పివా ॥ 13
కాంతరేషు నిమగ్నానా యటవ్యాం వా మహార్ణవే ।
దస్యుభి ర్వా నిరుద్ధానాం త్వం గతిః పరమానృణామ్ ॥ 14
త్వం సిద్ధిః శ్రీః ధృతిః కీర్తి ర్హీర్విద్యా సన్నతి ర్మతిః ।
సంధ్యా రాత్రిః ప్రభా నిద్రా కాలరాత్రి స్త్వ మేవ చ ॥ 15
అంబా చ కమలా మాతర్బహ్మాణీ బ్రహ్మచారిణీ ।
జననీ సర్వదేవానాం గాయత్రీ పరమాం గనా ॥16
జయా చ విజయా చైవ పుష్టి స్త్వం చ క్షమా తథా ।
సావిత్ర్య వరజా చా 2 సి సదా చేష్టా పితామహే ॥ 17

www.sanatanadharm.com

# పద్మపురాణము

నగరేషు చ పుణ్యేషు అశ్రమేషు వరాననే |
వాస స్తవ మహాదేవి! వనేషూపవనేషు చ ।।18
బ్రహ్మస్థానేషు సర్వేషు బ్రహ్మణో వామతః స్థితా |
దక్షిణేన తు సావిత్రీ మధ్యే బ్రహ్మ పితామహః ।। 19
అంతర్వేదీ చ యజ్ఞానాం ఋత్విజాం చాపి దక్షిణా |
సిద్ధిస్త్వం హి నృపాణాంచ వేలా సాగర జా మతా ।। 20
బ్రహ్మచారిణి యా దీక్షా శోభా చ పరమా మతా |
జ్యోతిషాం చ ప్రభా దేవీ లక్ష్మీ ర్నారాయణే స్థితా ।। 21
క్షమాసిద్ధి ర్మునీనాం చ సక్షత్రాణాం చ రోహిణీ |
రాజ ద్వారేషు తీర్థేషు నదీనాం సంగమేషు చ ।। 22
పూర్ణిమా పూర్ణచంద్రే చ బుద్ధి ర్నీత్యాం క్షమా ధృతిః |
ఉమా దేవీ చ నారీణాం శ్రూయసే వరవర్ణి ని ||23
ఇంద్రస్య చారుదృష్టి స్త్వం సహస్రనయనోపగా |
ఋషీణాం ధర్మబుద్ధి స్వ దేవానాం చ పరాయణా ।। 24
కర్షకాణాం చ సీతా త్వం భూతానాం ధరణీ తథా |
స్త్రీ మపైధవ్యకరీ ధనధాన్య ప్రదా సదా ।।25
వ్యాధిం మృత్యుం భయం చైవ పూజితా శమయిష్యసి || 26
(శ్లో।।310-334, అధ్యా - 17)

పరమపవిత్రమైన ఈ గాయత్రీ స్తోత్రం నిత్యం పారాయణ చేయతగింది. భక్తి శ్రద్ధలతో శంకరుడు చేసిన ఈ గాయత్రీ స్తుతిని పఠించినవారికి, విన్నవారికి అకాలమృత్యుభయం, వ్యాధిభయం తొలగిపోయి, ఆయురారోగ్య ఐశ్వర్యాలు లభిస్తాయి.

## బ్రహ్మ చేసిన యజ్ఞ వైభవం:-

సావిత్రీదేవి శ్రీహరి మాటలు విని పూర్తిగా శాంతించటంతో బ్రహ్మదేవుడు ఎంతో ఆనందంగా తన యజ్ఞాన్ని ప్రారంభించాడు. కృతయుగం ప్రారంభంలో జరిగిన ఆ యజ్ఞానికి మరీచి నుంచి దక్షప్రజాపతి వరకూ ఉన్న మహర్షులంతా విచ్చేసి బ్రహ్మకి భక్తితో నమస్కరించారు. శ్రీవిష్ణువు వెంటవచ్చిన అప్సరసలు ఆనందంతో నృత్యాలు చేసారు. గంధర్వులు వీణా,

www.sanatanadharm.com

# పద్మపురాణము

వేణు, మృదంగాది వాద్యాలతో అప్సరసల నాట్యానికి సహకరించారు. తుంబురుడు తదితర బృందాలు గీతాల్ని ఆలపించారు.
ధాత నుంచి పర్జన్యుడిదాకా వున్న పన్నెండు మంది ఆదిత్యులు దివ్యతేజస్సుతో వెలిగిపోతూ వచ్చి హోమం చేస్తున్న బ్రహ్మకి నమస్కరించారు. అదేవిధంగా మృగవ్యాధుడి నుంచి రుద్రుడిదాకా వున్న ఏకాదశ రుద్రులు ఆయజ్ఞానికి సదస్యులుగా విచ్చేశారు. అశ్వినులు అష్టవసువులు, సప్తమరుత్తులు, విశ్వదేవులు, సాధ్యులు బ్రహ్మకి వినయపూర్వకంగా నమస్కరించారు. వీరి వెనుకే తార్క్యుడు మొదలైన 'వినత' కుమారులు అంటే వైనతేయులు వచ్చి ఆ యజ్ఞాన్ని దర్శించారు. ఇక జగన్నాథుడైన నారాయణుడు సకలమహర్షులతో వచ్చి అంతగొప్ప యజ్ఞం చేయబోతున్న బ్రహ్మ దేవుణ్ణి ఇలా ఘనంగా స్తుతించాడు.

**నారాయణుడు చేసిన బ్రహ్మస్తుతి":-**

త్వయా తత మిదం సర్వం త్వయా సృష్టం జగత్పతే |
తస్మాల్లోకేశ్వర శ్చా 2 సి పద్మయోనే! || 1
నమోస్తుతే యదత్ర తే మయా కార్యం కర్తవ్యం చ తదా దిశ |
ఏవం ప్రోవాచ భగవాన్ సార్ధం దేవర్షిభిః ప్రభుః || 2
నమస్కృత్య సురేశాయ బ్రహ్మణే వ్యక్త జన్మనే |
స చ తత్రా స్థితో బ్రహ్మ తేజసా బాసయన్ దిశః || 3
శ్రీవత్స లోమ సంఛన్నో హేమసూత్రేణ రాజతా |
సురర్షి ప్రతిమః శ్రీమాన్ స్వయం భూర్భూత భావనః || 4
శుచిరోమా మహావృక్షాః సర్వతేజో మయః ప్రభుః |
యా గతిః పుణ్యశీలా నాం యా గతిః పుణ్య కర్మణామ్ || 5
యోగ సిద్ధా మహాత్మానో యం విదుర్లోక ముత్తమమ్ |
యస్యాష్ట గుణ మైశ్వర్యం యమాహు ర్దేవ సత్తమమ్ || 6
యం ప్రాప్య శాశ్వతం విప్రాః నియతా మోక్ష కాంక్షిణః |
జన్మనో మరణా చ్చైవ ముచ్యంతే యోగ భావితాః || 7
య దేత త్తప ఇత్యాహుః సర్వా శ్రమ నివాసినః |
సేవం సేవం యతాహరా దుశ్చరం తప ఆస్థితాః || 8

www.sanatanadharm.com

అమరానాథ్ అమర్

# పద్మపురాణము



యో 9 నంత ఇతి నాగేషు ప్రోచ్యతే సర్వ యోగిభిః |
సహస్రమూర్ధా రక్తాక్షః శేషాదిభి రనుత్తమైః || 9
యో యజ్ఞ ఇతి విపేంద్రై రిజ్యతే స్వర్గ లిప్సు భిః |
నానా స్థాన గతిః శ్రీమానేకః కవి రనుత్తమః || 10
యదేవం వేత్తి వేత్తారం యజ్ఞభాగ ప్రదాయినమ్ |
వృషాగ్ని సూర్య చంద్రాక్షం దేవ మాకాశ విగ్రహమ్ ।। 11
తం ప్రపద్యామహే దేవం భగవన్ శరణార్థినః |
శరణ్యం శరణం దేవం సర్వ దేవ భవోద్భవమ్ ।। 12
ఋషీణాం చైవ స్రష్టారం లోకానం చ సురేశ్వరమ్ |
ప్రియార్థం చైవ దేవానాం సర్వస్య జగతః స్థితా ।। 13
కవ్యం పిత్రూణా ముచితం సురాణాం హవ్య ముత్తమమ్ |
యేన ప్రవర్తితం సర్వం తం నతాః స్మః సురోత్తమమ్ || 14
ప్రేతాగ్నినా తు యజతా దేవేన పరిమేష్ఠినా ।
యథా సృష్టిః కృతా పూర్వం యజ్ఞ సృష్టిస్తథా పునః || 15
(శ్లో।। 26–40,అధ్యా-18)

ఆ విధంగా నారాయణుడి చేత స్తుతించబడ్డ బ్రహ్మ ఎంతో ఆనందంగా ఆయనకి తన కృతజ్ఞతలు చెప్పి యాగశాలలో ప్రవేశించాడు. సకల దేవతల సమక్షంలో యోగీంద్రులు, మహర్షులు, బ్రహ్మర్షులు విచ్చేయగా మహావైభవంగా బ్రహ్మ యాగాన్ని నిర్వహించాడు. సకలలోక వాసులూ ఆయన్ని ఘనంగా ప్రశంసించారు.

## సరస్వతీ తీర్థ మహిమ:-

భూలోకంలో ఉన్న అన్ని తీర్థాలలో సరస్వతీ తీర్థం ఉత్తమమైనదని మునీశ్వరులందరూ చెబుతారు. కురుజాంగల క్షేత్రం అనే ప్రదేశంలో ఈ తీర్థం ఉంది. కార్తీక మాస శుక్లపక్షంలో, వైశాఖమాసంలో, సూర్యచంద్రగ్రహణాల కాలంలో ఈ తీర్థంలో స్నానం చేసిన వారికి, ఇక్కడ దాన ధర్మాలు చేసిన వారికి అశ్వమేధయాగం చేసిన ఫలం లభిస్తుంది. ఏకాగ్రచిత్తంతో ఈ దివ్య కుండంలో స్నానం చేసి ఒక అందమైన సరస్వతీ చిత్రాన్ని లేదా ప్రతిమని విప్రుడికి దానం చేసినవాడు అగ్నిలోకాన్ని చేరుకుంటాడు. 21 తరాల పాటు

www.sanatanadharm.com అమరనాథ్ అమర్

# పద్మపురాణము

అక్కడే నివసించి సకల సుఖభోగాలు అనుభవిస్తాడు. కనుక ప్రయత్నించి మరీ పుష్కర క్షేత్రానికి చేరుకోవాలి.
పరమ పవిత్రమైన ఈ పుష్కరారణ్యానికి చేరుకున్న ప్రాచీన సరస్వతీ నది-స్మృతి, మతి, ప్రజ్ఞా, మేధా, బుద్ధి, దయా అనే ఆరు రకాల పేర్లతో ప్రసిద్ధి చెందింది. ఆ నాటి నుంచి ఇక్కడి సరస్వతీదేవి ప్రాచీ అన్న పేరుతో వ్యవహరించబడింది. పుష్కరారణ్యంలో వున్న సరస్వతీ జలాన్ని తీరం నుంచి చూసినా చాలు అశ్వమేధయాగ ఫలం లభిస్తుంది. ఇక ఆ నదిలో దిగి స్నానం చేసిన వారు సాక్షాత్తు బ్రహ్మదేవుడికి అనుచరులుగా మారతారు.
సరస్వతీ నదీ తీరంలో శాకాలతో (కూరలతో) నైనా సరే పితృదేవతలకి పిండప్రదానం చేసిన వారు పుణ్యలోకాల్ని చేరతారు. ఇక యథావిధిగా శ్రాద్ధం ఆచరించిన వారికి స్వర్గభాగ్యం కలగటమేకాక నరకంలో వున్న వారి పితరులు స్వర్గాన్ని చేరుకుంటారు. అదేవిధంగా సరస్వతీ నదిలోని నీళ్లలో స్నానంచేసి తిలతిదర్భలు జలంతో తర్పణాన్ని విడిస్తే పితృదేవతలు ఎంతో సంతృప్తి చెందుతారు.

సర్వేషామేవ తీర్థానాం మిదమేవా 2. ధికం స్మృతం |
ఆదితీర్థమిదం తస్మాత్తీర్థానాం భువివిశ్రుతమ్ ||1
ధర్మాల_పవర్గయోః క్రీడా నిధి భూతమపస్థితమ్ |
సరస్వత్యాపునశ్చైవ సమేతం గుణవత్తరమ్ ||2
(శ్లో|| 225-226,అధ్యా-18)

అన్ని తీర్థాలలోకీ ఉత్తమ తీర్థం సరస్వతీ తీర్థమే. అన్ని తీర్థాల కన్నా మొదటిది కూడా ఈ దివ్యతీర్థమే. ధర్మానికి మోక్షానికీ ఈ తీర్థతీరమే క్రీడా భూమి. చతుర్విధ పురుషార్థాల నిచ్చేది ఇదే. ఈ సరస్వతీ తీర్థంలో స్నానం చేసినవారు గోదాన, సువర్ణ దానాల ఫలాన్ని పొందుతారు. పుష్కర క్షేత్రంలో ఉన్న ఈ సరస్వతీ జలాన్ని త్రాగినవారు బ్రహ్మ రుద్రలోకాల్ని చేరుకుంటారు. మహాపుణ్యం చేసిన వారికి మాత్రమే సరస్వతీ నదిని సేవించే భాగ్యం కలుగుతుంది.

మునిభిః ధర్మతత్త్వజ్ఞ స్తత్రస్తత్ర నిషేవితా |
తస్మాత్సర్వత్ర సాదేవీ పవిత్రా సర్వతస్థ్సితా || 1
పుష్కరేతు విశేషేణ పూజాత్పూత తమాహిసా |

www.sanatanadharm.com

# పద్మపురాణము



ఈ సరస్వతీ నది మునిజనాలచేత సేవించబడేది కాబట్టి అన్ని నదులకన్నా ఇది పరమపావనమైనది. పుష్కర క్షేత్రంలో ఉన్న ఈ దివ్యనది పావనమైన నదులన్నిటికన్నా ఎంతో పవిత్రమైనది. ఇలాంటి ప్రాచీన సరస్వతీ తీర్థాన్ని సేవించినవాడి జన్మ ధన్యం.

## అగస్త్యుడు సముద్రాన్ని త్రాగటం

పూర్వం దేవతల చేతిలో వృత్రాసురుడు చంపబడ్డాక కొద్దికాలం అంతా ప్రశాంతంగా ఉంది. అన్ని లోకాలూ ఆనందంతో కాలం గడుపుతున్నాయి. అలాంటి సమయంలో కాలకేయులనే అసురులు తిరిగి బలాన్ని పుంజుకుని దేవతల మీద దాడిచేయటం ప్రారంభించారు. అయితే వారు పూర్వంలాగా ఉదయం కాక రాత్రి సమయాల్లో హఠాత్తుగా దాడిచేయటం ప్రారంభించారు. దేవతలు తిరిగి దాడిచేసేంతలో వారు వెళ్ళిపోయి సముద్రంలో దాక్కునేవారు. ఇలా ప్రతిరోజూ దేవతలకి ఇదొక చిత్రహింసగా మారింది.

కాలకేయుల బాధలు పడలేని దేవతలంతా గుంపుగా వెళ్ళి శ్రీహరిని శరణువేడారు. ఆయన వారి బాధల్ని గ్రహించి, దేవతలారా!ఆ కాలకేయులు అమితబలవంతులు, తెలివైనవారు. అందుకే సముద్ర గర్భాన్ని తమనివాసంగా చేసుకున్నారు. ఎందుకంటే మీరందులోకి ప్రవేశించలేరు కాబట్టి. ఆ దుష్టుల్ని సంహరించాలంటే సముద్రాన్ని ఎండింపచేయటం ఒక్కటే మార్గం. అలాచేస్తే వారు బైటికి వస్తారు. అప్పుడు మీరు సునాయాసంగా వారిని వధించవచ్చు". అని సలహా ఇచ్చాడు.

దేవతలందరూ శ్రీహరి మాటలు విని అక్కడినుంచి సరాసరి బ్రహ్మలోకానికి వెళ్ళి ఆయన్ని వెంటబెట్టుకుని అగస్త్యమహర్షి ఆశ్రమానికి చేరుకున్నారు. తన ఆశ్రమంలో కర్మానుష్ఠాన పరుడైవున్న అగస్త్య మహర్షిని దర్శించి" మహర్షీ! పూర్వం నహుషుడి బారి నుంచి అన్నిలోకాల్నీ నీవే కాపాడావు. కోపంతో సూర్యమండలం దాకా ఎదిగిన వింధ్య పర్వత గర్వాన్ని అణచిన వాడివి నీవే. ప్రస్తుతం మేమంతా కాలకేయులనే అసురుల దాడికి గురౌతున్నాం. వారు నిత్యం మమ్మల్ని వేధిస్తున్నారు. మాకిక నీవేగతి. మీరే మమ్మల్ని రక్షించాలి" అని దీనంగా ప్రార్థించారు.


అమరనాథ్ అమర్

# పద్మపురాణము



దేవతల దీనాలాపం విన్న అగస్త్యుడు "సురులారా! మీరంతా ఎందుకు వచ్చారు? నేను మీకేం చేయాలి? అని అడిగాడు. అప్పుడు దేవతలంతా ముక్త కంఠంలో 'మహర్షీ! సముద్రాన్ని మొత్తం నీవు త్రాగాలి' అని కోరారు. అలా చేస్తే కాలకేయులు బైటికి వస్తారు. మా చేతిలో చస్తారు అని ఆయనకి విన్నవించారు.

దేవతల కోరిక ననుసరించి అగస్త్యుడు సముద్ర తీరానికి వెళ్ళి తన దివ్యశక్తితో సముద్రం మొత్తాన్ని ఒక్కసారిగా త్రాగేశాడు. అది చూసి దేవతలంతా ఆశ్చర్య పోయారు. ఆ అద్భుత దృశ్యం వారికెంతో ఆనందాన్ని కలిగించింది.

మునులు, ఋషులు ఆయన మహిమని కీర్తించారు. సముద్రం పూర్తిగా నీరులేక ఎండిపోవటంతో లోపల దాక్కున్న కాలకేయులు దేవతల చేతికి చిక్కారు. వెంటనే తమ దివ్యాయుధాలతో ఆ అసురులందర్నీ తుదముట్టించారు.

దేవతల చేతిలో చావగా మిగిలిన అసురులు భూమిని చీల్చుకుని పాతాళానికి పారిపోయి తలదాచుకున్నారు. ఆ విధంగా తమకి కాలకేయుల బాధ తప్పించిన అగస్త్య మహర్షిని ముప్పై కోట్లమంది దేవతలూ ఇలా దివ్యంగా స్తుతించారు.

## దేవతలు చేసిన అగస్త్యస్తుతి:-

త్వం స్త్రాతా విధాతాచ లోకానాం లోకభావనః |
త్వత్ప్రసాదాత్ప్ర ముత్సేథ ముపగచ్ఛేత్సమం జగత్ ||
త్వత్ప్రసాదాన్మహాభాగ లోకైః ప్రాప్తం మహత్సుఖం |
త్వత్తేజసాచ నిహతాః కాలేయాభీమ విక్రమాః ||
(శ్లో|| 171-179,అధ్యా-19)

"అగస్త్యా! నీవు మా అందరికీ రక్షకుడివి. లోకవిధాతవి. లోకభానుడివి. నీ అనుగ్రహంతో జగత్తు వృద్ధి చెందుతుంది. నీ అనుగ్రహంతో ఈనాడు అన్ని లోకాలూ ఎంతో ఆనందంగా వున్నాయి. నీ తేజస్సుతో చండభయంకరులైన కాలకేయులు సంహరించబడ్డారు." అని స్తుతించి, మహర్షీ! అసుర సంహారం జరిగిపోయింది. ఇక నీవు త్రాగిన సముద్రాన్ని విడిచిపెట్టు" అని కోరారు. వారి మాటవిన్న అగస్త్యుడు "దేవతలారా! ఇంకెక్కడి సముద్రం అది నా ఉదరంలో

www.sanatanadharm.com అమరనాథ్ అమర్

# పద్మపురాణము

ఎప్పుడో జీర్ణమైపోయిందని' బదులిచ్చాడు.
అగస్త్యుడి సమాధానం విన్న దేవతలకి ఆందోళన కలిగింది. ఇప్పుడేం చేయాలి అని అందరూ చర్చించారు. చివరికి అందరూ కలిసి విష్ణువు దగ్గరకి వెళ్ళి ఆయన్ని తీసుకుని బ్రహ్మలోకానికి చేరారు. సముద్రం విషయం గురించి, అగస్త్యుడన్న మాట గురించి ఆయనకి విన్నవించారు. అంతా విన్న బ్రహ్మ సురులారా! మీరేమీ ఆందోళన పడకండి. కొంతకాలం తరువాత సముద్రం తిరిగి యథాస్థితిని పొందుతుంది. రాబోయే కాలంలో తన పూర్వీకులకి ముక్తి కలిగించటానికి భగీరథుడు గంగను భూమిపైకి తెస్తాడు. ఆ ప్రవాహంతో ఇది తిరిగి నిండుతుంది" అని చెప్పగా విని దేవతలందరూ ఆందోళన వదిలి తమ తమ లోకాలకి తిరిగి వెళ్ళారు.

## సప్తర్షి ఆశ్రమం

మహిమాన్విత తపోస్థలమైన పుష్కరారణ్యంలో సప్తర్షి ఆశ్రమం ఉంది. | అత్రి, వశిష్ఠుడు, పులస్త్యుడు, పులహుడు, క్రతువు, అంగిరసుడు, గౌతముడు, సుమతి, సుముఖుడు, విశ్వామిత్రుడు, స్థూలశిరుడు, సంవర్తుడు, ప్రతర్ధనుడు, రైత్యుడు, బృహస్పతి, చ్యవనుడు, కశ్యపుడు, భృగువు, దుర్వాసుడు, జమదగ్ని, మార్కండేయుడు, గాలవుడు, శుక్రుడు, భరధ్వాజుడు, యువక్రేతుడు, స్థూలాక్షుడు, సకలాక్షుడు, కణ్వుడు, మేధాతిథి, నారదుడు, సర్వతుడు, సర్వగంధి, చ్యవనమహర్షి, తృణాంబువు, శబలుడు, ధౌమ్యుడు, శతానందుడు, కృతవ్రణుడు, పరశురాముడు, అష్టకుడు, కృష్ణద్వైపాయనుడు మొదలైన వారంతా పుత్రులతో శిష్యులతో కలిసి పుష్కరంలో ఉన్న సప్తర్షి ఆశ్రమాన్ని చేరుకున్నారు.
పరమదయామయులైన ఈ మహర్షులందరిలో అనృశంస్యం అనగా ఆశ్రయించిన వారిని కాపాడటం, జయం, ధైర్యం, తపస్సు, సత్యం, క్షమ, ఆర్జవం, దానం, దయ, జపం అనే సద్గుణాలు ప్రతిష్ఠించబడ్డాయి. ఈ ఆశ్రమానికి చేరిన మునులందరూ పరమార్థ పరాయణులయ్యారు.
పరమపవిత్రమైన ఈ సప్తర్షి ఆశ్రమానికి నాస్తికులు, చోరులు, ఇంద్రియ నిగ్రహంలేనివారు, లోభులు, కృతఘ్నులు, దురభిమానులు వెళ్ళలేరు.
సత్యవంతులు, తేజోవంతులు, దయావంతులు, శూరులు, క్షమాగుణం

www.sanatanadharm.com

# పద్మపురాణము

కలిగినవారు, యజ్వులు, యజ్ఞశీలురు, నిష్కాములు, మమకార, అహంకార, ఉపద్రవ రహితులు మాత్రమే ఈ ఆశ్రమంలోకి ప్రవేశించగలరు.
ఈ సప్తర్షి ఆశ్రమంలో ఉన్నవారికి జరావ్యాధి బాధలుండవు. ఇక్కడున్న వారిని అరిషడ్వర్గాలు బాధించవు. ఇక్కడ వారెవరూ విషయలోలులు కాలేరు. కేవలం ధ్యానయోగపరులు మాత్రమే ఈ ఆశ్రమాన్ని దర్శించగలరు.
అలాగే ఇక్కడివారు బ్రాహ్మణాగ్రేసరులు, పుణ్యకార్యాల్ని చేసేవారు, త్రికరణ శుద్ధిగా భూత హింస చేయనివారు, నిత్యాగ్నిహోత్రులు, నిత్యం అతిధిసేవ చేసేవారు,స్వాధ్యాయ పరులు, పరస్త్రీలని తల్లిలా భావించేవారు, సుఖ దుఃఖాల్ని సమానంగా భావించేవారు, సత్పురుషులు, మహాత్ములు.

**ఋషులు చెప్పిన ధర్మం:-**

ఒకనాడు భూమండలంలో గొప్ప అనావృష్టి సంభవించింది. ఎక్కడా కొన్నేళ్ళ పాటు చెట్టున్నదే మొలవలేదు. లోకమంతా ఆకలితో పీడించబడింది. ఆకలికి తాళలేక, ఎక్కడా అన్నం దొరకక, శరీరాన్ని పోషించుకోవటం కోసం, చనిపోయిన ఒక బాలుడి శవాన్ని తీసుకెళ్ళి వండుకొని తినసాగారు మహర్షులు. ఆ రాజ్యాన్ని పాలిస్తున్న రాజు మహర్షుల్ని సేవించుకుందామని అక్కడికి వచ్చేసరికి ఆయన కళ్ళకి ఈ ఘోర దృశ్యం కనిపించింది. అది చూసి ఆయన మనసు చలించిపోయి వారితో ఇలా అన్నాడు.
"మహర్షులారా! విప్రులు దానం స్వీకరించే వృత్తి కలిగినవారు కదా! దయచేసి నేను చేసే దానాన్ని స్వీకరించండి. మంచి ఆహారధాన్యాల్ని, పశు వుల్ని రత్నాల్ని బంగారాన్ని మీకు దానం చేస్తాను. వాటిని తీసుకోండి. అంతేకాని ఆకలికి తాళలేక మీరిలా మాంసభక్షణ చేయకండి" అని ప్రార్థించాడు.
రాజు ప్రార్ధన విన్న ఋషులు ఆయనతో "మహారాజా! దానం స్వీకరించటం మహాఘోరం, పాపంకూడా.

రాజన్ప్రతి గ్రహోఘోరో మధ్వాస్వాదో విషోపమః |
తజ్ఞానతాం నః కస్మాత్వం కురుషే సంప్రలోభమ్ ||
(శ్లో||230,అధ్యా-19)

మద్యం సేవిస్తే కలిగే విషంలాంటిది. ఈ విషయం తెలిసికూడా ఎందుకు మమ్మల్ని దానం స్వీకరించమని ప్రలోభ పెడుతున్నావు. పదిమంది

www.sanatanadharm.com
అనురానాథ్ అమర్

# పద్మపురాణము



కటికవాళ్ళతో సమానం ఒక మండలాధిపతి, పదిమంది మండలాధిపతులతో సమానం ఒక ధ్వజాధిపతి.
అలాంటి పదిమంది ధ్వజాధిపతులతో సమానం ఒక వేశ్య. అలాంటి పదిమంది వేశ్యలతో సమానం ఒక రాజు. అలాంటి రాజు నుంచి దానాన్ని స్వీకరించటం మహాపాపం. మోహంతో రాజు నుంచి దానాన్ని స్వీకరించేవాడు 'తామిశ్రాది' నరకంలో బాధలనుభవిస్తాడు. కనుక మేమెవరం నీ నుంచి దానం స్వీకరించం. దయచేసి ఇక్కణ్ణుంచి వెళ్ళు. నీకు క్షేమం కలుగుగాక! వేరే ఎవరికైనా దానం చేసుకో! అని చెప్పి పంపించారు.
మహర్షులు తన దానాన్ని తిరస్కరించేసరికి ఆ రాజుకి చాలా బాధకలిగింది. ఎలాగైనా వారికి తన సంపద దానం చేయాలని నిశ్చయించుకుని తన మంత్రుల్ని పిలిచి మేడి పండ్లలో బంగారాన్ని పొదిగించి వాటిని మహర్షులున్న ఆశ్రమ ప్రాంతంలో వెదజల్లించాడు. ఆహారం కోసం వెతుకుతూ బైటికి వచ్చిన మహర్షులకి అక్కడ మేడి పళ్ళు కనిపించాయి. అయితే ఆ పళ్ళు ఉండాల్సిన దానికన్నా పెద్దవిగా కనపడటంతో అత్రిమహర్షికి అనుమానం వచ్చి వాటిని తీసుకురమ్మన్నాడు. తెరిచి చూడగా లోపల బంగారం ఉంది. ఇదంతా ఆ రాజు చేసిన పనేనని గ్రహించి వెంటనే వాటిని నేలమీద పడేశాడు.

## ధనం గురించి మహర్షుల అభిప్రాయం

1. అత్రిమహర్షి : మహర్షులారా! మనం జ్ఞానులం. ఈ మేడి పళ్ళలో పొదిగిన ధనాన్ని మనం స్వీకరించకూడదు. దీన్ని గ్రహిస్తే మన అభివృద్ధి కుంటుపడుతుంది. కనుక ఉత్తమలోకాలకి చేరాలనుకున్నవాడు ధనాన్ని గ్రహించకూడదు.

శతేన గుణితాం నిష్కం సహస్రేణ సమన్వితమ్ |
యశ్చాఽన్యతః ప్రతీచ్ఛేత్స పాపిష్ఠాం లభతే గతిం || (శ్లో।। 239,అధ్యా-19)

వందరెట్లు బంగారంతో చేయబడ్డ ఆభరణాన్ని వేయిరెట్లు అధికమైన బంగారాన్ని దురాశతో ఇతరుల నుంచి స్వీకరిస్తే వాడు పాపిష్ఠి గతిని పొందుతాడు. ఈ భూమండలంలో ఉన్న సకల ఆహార పదార్థాలు, బంగారం, పశువులు, స్త్రీలు ఒక్కరికి కూడా తృప్తిని కలిగించవు. ఇది తెలుసుకోండి" అని మహర్షులతో అన్నాడు.

www.sanatanadharm.com
అమరానాథ్ అమర్

# పద్మపురాణము



2. వశిష్ఠమహర్షి : తపస్సంచయం - ధన సంచయాలలో తపస్సంచయమే గొప్పది. అన్ని రకాల ధన రాశుల్నీ త్యాగం చేసిన వాడికి ఉపద్రవాలన్నీ నశిస్తాయి. బాగా ధనం కూడబెట్టిన వాడికి ఉపద్రవాలు తప్పకుండా కలుగుతాయి.

యథా యథా నగృష్ణతి బ్రాహ్మణో సత్పతి గ్రహమ్ |
తథా తస్యహిసంతోషాద్బ్రాహ్మం తేజో వివర్ధతే ||
(శ్లో||243,అధ్యా-19)

చెడ్డవారి నుంచి దానం గ్రహించని వాడికి సంతోషం బ్రహ్మ తేజస్సు వృద్ధి చెందుతాయి.

3. కశ్యపమహర్షి : డబ్బుని ప్రోగు చేయాలని అనుకోవటమే బ్రాహ్మనుడికి గొప్ప అనర్థం. ధనం మీద మోహం పెరిగిన విప్రుడు శ్రేయస్సు నుంచి పతితుడవుతాడు. ధనసంపదలు మోహాన్ని కలిగిస్తాయి. మోహం వల్ల నరకం ప్రాప్తిస్తుంది. కనుక శ్రేయస్సు కోరుకునేవాడు అనర్థాన్ని కలిగించే అర్థాన్ని దూరంగా ఉంచాలి.

ప్రక్షాళనాద్ధి పంకస్య దూరాత్ స్పర్శనం వరమ్ |
యొ_ర్థేన సాధ్యతే ధర్మః క్షయిష్టుస్స ప్రకీర్తితః ||

బురదని తొక్కి కాలు కడుక్కోవటం కన్నా అసలు బురదని తొక్కక పోవటమే మేలుకదా! అర్థం అనగా ధనంతో సాధించే ధర్మం నశిస్తుంది.

4. భరద్వాజ మహర్షి : వృద్ధాప్యంతో శరీరం కృశించిపోతున్నా, జుట్టు తెల్లబడుతున్నా, చర్మం ముడతలు పడుతున్నా, దంతాలు ఊడిపోతున్నా ధనం మీద ఆశమాత్రం జీర్ణించిపోదు. అది అనర్ధదాయకం.

అనంత పాదాదుష్పూరా తృష్ణా దుఃఖ శతావహా |
అధర్మ బహులా చైవ తస్మాత్తాం పరివర్జయేత్ ||
(శ్లో|| 252,అధ్యా-19)

ఆశ అనేది ఎన్నో రకాల దుఃఖాలకి కారణం. ఆశవల్ల అధర్మ చింతన కలుగుతుంది. కనుక ఆశని విడిచిపెట్టాలి.

5. గౌతమ మహర్షి : సంతృప్తి పొందేవాడు తాను అనుకున్న దానికన్నా ఎక్కువ ప్రతిఫలాన్ని పొందుతాడు. లోభి అయినవాడు ఇంద్రియ చాపల్యంతో

www.sanatanadharm.com

# పద్మపురాణము

కష్టాల పాలవుతాడు. సంతోషంతో సంతృప్తితో ఉండేవాడికి లోకమంతా సంపదలే. సంతోషంతో తృప్తిపడేవాడికి కలిగే సుఖం ధనలోభంతో తిరిగేవాడికి ఎక్కడ కలుగుతుంది.

అసంతోషః పరం దుఃఖం సంతోషః పరమం సుఖం |
సుఖార్థీ పురుషస్తస్మా త్సంతుష్టః సతతం భవేత్ ||
(శ్లో||256,అధ్యా-19)

అసంతోషం పరమదుఃఖాన్ని, సంతోషం అనేది పరమసుఖాన్ని ఇస్తుంది. కనుక సుఖాన్ని కోరుకునే వారు ఎప్పుడూ సంతోషంతో ఉండాలి.

**6. విశ్వామిత్రుడు :** కోరికల మీద ఆశ చావని వాడు ఒక కోరిక నెరవేరితే వెంటనే మరో కోరిక కోరతాడు. కోరికలనేవి అనుభవించటంతో శాంతించవు. అగ్ని హోత్రం నెయ్యితో చల్లారదు కదా! ఇంకా ప్రజ్వరిల్లుతుంది. మోహంతో, అజ్ఞానంతో కోరికలు కోరేవారు సుఖాన్ని పొందలేరు.

చతుస్సాగర పర్యంతాం యో భుంక్తే పృథివీమిమాం |
తుల్యాశ్మకాంచనో యశ్చసకృతార్థో సపార్థివః । ||
(శ్లో|| 260, అధ్యా - 19)

నాలుగు సముద్రాలు చుట్టూ వున్న సమస్త భూమండలాన్ని పాలించే రాజుకన్నా రాయిని బంగారాన్ని సమానంగా భావించే వాడే కృతార్థుడు, ధన్యుడు.

**7. జమదగ్ని మహర్షి :** దానాన్ని స్వీకరించగలిగినప్పటికీ ఆ దానాన్ని స్వీకరించని వాడే గొప్పవాడు. రాజు నుంచి ధనాన్ని ఆశించేవాడు మహర్షుల చేత పరిత్యజించ బడతాడు. దానాన్ని పరిగ్రహించటం వల్ల బ్రాహ్మణుల తేజస్సు క్షీణిస్తుంది.

ప్రతిగ్రహసమర్థానాం నివృత్తానాం ప్రతిగ్రహాత్ |
య ఏవ దదతాం లోకా స్త ఏవా ప్రతి గృహతాం || (శ్లో||264,అధ్యా - 19)

దానం స్వీకరించే సామర్థ్యం, అవసరం ఉన్నప్పటికీ ఆ దానాన్ని స్వీకరించకుండా ఎవరు ఉంటారో అలాంటి వారికి దానం చేసే వారికి లభించే పుణ్యలోకాలు లభిస్తాయి.

# పద్మపురాణము



**8. అరుంధతి :** నీళ్ళలో ఉన్న తామరతూడులో దారం ఎలా చేరి ఉంటుందో శరీరంలో ఉన్న ఆశకూడా ఆద్యంతాలు లేకుండా పెరుగుతూనే ఉంటుంది. దుర్బుద్ధి కలిగినవారు వదలలేనిది ఆశ.

యాదుస్త్యజా దుర్మతి భిర్యానజీర్యతి జీర్యతః |
యో సౌ ప్రాణాంతికో రోగ స్తాం తృష్ణాం త్యజతః సుఖం ||
(శ్లో॥ 266,అధ్యా-19)

ఎంత జీర్ణింపచేసినా తరగనిది, ప్రాణాల్ని అంతంచేసే రోగం లాంటిది ఆశ. అలాంటి ఆశని వదిలినవాడే సుఖాన్ని పొందగలడు.

ఈ విధంగా మహర్షులందరూ అర్థాన్ని (ధనాన్ని) అనర్ధదాయకంగా భావించి, బంగారాన్ని పొదిగిన మేడిపళ్ళని అక్కడే వదిలేసి ఆహారం కోసం వెతుకుతూ మరోచోటికి వెళ్ళారు.

**ఆకలితో ఉన్నవాడి స్థితి:-**

ఖడ్గం, గద, బాణం, చక్రం, తోమరం, లాంటి ఆయుధాలతో బాధించిన వేదనకన్నా మానవుడికి ఆకలి ద్వారా కలిగే బాధే ఎక్కువ. శ్వాస, కుష్ఠం, క్షయ, జ్వరం, అపస్మారం, శూలవ్యాధులతో పడేబాధ కన్నా ఆకలి బాధే సహించలేనిది. బంగారు ఆభరణాలు, మణులు, మాణిక్యాలు, కిరీట కుండలాలతో అలంకరించినా ఆకలి వేసినవాడికి సంతోషం కలగదు. భూమిలో ఉన్న నీటిని సూర్యకాంతి ఆకర్షించినట్లు శరీరంలో ఉన్న నరాలన్నీ జఠరాగ్నివేడికి శుష్కించిపోతాయి.

ఆకలితో పీడించబడేవాడు సరిగ్గా వినలేడు, వాసనచూడలేడు, స్పష్టంగా దేన్నీ కళ్ళతో కూడా చూడలేడు. ఆకలితో ఉన్నవాడు తూర్పు, పడమర, ఉత్తరం, దక్షిణం, పైన, క్రింద అన్న వేవీ గ్రహించలేడు. అలాగే మూగ, చెవిటి, కుంటి, ఉన్మాది, అమర్యాద, అనే భావాలు వాడిలో పెరిగి పోతాయి. ఆకలిబాధకి గురైన వాడు, తల్లిని, తండ్రిని, భార్యని, హితుల్ని, సోదరుల్ని విడిచిపెడతాడు. ఆకలితో ఉన్నవాడు తల్లిదండ్రుల్ని, గురువుల్ని, దైవాన్ని పూజించలేడు. ఆకలితో ఉన్నవాడికి మహర్షులు వచ్చినా గ్రహించలేడు. ఆహారంలేని స్థితి ఇంత దుర్భరంగా ఉంటుంది.

www.sanatanadharm.com

అమరానాథ్ అమర్

# పద్మపురాణము



## అన్నదాన విధి

అన్నాన్ని పెట్టేవాడు శ్రద్ధతో పెట్టాలి. అలాపెట్టిన వాడే బ్రహ్మలోకానికి చేరి, బ్రహ్మతో ఆనందిస్తాడు. బ్రాహ్మణుడికి ప్రతిరోజూ స్వచ్ఛంగా వండిన అన్నాన్నే పెట్టాలి. శ్రాద్ధ సమయంలో అన్నదాన విధి గురించి చదివినవాడు, అమావాస్యనాడు ఏకాగ్రచిత్తంతో శ్రాద్ధం పెట్టినవాడు పితృదేవతల అనుగ్రహానికి పాత్రుడవుతాడు.

దేవద్విజసమీపస్థోన్నస్యదాతా విముచ్యతే |
దానేన సంయుతా విప్రాః సుఖినో ధర్మ భాగినః ||
(శ్లో|| 288,అధ్యా-19)

దేవతలు, (ఆలయాలు) ద్విజులు సమీపంలో అన్నదానం చేసినవారు ముక్తిని పొందుతారు. మేలుకొని ఉన్నా ప్రమత్తుడై ఉన్నా, సందర్భవశాన వచ్చి విన్నా భక్తిలేని వాడైనా అన్నదానం గురించి వింటే చాలు. పాపాల నుంచి విముక్తి పొందుతాడు. అన్నదానం చేసే విప్రులకి సుఖసంపదలు కలుగుతాయి.

## వృక్షాలు - అవి ఇచ్చే ఫలితాలు

మానవుల జీవితానికి రక్షణ పోషణ ఇచ్చేవి వృక్షాలు. ఇవి ఎన్నో రకాలు. వీటిలో ఒక్కో వృక్షం నాటితే ఒక్కోరకమైన ఫలితం వస్తుంది.

1. పాలచెట్టు :- ఆయుర్దాయాన్ని పెంపొందిస్తుంది.
2. నేరేడు చెట్టు :- ఆడపిల్ల సంతానాన్ని ప్రసాదిస్తుంది.
3. దానిమ్మ చెట్టు:- ఉత్తమమైన, అనుకూలవతి అయిన భార్యనిస్తుంది.
4. రావిచెట్టు :- సకలరోగాల్ని ప్రసాదిస్తుంది.
5. మోదుగ చెట్టు :- సంపదల్ని ప్రసాదిస్తుంది.
6. ఊడుగచెట్టు : వంశాన్ని వృద్ధి చేస్తుంది.
7. చంద్ర వృక్షం:- వ్యాధుల్ని నిర్మూలిస్తుంది.
8. వేపచెట్టు :- సూర్యుడికి ప్రీతికరం, ఆరోగ్య ప్రదం.
9. మారేడు:- పరమేశ్వరానుగ్రహాన్ని కలిగిస్తుంది.
10. పాటలీవృక్షం:- పార్వతీదేవికి ప్రీతికరమైనది.
11. మొల్ల వృక్షం:- గంధర్వులతో సమాగమం.

www.sanatanadharm.com

అమరానాథ్ అమర్

# పద్మపురాణము



12. మంజుల వృక్షం:- శత్రువుల్ని, దొంగల్ని కూలుస్తుంది.
13. చందన వృక్షం :- ఐశ్వర్య ప్రదం, పుణ్యప్రదం.
14. సంపెంగ:- సౌభాగ్యాన్ని పెంపొందిస్తుంది.
15. కరీర (వెదురు)వృక్షం:- పరస్త్రీల సమాగమాన్నిస్తుంది.
16. తాటిచెట్టు :- సంతానాన్ని నశింపచేస్తుంది.
17. పొగడ చెట్టు :- కులవర్ధకంగా ఉపయోగపడుతుంది.
18. కొబ్బరిచెట్టు :- బహుభార్యత్వాన్ని కలిగిస్తుంది.
19. ద్రాక్షచెట్టు :- సర్వాంగసుందరి అయిన భార్య లభిస్తుంది.
20. రేగు చెట్టు :- రతి సుఖాన్ని కలిగిస్తుంది.
21. కేతకి (వెలుగలిచెట్టు) :- శత్రువుల్ని నశింపచేస్తుంది.

ఈ విధంగా లోకంలో ఎన్నో వృక్షాలున్నాయి. వీటిలో ఏ చెట్టుని నాటినా అది ఎంతో పుణ్యఫలాన్ని ఇస్తుంది కనుక చెట్లు నాటి అందరూ పర్యావరణానికి మేలుచేయాలి.

**సౌభాగ్య శయన వ్రతం:-**

భూర్భువస్స్వరాది లోకాల్లో, సర్వభూతాల్లో ఉన్న సౌభాగ్యమంతా శ్రీమహావిష్ణువు వృక్షః స్థలంలో కొలువైవుంది. ఒకనాడు బ్రహ్మకి విష్ణువుకి తగువు వచ్చింది. దాని కారణంగా వారి మధ్య భయంకరమైన అగ్నిజ్వాల పైకి లేచింది. ఆ జ్వాల తాకిడికి శ్రీహరి వక్షః స్థలం మీద కొలువైన సౌభాగ్యం కరిగి క్రిందకి జారసాగింది. అప్పుడు దక్షప్రజాపతి జలరూపంగా స్రవిస్తున్న ఆ సౌభాగ్యాన్ని పట్టుకుని త్రాగగా, ఆయన బలం తేజస్సు పెరిగిపోయాయి. అలా ఆయన సౌభాగ్యాన్ని సేవిస్తున్నప్పుడు కొని చుక్కలు భూలోకంలో పడి అవి ఎనిమిది భాగాలుగా రూపొందాయి.

భూమిమీద పడ్డ సౌభాగ్యపు బిందువులు 1. చెఱకు 2. నిష్పావాలు 3. శాలిధాన్యం 4. పెరుగు 5. వెన్న 6. ఆవుపాలు 7. కుసుంభ పుష్పం 8. ఉప్పుగా మారిపోయాయి. వీటికే సౌభాగ్యాష్టకం అని పేరు.

పరమపవిత్రమైన ఈ సౌభాగ్యాన్ని సేవించినందువల్లే దక్షప్రజాపతికి సతీదేవి జన్మించింది. లోకాలన్నిటిలో అత్యంత లావణ్యం, సౌందర్యం కలిగినదవటం వల్ల దక్షుడు తన కూతురుకి లలితా అని పేరు పెట్టాడు. త్రిలోక సుందరి

www.sanatanadharm.com
అమరావాద్ అమర్

# పద్మపురాణము



అయిన ఆ దేవిని పినాకపాణి అయిన పరమేశ్వరుడు వివాహం చేసుకున్నాడు. సకల సౌభాగ్య స్వరూపిణి అయిన ఆ లలితా(సతీ)దేవిని ఆరాధించినవారికి సకల సౌభాగ్యాలూ కలుగుతాయి.

**వ్రత విధానం :** వసంతఋతువు ప్రారంభం కాగానే శుక్లపక్ష తృతీయా (తదియ) నాడు ఉదయాన్నే నువ్వులతో స్నానం చేయాలి (నువ్వులు నీళ్ళలో వేసుకుని). ఎందుకంటే ఈ శుభదినాన్నే పరమేశ్వరుడు దేవిని వివాహం చేసుకున్నాడు కనుక. ఆ తదియనాడు స్నానానంతరం శుచిగా వస్త్రాలు ధరించి, పూజామందిరంలో పార్వతీ పరమేశ్వరుల్ని ప్రతిష్ఠించి ధూపదీపనైవేద్యాది ఉపచారాలు సమర్పిస్తూ వారిని భక్తితో పూజించాలి. అదేవిధంగా పూజానంతరం ఆ ప్రతిమల్ని పంచగవ్యాలతో గంగాజలంతో అభిషేకించాలి. ఈ విధంగా లలితాచంద్ర శేఖరుల్ని పూజించిన తరువాత ఇద్దరు బ్రాహ్మణ దంపతుల్ని పిలిచి వారిని శ్రద్ధగా పూజించి వారికి దక్షిణ వస్త్ర తాంబూలాలతో పాటు తాము పూజించిన ప్రతిమల్ని లలితాదేవి ప్రీత్యర్థం దానం చేయాలి. ఈ విధంగా ప్రతినెలా తదియనాడు ఇదేవిధంగా వ్రతాన్ని ఆచరించాలి. ఒక సంవత్సరం పాటు ప్రతినెలా క్రమం తప్పకుండా ఈవ్రతాన్ని చేస్తే సకల సౌభాగ్యాలూ కలుగుతాయి.

ఈ వ్రతంలో భాగంగా చైత్రమాసంలో తదియనాడు వ్రతం చేసేడప్పుడు ఆవు కొమ్ములో నీటిని, వైశాఖమాసంలో ఆవుపేడని, జ్యేష్ఠంలో మందారపువ్వుని, ఆషాఢంలో-మారేడాకుని, శ్రావణంలో-పెరుగుని, భాద్రపదంలో దర్భోదకాన్ని, ఆశ్వయుజంలో-ఆవుపాలని, కార్తీకంలో-గేదెనెయ్యిని, మార్గశిరంలో-గోమూత్రాన్ని, పుష్యమాసంలో - ఆవునేతిని, మాఘమాసంలో - నల్లనువ్వుల్ని, / ఫాల్గుణ మాసంలో పంచగవ్యాలని ప్రాశనం చేయాలి. అదేవిధంగా చైత్రమాసం నుంచి ఫాల్గుణ మాసం దాకా వరుసగా 1. లలితా 2. విజయా 3. భద్రా 4. భవానీ 5. కుముదా 6. శివా 7. వాసుదేవీ 8. గౌరీ 9. మంగళా 10. కమలా 11. సతీ 12. ఉమా అనే పేర్లతో దేవిని పూజించాలి.

పన్నెండో నెలలో అనగా ఫాల్గుణ మాసంలో తదియనాటి పూజతోపాటు ద్వాదశినాడు శ్రీహరి లక్ష్మీదేవిల్ని ఘనంగా పూజించాలి. అలాగే పూర్ణిమనాడు బ్రహ్మ - సరస్వతుల్ని కూడా భక్తితో అర్చించాలి. ఈవిధంగా పన్నెండో నెలలో

www.sanatanadharm.com అనుమాన్ అమర్

# పద్మపురాణము



పూజలు ముగించాక చివరగా సౌభాగ్యాష్టక పుష్పాలుగా ప్రసిద్ధి చెందిన 1.మల్లి 2. అశోకం 3. కమలం 4. కదంబం 5. ఉత్పలం 6. చంపకం 7. కుబ్జం 8. కరవీరం (గన్నేరు) అనే వాటిని ఐశ్వర్యాన్ని కోరేవారు దానం చేయాలి. వీటితోపాటు, వాడని తామరపువ్వు, సింధువారం (వావిలి పువ్వు) జపా (మందారపువ్వు) మాలతీ పుష్పం ప్రతినెలా స్త్రీలకి దానం చేయవచ్చు.
ఈవిధంగా శ్రద్ధా భక్తులతో ప్రతిమాసం ఈ సౌభాగ్య శయనవ్రతాన్ని ఆచరించి యథాశక్తి స్త్రీలని కన్యల్ని పూజించి ఉపవాస దీక్షవహించి ఒక అందమైన శయ్యని చివరినెలలో యోగ్యుడైన విప్రుడికి దానం చేయాలి.
ఈ శయ్యతో పాటు ఉమామహేశ్వరుల ప్రతిమల్ని కూడా దక్షిణ తాంబూలాలతో సహా ఆ విప్రుడికే సమర్పించాలి. తరువాత యథాశక్తి అందరికీ అన్న సంతర్పణ చేయాలి.

ఏవంకరోతి యః సమ్యక్ సౌభాగ్యశయన వ్రతమ్ |
సర్వాన్కామానవాప్నోతి పదం వా నిత్యమశ్నుతే || 1
ఫలస్యైకస్య చ త్యా గమేతత్కుర్వస్సమాచరేత్ |
యఃకీర్తి మవాప్నోతి ప్రతిమాసం నరాధిప || 2
యస్తు ద్వాదశ వర్షాణి సౌభాగ్యశయన వ్రతమ్ |
కరోతి సప్తచాష్టావా బ్రహ్మలోకే మహీయతే ||3
(శ్లో||52-54,అధ్యా-29)

ధనానికి లోభించకుండా ఎవరైతే ఈ సౌభాగ్య శయన వ్రతాన్ని ఆచరిస్తారో వారు సర్వాభీష్టాలనీ పొందగలరు. శాశ్వతపుణ్యలోక ప్రాప్తి వారికి కలుగుతుంది. ఈ వ్రతాన్ని ఆచరించినవారు ఏదైనా ఒక పండుని త్యాగం చేస్తే మంచిది (అనగా త్యాగంచేసిన పండుని జీవితాంతం తినకూడదు).
ఈ వ్రతాన్ని ఆచరించిన వారికి అఖండమైన కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. అలాగే వరుసగా పన్నెండు సంవత్సరాలు లేదా ఎనిమిది సంవత్సరాలు ఈ వ్రతాన్ని ఎవడు ఆచరిస్తాడో వాడు బ్రహ్మలోకంలో కూడా పూజించబడతాడు. అక్కడ పదివేల కల్పాలు నివసించి ఆ తరువాత విష్ణులోకాన్ని ఆపై శివలోకాన్ని చేరుకుంటాడు. పరమాద్భుతమైన ఈ దివ్యవ్రతాన్ని పూర్వం మన్మథుడు,

# పద్మపురాణము

వాయుదేవుడు, నందీశ్వరుడు ఆచరించారు. ఈ సౌభాగ్య శయన వ్రతవిధానం గురించి విన్నవారికి, చేసిన వారికి స్వర్గలోకంలో స్థిరనివాసం ఏర్పడుతుంది. శ్రీ ఉమా మహేశ్వరుల సంపూర్ణ కటాక్షం వారికి కలుగుతుంది.

**నాగ తీర్థం:-**

అనంతోవాసుకిశ్చైవ తక్షకశ్చ మహాబలః |
కర్కోటకశ్చ నాగేంద్రః పద్మశ్చాన్యః సరీసృపః ||1
మహాపద్మస్తథా శంఖః కులిక శ్చాపరాజితః |
ఏతే కశ్యపదాయాదా ఏతైరాపూరితం జగత్ ||2
(శ్లో|| 13-14,అధ్యా-31)

పూర్వం కశ్యపుడి దాయాదులైన అనంతుడు, వాసుకి, తక్షకుడు, కర్కోటకుడు, నాగేంద్రుడు, పద్మడు, మహాపద్మడు, శంఖుడు, అపరాజితుడు లాంటి సర్పరాజులతో జగత్తంతా నిండివుంది. వీరందరూ కుటిల స్వభావులు, భయంకరమైన కర్మల్ని ఆచరించేవారు. అమాయకులైన మానవుల్ని కరిచి వారిని క్షణాల్లో బూడిద చేయగల సమర్థులు. నిలువెల్లా విషంతో నిండిన క్రూరులు. వీరివల్ల మానవజాతి మొత్తం నశించిపోయే ప్రమాదం ఏర్పడింది. అప్పుడు మానవులందరూ సామూహికంగా వెళ్ళి బ్రహ్మదేవుడితో నాగుల వల్ల తాము పొందే బాధల్ని మొరపెట్టుకున్నారు". "పితామహా! పరమేశ్వరా! విధాతా! నాగేంద్రులవల్ల నీవు సృష్టించిన జీవులన్నిటికీ మాతో సహజీవన గండం ఏర్పడింది. వారి విషాన్ని తట్టుకోలేక అందరూ మాడిమసైపోతున్నారు. "దయచేసి మమ్మల్ని కాపాడు" అని దీనంగా ప్రార్థించారు. బ్రహ్మ వారిని సముదాయించి మీరు ధైర్యంగా వెళ్ళండి. నాగుల్ని పిలిచి నేను మందలిస్తాను అనిచెప్పి పంపాడు బ్రహ్మ. అందరూ ధైర్యం తెచ్చుకుని తమతమ స్థానాలకి బయలుదేరారు.

ఒకనాడు బ్రహ్మదేవుడు నాగుల్ని పిలిచి "నాగరాజులారా! మీరంతా మీ క్రూరచర్యలతో మానవుల్ని కాటువేసి అకారణంగా వారిని చంపుతున్నారు. ఈ పాప ఫలితంగా రాబోయే కాలంలో మహదారుణంగా మీరంతా జనమేజయుడు చేసే యాగంలో పడి సర్వనాశనమౌతారు.

# పద్మపురాణము

ఇది మీకు తప్పదు  అని శపించాడు.
బ్రహ్మ శాపం విని నాగులందరూ వణికిపోయారు. వెంటనే ఆయన పాదాల మీదపడి "ప్రభూ! మాది కుటిలజాతి. సహజంగానే మేము తీవ్రస్వభావులం. ఈ గుణాలన్నీ మాకు పుట్టుకతోనే వచ్చాయి. ఏం చేయగలం? మమల్ని కూడా సృష్టించింది నీవే కదా! ఇప్పుడు మమ్మల్ని ఇలా శపించటం భావ్యమా"అని అడిగారు. వారి మాటలు వినగానే బ్రహ్మకి ఆగ్రహం ముంచుకొచ్చింది. ఏమిటీ? నన్నే మీరు ప్రశ్నిస్తున్నారా! మిమ్మల్ని సృష్టించాను గానీ అకారణంగా అందర్నీ హింసించమని చెప్పానా? అని కోపంగా వారితో అన్నాడు.
నాగులంతా ఒక నిర్ణయానికి వచ్చి బ్రహ్మతో "ప్రభూ! మనుషులకీ మాకు మధ్య ఒక సరిహద్దుని, సమయాన్ని ఏర్పాటు చేయి. మేము దాన్ని తుచ తప్పకుండా ఆచరిస్తాం" అని అడిగారు. దయచేసి జనమేజయుడి యాగం బారినుంచి మమ్మల్ని రక్షించు" అని ప్రార్థించారు

దేవతలారా! జరత్కారుడనే బ్రహ్మవేత్త భూలోకంలో ఒకడున్నాడు. అతడికి మీ నాగకన్య అయిన జరత్కారునిచ్చి వివాహం చేయండి. ఆ దంపతులకి ఒక కుమారుడు జన్మిస్తాడు. అస్తీకుడనే పేరుగల అతడే మిమ్మల్నందరినీ రక్షిస్తాడు. ఆవిధంగా మీకు మానవులతో ఒక సమయం ఏర్పడుతుంది.
నాగులారా! నా మాటలు శ్రద్ధగా వినండి. సుతలం, వితలం, పాతాళం అనే మూడులోకాల్నీ మీకు నివాస గృహాలుగా ఇస్తున్నాను. మీరంతా భూలోకంలో సంచరించకండి. అక్కడికి వెళ్ళండి. ఆ లోకాలు మీకు చాలా సౌకర్యవంతంగా, సుఖవంతంగా ఉంటాయి. రాబోయే కాలంలో జనమేజయుడి యాగంలో మీలో క్రూరులు, పొగరుబోతులైన వారే నశిస్తారు. మీరంతా కాలం తీరిన జంతువుల్ని మీకు హాని చేసిన మానవుల్ని మాత్రమే కాటేయండి. గారుడ మంత్రాలతో, తంత్రాలతో, ఔషధాలతో మిమ్మల్ని బంధించాలని చూసే మానవుల నుంచి మీరు దూరంగా ఉండండి" అని అనగానే నాగులంతా మరో మాట మాట్లాడకుండా బ్రహ్మదేవుడికి నమస్కరించి ఆయన చెప్పినట్టుగానే భూమిలోపలున్న లోకాలకి తరలిపోయారు. అక్కడ అందరూ హాయిగా కాలం గడపసాగారు.

www.sanatanadharmm.com
అమరనాథ్ అమర్

# పద్మపురాణము



అలా కొంతకాలం గడిచాక నాగులందరూ ఇలా ఆలోచించారు. "పూర్వం మనందరం బ్రహ్మలోకానికి వెళ్ళినప్పుడు రాబోయే కాలంలో జనమేజయుడు చేసే సర్పయాగం ద్వారా మనకి ముప్పు తప్పదని బ్రహ్మ దేవుడు శపించాడు కదా! ఎందుకిలా చేసాడు. ఆయన శాపమిచ్చి చాలా కాలం గడిచిపోయింది. మనకి సర్పయాగం ద్వారా ఎప్పుడు ముప్పు కలుగుతుందో తెలీదు. ప్రస్తుతం బ్రహ్మదేవుడు భూలోకంలో ఉన్న పుష్కరక్షేత్రంలో గొప్ప యాగం చేస్తున్నాడట. మనందరం వెళ్ళి ఆయన్ని శరణువేడుకుందాం. మన ప్రాణాలు పోకుండా కాపాడుకుందాం" అని భావించి అందరూ అక్కడికి బయలుదేరారు.

పాతాళం నుంచి బయలుదేరిన నాగులందరూ పుష్కరారణ్యంలో ఉన్న యజ్ఞ పర్వతం దగ్గరకి వచ్చి ఆకొండవాలున నిలబడ్డారు. అలసిపోయి అలా నుంచున్న నాగులమీద ఆ కొండపైనుంచి చల్లనిజలధార కురిసింది. అలా కురిసిన ధార అక్కడే ఒక తీర్థంగా రూపుదిద్దుకుంది. దానినే నాగతీర్థమని, నాగకుండమని, నాగనది అని అంటారు. ఈ నాగతీర్థం పరమపవిత్రమైనది. సర్పవిషాన్ని సైతం పోగొడుతుంది.

పంచమీ సాతిధిర్ధన్యా సర్వపాపహరాశుభా |
యతో స్యామేవ సుతిథే నాగానాం కార్యముధృతం ||
(శ్లో||57 అధ్యా 31)

శ్రావణ పంచమినాడు ఆ నాగతీర్థంలో స్నానంచేస్తే చాలా మంచిది. అలా చేసినవాడి వంశంలో ఎవర్నీ నాగులు కాటేయవు. ఆ నాగతీర్థం దగ్గర పితృదేవతలకి శ్రాద్ధం పెట్టిన వాడికి బ్రహ్మలోక నివాసం కలుగుతుంది" పంచమితిథి నాగులకి అత్యంత ప్రీతిపాత్రమైన తిథి. ఆ రోజు నాగపూజని ప్రతిఒక్కరూ ఆచరించాలి. పంచమినాడు ఉప్పు కారం తినకుండా పాలతో పాములకి స్నానం చేయిస్తే అవి చేయించిన వారికి మిత్రులుగా మారిపోతాయి. ఆ విధంగా నాగులందరూ బ్రహ్మచేస్తున్న యాగం దగ్గరకి వచ్చి ఆయన్ని || శరణువేడగా బ్రహ్మవారితో "నాగులారా! నా శాపానికి తిరుగులేదు. మీరేమీ భయపడకండి. మీలో అందరికీ ముప్పురాదు. దుర్మార్గులైన కొంతమందికీ మృత్యువు సంభవిస్తుంది. నేను చెప్పినట్టు జరత్కారు కుమారుడు వచ్చి సర్పయాగాన్ని ఆపి మీ జాతిని రక్షిస్తాడు ఇక వెళ్ళి రండి" అని వారిని

www.sanatanadharm.com
అనువాద: అమర్



సాగనంపాడు.

**శివదూతీ చరిత్ర :-**

పూర్వం 'శివా' అనే స్త్రీ తపస్సు చేయటానికి నీలగిరి పర్వతాలమీదకి వెళ్ళింది. ఆమె రుద్రుడి జడలనుంచి పుట్టిన ఒకశక్తి. ఆ శక్తి చిరకాలం తపస్సుచేసి తన తపోశక్తి ద్వారా లోకాలన్నిటినీ మింగేస్తానని శపథం పట్టింది. ఇలా 'సంకల్పించిన ఆ 'శివా' పంచాగ్నుల మధ్య నిలబడి కఠోరంగా తపస్సు చేయటం ప్రారంభించింది. ఈమె ఇలా తపస్సుచేస్తున్న సమయంలో 'రురువు' అనే ఒక అసురుడు దేవతలపై దాడి చేశాడు రురుడు బ్రహ్మదేవుడివల్ల ఎన్నో వరాలు పొందాడు. మహాతేజస్వి బలవంతుడైన ఆ 'రురువు' సర్వదేవభయంకరుడా కోట్లాదిమంది దేవతలచేత సేవించబడుతూ విరాజిల్లుతున్నాడు.

ఒకనాడు 'రురువు' తన సైన్యాన్నంతా తీసుకుని స్వర్గలోకం మీదకి దండయాత్రకి బయలుదేరాడు. కోట్లాది దానవసైన్యం మూకుమ్మడిగా స్వర్గం మీదకి ఉరికింది. దేవదానవుల మధ్య యుద్ధం ప్రారంభమైంది. మహాబలవంతులైన అసురుల ధాటికి దేవతలు ఎదురు నిలవలేకపోయారు. అదే అదనుగా రురువు సైన్యం దేవతల్ని తరిమికొట్టి వారి లోకాలన్నిటినీ ఆక్రమించాయి.

ఆ విధంగా దానవులచేతిలో పరాజితులై ప్రాణాలరచేతిలో పెట్టుకుని పారిపోయిన దేవతలు సరాసరి నీలగిరి పర్వతం మీదకి చేరుకున్నారు. అక్కడ దీక్షగా తపస్సు చేసుకుంటున్న 'శివాశక్తి' దేవతల్ని చూసి సురులారా! ఎందుకు మీరిలా భయంతో వణుకుతున్నారు. ఎందుకలా పారిపోతున్నారు? అని ప్రశ్నించింది. అప్పుడు దేవతలంతా అమ్మా! శాంభవీ! భీమపరాక్రముడైన 'రురువు' మమ్మల్నందర్నీ ఈ స్థితికి తీసుకువచ్చాడు. వాడి ధాటికి తట్టుకోలేక మేమిలా పరుగెత్తుకొచ్చాం. తల్లీ! నీవే మమ్మల్ని కాపాడాలి" అని శరణు వేడుకున్నారు.

దేవతల దీనాలాపాలు వినగానే ఆ శాంకరి ఒక్కసారిగా పెద్దగా నవ్వింది. అలా ఆ దేవి నవ్వుతుండగా ఆమె నోటినుంచి ఎందరో అందమైన స్త్రీలు పుంఖానుపుంఖాలుగా ఆవిర్భవించారు. వారంతా పాశం, అంకుశం,

www.sanatanadharm.com

# పద్మపురాణము



శూలం లాంటి దివ్యాయుధాల్ని ధరించారు. వారంతా జయజయ ధ్వానాలు చేస్తూ, //అట్టహాసాలు చేస్తూ, కొందరు తెల్లనిచీరలతో మరికొందరు వివిధ రకాల రూపాలతో దేవిముందునుల్చున్నారు. వారందర్నీ చూపి దేవతలారా! మీరేం భయపడకండి. వీరంతా నాశక్తి సైన్యం. వీరికి యుద్ధంలో తిరుగులేదు. ఎలాంటివారినైనా అవలీలగా సంహరించగల వీరిణులు వీరు" అని చెప్పింది. దేవి మాటలు విన్న దేవతలకి ధైర్యం వచ్చింది.

అంతలో దేవతల్ని తరుముతూ 'రురువు' అతడి సైన్యం అక్కడకి వచ్చారు. ఒక్కసారిగా కోట్లకొద్దీ వున్న ఆ శక్తి సైన్యం చూసి ఆశ్చర్యపోయారు. వారలా ఆశ్చర్యంలో ఉండగానే శక్తి సైన్యం వారిమీదకి విరుచుకు పడింది. దొరికినవారిని దొరికినట్టు పట్టుకుని దారుణంగా వధించసాగింది. దేవీ సైన్యం పరాక్రమాన్ని దానవులు తట్టుకోలేకపోయారు. కొద్ది సేపట్లోనే 'రురువు' తప్ప అతడి సైన్యమంతా నశించి పోయారు. తన సైన్యమంతా కుప్పకూలటం చూసి రురువు తామసీవిద్యని దేవతలమీద ప్రయోగించాడు. దానితో అంతా అంధకారబంధురమయ్యింది. అది గమనించిన దేవి తన దివ్యాయుధంతో రురువుని దండించింది. ఆ దెబ్బకి రురువు ప్రయోగించిన తామసీ విద్య తొలగిపోయింది.

దేవి ముందు తన ఆటలు సాగవని గ్రహించాడు రురువు. వెంటనే యుద్ధ రంగం నుండి పారిపోయి పాతాళానికి చేరాడు. దేవి కూడా అతడికన్నా ముందే పాతాళానికి చేరుకుని అక్కడికొచ్చిన రురువు తలపై బాది అతడి చర్మాన్ని చీల్చి పాతాళం నుంచి పైకి వచ్చి పుష్కర పర్వతం మీద నిలిచింది. ఆ విధంగా రురువుని సంహరించిన దేవి ప్రశాంతంగా తిరిగి తన తపస్సు చేసుకోవటానికి ప్రయాణమయ్యింది. దేవతలంతా దేవిచేసిన మహోపకారానికి ఎంతో సంతోషించి ఆమెని పరిపరివిధాలుగా స్తుతించారు. తన జటాజూటం నుంచి ఆవిర్భవించిన శివశక్తి శివదతి ఇంతటి ఘనకార్యం చేసిందని తెలుసుకున్న పరమేశ్వరుడు అక్కడకి వచ్చి ఎంతో దివ్యంగా శివదూతని ఇలా స్తుతించాడు.



అమరానాథ్ అమర్

# పద్మపురాణము

## శివుడు చేసిన శివదూతీ స్తుతి :-

జయస్వ దేవి చాముండే జయ భూతాపహారిణి |
జయ సర్వగతే దేవి కాలరాత్రి నమోస్తు తే || 1
విశ్వమూర్తి యుతే శుద్ధే విరూపాక్షి త్రిలోచనే |
భీమరూపే శివే విద్యే మహామాయే మహోదరే ||2
మనోజయే మనోదుర్గే భీమాక్షి క్షుభితక్షయే |
మహామారి విచిత్రాంగి గీతనృత్యప్రియే శుభే || 3
వికరాలి మహాకాలి కాలి కే పాపహారిణి |
పాశహస్తే దండహస్తే భీమహస్తే భయానకే ||4
చాముండే జ్వలమానాస్యే తీక్ష దంష్ట్ర మహాబలే |
శివయాన ప్రియే దేవి ప్రేతాసనగతే శివే || 5
భీమాక్షి భీషణే దేవి సర్వభూతభయంకరి |
కరాలి వికరాలే చ మహాకాలి కరాలిని || 6
కాలికరాల విక్రాంతే కాలరాత్రి నమోస్తు తే |
సర్వ శస్త్రభృతే దేవి నమో దేవనమస్కృతే||7
ఏవం స్తుతా శివధూతీ రుద్రేణ పరమేష్టినా |
తుతోష పరమా దేవీ వాక్యం చైవ మువాచ హ ||8
వరం వృణీష్వ దేవేశ యత్తే మనసి వర్తతే |
**రుద్ర ఉవాచః** స్తోత్రేణానేన యా దేవి స్తోష్యంతి త్వాం వరాననే || 9
తేషాం త్వం వరదా దేవి భవ సర్వగతా సతీ |
ఇమం పర్వతమారుహ్య యః పూజయతి భక్తితః || 10
సపుత్ర పౌత్రపశుమాన్సమృద్ధిముపగచ్ఛతు |
యశ్చైవం శృణుయాద్భక్త్యా స్తవం దేవి సముద్భవ మే || 11
సర్వపాప వినిర్ముక్తః వరం నిర్వాణమృచ్ఛతు |
భ్రష్ట రాజ్యో యథా రాజా నవమ్యాం నియతః శుచిః || 12
అష్టమ్యాం చ చతుర్థశ్యాం సోపవాసో నరోత్తమ
సంవత్సరేణ లభతాం రాజ్యం నిష్కంటకం పునః || 13

# పద్మపురాణము

ఏషా జ్ఞానాన్వితా శక్తిః శివదూతీతి చోచ్యతే |
య ఏవం శృణుయాన్నిత్యం భక్త్యా పరమయా నృప ।। 14
సర్వపాపవినిర్ముక్తః పరం నిర్వాణమాప్నుయాత్ |
యశ్చైనం పఠతే భక్త్యా స్నాత్వా వై పుష్కరే జలే ।। 15
సర్వమేతత్ఫలం ప్రాప్య బ్రహ్మలోకే మహీయతే |
యత్రైత్రల్లిఖితం గేహే సదా తిష్టతి పార్థివ ।।16
న తత్రాగ్ని భయం ఘోరం సర్వచోరాదిసంభవం |
యశ్చేదం పూజయేద్భక్త్యా పుస్తకేసి స్థితం బుధాః ।। 17
తేన చేష్టం భవేత్సర్వం త్రైలోక్యం సచరాచరం |
జాయంతే బహవః పుత్రాః ధనం ధాన్యం వరస్త్రియః | 18
రత్నాన్యశ్వా గజా భృత్యాస్తేషామాశు భవంతి చ।
యత్రేదం లిక్యతే గేహే తత్రాప్యేవం ధృవం భవేత్ ।। 19
(శ్లో।। 136-154,అధ్యా-32)

ఈ విధంగా శివదూతీదేవిని జయజయధ్వానాలతో శివుడు స్తుతించగా దేవి ఎంతో సంతోషించి పరమేశా! మనసులో ఏముందో కోరుకో అని అడిగింది. అప్పుడు శివుడు ఆమెతో ఇలా అన్నాడు.

దేవీ! నేను చేసిన ఈ దివ్యస్తోత్రాన్ని ఫలశ్రుతితో సహా ఎవడైతే శ్రద్ధగా పఠిస్తాడో వాడికి నీవు దిక్కై కాపాడు. వాడు కోరిన వరాల్ని ప్రసాదించు. ఎవరు ఈ పుష్కరంలో ఉన్న పర్వతాన్ని ఎక్కి భక్తితో నిన్ను పూజిస్తాడో వాడు పుత్ర పౌత్రాభి, పశు సమృద్ధి పొందుగాక! నీ నుంచి వచ్చిన ఈ దివ్యస్తవాన్ని భక్తి శ్రద్ధలతో విన్నవాడు సకల పాపాలనుంచీ విముక్తుడై ముక్తిని పొందుగాక! నవమి, అష్టమి, చతుర్దశి తిథుల్లో ఉపవాసం ఉండి ఈ దివ్యస్తోత్రాన్ని పారాయణ చేసినవాడు సకల పాపాలనుంచీ విముక్తుడై మోక్షాన్ని పొందుతాడు.

దేవీ! పవిత్రమైన పుష్కరతీర్థంలో స్నానంచేసి, ఈ స్తోత్రాన్ని పఠిస్తే నీ అనుగ్రహంతో అతడు బ్రహ్మలోకప్రాప్తిని పొందాలి. ఈ స్తుతి ఎవరి ఇంట్లో వ్రాయబడి, పూజించబడుతుందో ఆ ఇంట చోర, అగ్ని భయాలుండవు. పుస్తకంలో వున్న ఈ స్తుతిని పారాయణ చేసినవాడు సర్వయజ్ఞాలూ చేసినట్టే,

www.sanatanadharm.com
అమరనాథ్ అమర్

# పద్మపురాణము

చరాచర జగత్తుని సేవించినట్టే అవ్వాలి. బహుపుత్ర ధనధాన్యాభివృద్ధి స్తోత్రపారాయణ చేసిన వారికి లభించాలి. "ఇదే నేను కోరే వరం దేవీ" అని అన్నాడు పరమేశ్వరుడు. పరమేశా! జనహితం కోసం నీవీకోరిక కోరావు. తథాస్తు నీవనుకున్నట్టే జరుగుగాక! అని పలికి అంతర్థానమయ్యింది దేవి.

**శ్రీరాముడు చేసిన శంకరస్తుతి:-**

పూర్వం శ్రీరాముడు తండ్రి మాటకోసం భార్య సీతని సోదరుడు లక్ష్మణుణ్ణి వెంటబెట్టుకుని వనవాసానికి వెళ్ళాడు. వనంలో సంచరిస్తున్న వారు ఒకనాడు మర్యాదాపర్వతప్రాంతానికి వచ్చారు. ఆ మర్యాదా పర్వతం మీద అజంగంధుడనే పేరుతో పరమేశ్వరుడు కొలువున్నాడు. పినాకపాణి అయిన ఆ పరమేశ్వరుణ్ణి అక్కడ దర్శించి సాష్టాంగదండ ప్రణామంచేసి, రజస్తమో గుణాల్ని విడిచిపెట్టి కేవలం సాత్విక భావాన్ని మనసంతా నింపుకుని ఆ సర్వేస్వరుణ్ణి ఇలా స్తుతించాడు.

**రాముడు చేసిన శివస్తుతి**

సంహార హేతురపి యః పునరంతకాలే
తం శంకరం శరణదం శరణం ప్రజామి |1
యోయం సకృద్విమలచారువిలోలతోయం గంగాం మహోర్మివిషమాం గగనాత్పతంతీం |
మూర్ధ దధే స్రజమివ ప్రవిలోలపుష్పాం తం శంకరం శరణదం శరణం ప్రజామి || 2
కైలాసశైలశిఖరం పరికమ్ప్యమానం కైలాసశృంగసదృశేన దశాననేన |
యత్పాదపద్మ విధృతం స్థిరతాం దధార తం శంకరం శరణదం శరణం ప్రజామి || 3
యేనాసకృద్ధనుసుతాః సమరే నిరస్తా విద్యాధరోరగగణాశ్చ వరైః సమగ్రైః |
సంయోజితా మునివరాః ఫలమూలభక్షాస్త్రం శంకరం శరణదం శరణం ప్రజామి || 4
దక్షాధ్వరే చ నయనే చ తథా భగస్య పూర్ణస్తథా దశనసపం క్తిమపాతయచ్చ |
త స్తంభయః కులిశయుక్తమథేం ద్రహస్తం తం శంకరం శరణదం శరణం ప్రజామి || 5

www.sanatanadharm.com

# పద్మపురాణము



ఏనః కృతోపి విషయేష్వపిసక్తచిత్తా జ్ఞానాన్వయ శ్రుతగుణైరపి నైవ యుక్తాః |
యం సంశ్రితాః సుఖభుజః పురుషా భవంతి తం శంకరం శరణదం శరణం
ప్రజామి || 6
అత్రి ప్రసూతిరవికోటి సమానతేజాః సంత్రాసనం విబుదధానవసత్తమానాం|
యః కాలకూటమపిబత్ప్రసభం సుదీప్తం తం శంకరం శరణదం శరణం
ప్రజామి ।। 7 బ్రహ్మేంద్రరుద్రమరుతాం చ సషణ్ముఖానాం దద్యాద్వారం
సుబహుశో భగవాన్మహేశః |
నన్దిం చ మృత్యువదనాత్ పునరుజ్జహార తం శంకరం శరణదం శరణం
ప్రజామి || 8
ఆరాధితః సుతపసా హిమవన్నికుంజే ధూమవ్రతేన మనసాపి పరైరగమ్యే |
సంజీవనీమకథయద్భృగవే మహాత్మా తం శంకరం శరణదం శరణం ప్రజామి
।। 9 నానావిధైర్గజబిడాలసమానవ క్త్రైర్దక్షాధ్వర ప్రమదనైర్భలి భిర్గణైంధైః |
యోభ్యర్చ్బితో మరగణైశ్చ సలౌకపాలైస్తం శంకరం శరణదం శరణం ప్రజామి
||
10 శంఖేందుకుందధవలం వృషభం ప్రవీరమారుహ్య యః క్షితిధరేంద్ర
సుతానుయాతః ।
యాత్యంబరం ప్రలయమేఘవిభూషితం చ తం శంకరం శరణదం శరణం
ప్రజామి || 11
శాంతం మునిం యమని యోగపరాయణై సైర్భీమైర్మహోగ్రపురుషైః
ప్రతినీయమానం |
భక్త్యా నతం స్తుతి పరం ప్రసభం రరక్ష తం శంకరం శరణదం శరణం
ప్రజామి ।। 12
యః సవ్య పాణిక మలాగ్రనఖేన దేవస్తత్పంచమం ప్రసభవేమ
పురస్సురాణాం ।
బ్రాహ్మం శిరస్తరుణ పద్మనిభం చకర్త తం శంకరం శరణదం శరణం
ప్రజామి ।। 13
యస్య ప్రణమ్య చరణా వరదస్య భక్త్యా స్తుత్వా చ
వాగ్భిరమలాభిరతంద్రితాత్మా |

www.sanatanadharm.com

# పద్మపురాణము

దీప్తస్తమాంసి నుదతే స్వకరైర్వివస్వా స్త్రం శంకరం శరణదం శరణం ప్రజామి || 14
యే త్వాం సురోత్తమ గురుం పురుషా విమూఢా జానంతి నాస్య జగతః సచరాచరస్య |
ఐశర్య మాననిగమానుశయేన పశ్చాత్తే యాతనామనుభవంత్యవిశుద్ధ చిత్తాః || 15

(శ్లో॥152-166, అధ్యా-33,)

ఈ విధంగా తనని స్తుతించిన రాముడి భక్తికి సంతోషించి శూలపాణి ప్రత్యక్షమయ్యాడు. "రామభద్రా! నీకు శుభం కలుగుగాక! నీవు జగద్వంద్యుడివి, పవిత్రమైన వంశంలో జన్మించావు. మానవ రూపంలో ఉన్న భగవంతుడివే నీవు. అనాథనాథుడివి, ఆర్తత్రాణపరాయణుడివి. విధివశాత్తు నీవీ అరణ్యవాసం చేయాల్సి వచ్చింది. పద్నాలుగేళ్ళు గడిచాక నీ ప్రజలంతా నిన్ను దైవంగా సేవిస్తారు.

నీ పాలనలో ఉన్న అయోధ్యా ప్రజలంతా అదృష్టవంతులు. ఎందుకంటే వారంతా స్వర్గాన్ని చేరుకుంటారు. నీవు చేయాల్సిన దేవకార్యం చాలా పెద్దది. దాన్ని చక్కగా నిర్వహించి రా!" అని చెప్పి శంకరుడు అదృశ్యమయ్యాడు.

## బ్రహ్మదేవుడి వరప్రదానం

పుష్కరక్షేత్రంలో నిర్విఘ్నంగా తన యాగాన్ని పరిసమాప్తి చేసిన బ్రహ్మదేవుడు దేవతలందర్నీ పిలిచి వారు కోరిన వరాల్ని ఎంతో ఆదరంగా ప్రసాదించాడు. ఇంద్రుణ్ణి దేవతలకి రాజుగా, సూర్యుణ్ణి జ్యోతిస్సులకి ప్రభువుగా, నక్షత్రాలకి రాజుగా చంద్రుణ్ణి, రసాలకి రాజుగా వరుణుణ్ణి, ప్రజాపతులకి అధిపతిగా దక్షుణ్ణి, నదులకి నాయకుడుగా సాగరుణ్ణి, ధనసంపదలకి అధ్యక్షుడిగా కుబేరుణ్ణి, ఇక సకల భూతాలకీ, రాక్షసులకీ, పిశాచాలకీ, సర్వగణాలకీ అధిపతిగా రుద్రుణ్ణి, మానవులకి రాజుగా మనువుని, పక్షుల ప్రభువుగా గరుత్మంతుణ్ణి, ఋషులందరికీ పెద్దగా వశిష్ఠమహర్షిని నియమించాడు. అలా వారందరికీ పదవుల్ని ప్రసాదించిన తరువాత బ్రహ్మ విష్ణు శంకరులతో ఇలా అన్నాడు.

www.sanatanadharm.com


శ్రీహరి శంకరులారా! భూమండలంలో ఉన్న అన్ని తీర్థాల్లో మీరు



పూజనీయులుగా ఉంటారు. మీ ఇద్దరూ లేని తీర్థ, క్షేత్రం ఎప్పటికీ గొప్పదికాదు. మిమ్మల్ని మీతోపాటు నన్ను త్రిమూర్తులుగా పూజించినవారికి ఎలాంటి ఫలితాలు //కలుగుతాయంటే 'త్రిమూర్తి పూజచేసిన వారికి వ్యాధులు, మనోవ్యాధులు,
ఆకలి భయాలు, శారీరక కష్టాలు, బంధువియోగాలు, శత్రువు చేత పరాజయాలు, పరాభవాలు, కంటిజబ్బులు, వాత పిత్త కఫ జన్య వ్యాధులు, అభిచారప్రయోగ బాధలు, అపస్మారం, పిచ్చి, అకాల మృత్యుభయాలు ఇలాంటివన్నీ తొలగిపోతాయి. ఆయురారోగ్య ఐశ్వర్యాది శుభఫలితాలు కలుగుతాయి" అని హరిహరుల్ని ప్రశంసించాడు.
ఎంతో వినయంగా గౌరవంగా తమని గురించి చేసిన ప్రశంస విని హరిహరులిద్దరూ ఎంతో ఆనందించారు. తమ కృతజ్ఞల్ని వారిద్దరూ ఇలా స్తుతిరూపంలో బ్రహ్మదేవుడికి తెలియచేసారు.

**శ్రీహరి చేసిన బ్రహ్మ స్తుతి**

నమోస్త్వనంతాయ విశుద్ధచేతసే స్వరూపరూపాయ సహస్రబాహవే |
సహస్రరశ్మి ప్రభవాయ వేదసే విశాలదేహాయ విశుద్ధ కర్మణే ॥ 1
సమస్త విశ్వార్తిహరాయ శంభవే సమస్తసూర్యానలతిగ్మ తేజసా |
నమోస్తు విద్యావితతాయ చక్రిణే సమస్తధీస్థానకృతే సదా నమః || 2
అనాది దేవాచ్యుత శేఖర ప్రభో భావ్యుద్భవద్భూతపతే మహేశ్వర |
మహత్పతే సర్వపతే జగత్పతే భువస్పతే భువనపతే సదా నమః ॥ 3
యజ్ఞేశ నారాయణ జిష్ణు శంకర క్షితీశ విశ్వేశ్వర విశ్వలోచన |
శశాంక సూర్యాచ్యుత వీరవిశ్వ ప్రవృత్త మూర్తే 2 మృతమూర్త అవ్యయ ॥ 4
జ్వలద్ధుతాశార్చి నిరుద్ధమండల ప్రదేశ నారాయణ విశ్వతోముఖ |
సమస్తదేవార్తి హరామృతావ్యయ ప్రపాహి మాం శరణాగతం తథా విభో ॥ 5
వక్త్రాణ్యనేకాని విభో తవాహం పశ్యామి యజ్ఞస్య గతిం పురాణం |
బ్రహ్మాణమీశం జగతాం ప్రసూతిం నమోస్తు తుభ్యం ప్రపితామహాయ || 6
సంసార చక్రక్రమణై రనేకైః క్వచిద్భవాన్దేవ వరాధిదేవః |
తత్సర్వ విజ్ఞానవిశుద్ధసత్త్వైరుపాస్య సే కిం ప్రణమామ్యహం త్వామ్ || 7

# పద్మపురాణము



ఏవం భవంతం ప్రకృతేః పురస్తాద్యో వేత్యసౌ సర్వ విదాం వరిష్టః |
గుణాన్వితేషు ప్రసభం వివేద్యో విశాలమూర్తిస్త్విహ సూక్ష్మరూపః ।। 8
వాక్పాణిపాదైర్విగతేన్ద్రియోపి కథం భవాన్వై సుగతిస్సుకర్మా ! |
సంసారబంధో నిహితేంద్రియోపి పునః కథం దేవవరోసి వేద్యః || 9
మూర్తాదమూర్తం న తు లభ్యతే పరం పరం వపుర్దేవవిశుద్ధభావైః |
సంసారవిచ్ఛిత్తికరైర్య ద్భితో వసీయేత చతుర్ముఖత్వమ్ ।।10
పరం న జానంతి యతో వపుస్తే దేవాదయోప్యద్భుతరూపధారిన్ |
విభోవతారేగ్రతరం పురాణమారాధయేద్యత్క మలాసనస్థమ్ ।।11
న తే తత్త్వం విశ్వసృజోపి యోనిమేకం తతో వేత్తి విశుద్ధభావః |
పరం త్వహం వేద్మి కథం పురాణం భవంతమాద్యం తపసా విశుద్ధమ్ ।। 12
పద్మాసనో వై జనకః ప్రసిద్ధ ఏవం ప్రసిద్ధి ర్హ్యసకృత్పురాణాత్ |
సంచింత్యతే నాథ విభుం భవంతం జానాతి నైవం తపసా విహీనః ||13
అస్మాదృశైశ్చ ప్రవరైర్విబోధ్యం త్వాం దేవ మూర్ఖః స్వమతిం విభజ్య |
ప్రబోద్ధుమిచ్ఛన్తి న తేషు బుద్ధిరుదారకీ ర్తిష్వపి వేదహీనాః ||14
జన్మాంతరైర్వేద వివేక బుద్ధిభిర్భవేద్యథా వా యది వా ప్రకాశః |
తల్లాభలుబ్ధస్య న మానుషత్వం న దేవగంధర్వపతిః శివః స్యాత్ || 15
న విష్ణురూపో భగవాన్సుసూక్ష్మః స్థూలోసి దేవః కృతకృత్యతాయాః |
స్థూలోపి సూక్ష్మః సులభోసి దేవ త్వద్బాహ్యకృత్యా నరకే పతంతి ।। 16
విముచ్యతే వా భవతి స్థితేస్మిన్న సేన్దు వహ్న్యర్క మరున్మహీభిః |
తత్త్వైః స్వరూపైః సమరూపధారి భిరాత్మస్వరూపేవితతస్వభావః ||17
ఇతి స్తుతిం మే భగవన్ననంత జుషస్వ భక్తస్య విశేషతశ్చ |
సమాధియుక్తస్య విశుద్ధచేతస సద్భావ భావైక మనోనుగస్య ||18
సదా హృదిస్థో భగవన్నమస్తే నమామి నిత్యం భగవన్పురాణ |
ఇతి ప్రకాశం తవ మే తదీశస్తవం మయా సర్వగతి ప్రబుద్ధ।।19
(శ్లో।।।।95-113,అధ్యా-34)

## రుద్రుడు చేసిన బ్రహ్మ స్తుతి

నమః కమలపత్రాక్ష నమస్తే పద్మజన్మనే ||
నమః సురాసుర గురోకారిణే పరమాత్మనే ।।1

www.sanatanadharm.com

# పద్మపురాణము



నమస్తే సర్వదేవేశ నమో వై మోహనాశన |
విష్ణోర్నాభిస్థితవతే కమలాసన జన్మనే ।।2
నమో విద్రుమరక్తాంగపాణిపల్లవశోభినే |
శరణం త్వాం ప్రపన్నోస్మి త్రాహి మాం భవసంసృతేః ||3
పూర్వం నీలాంబుదాకారం కుడ్మలం తేఃపితామహ |
దృష్ట్వా రక్తముఖం భూయః పత్రకేసరసంయుతమ్ ।। 4
పద్మం చానేకపత్రాన్తమసంఖ్యాతం నిరంజనం |
తత్రాస్థితేన త్వయైషా సృష్టిశ్చైవ ప్రవర్తితా ||5
త్వాం ముక్త్వా నాన్యతః త్రాణం జగద్వంద్య నమోస్తుతే |
సావిత్రీ శాపదగ్ధహం లింగం మే పతితం క్షితౌ ।। 6
ఇదానీం కురు మే శాంతిం త్రాహి మాం సహ భార్యయా |
బ్రహ్మా వై పాతు మే పాదౌ జంఘే వై కమలాసనః || 7
విరించో మే కటిం పాతు సృష్టికృద్గుహ్యమేవ చ|
నాభిం పద్మనిభః పాతు జఠరం చతురాననః ।। 8
ఉరస్తు విశ్వస్సక్పాతు హృదయం పాతు పద్మజః |
సావిత్రీ పతిర్మే కంఠం హృషీకేశో ముఖం మమ ।। 9
పద్మవర్ణశ్చ నయనే పరమాత్మా శిరో మమ |
ఏవం న్యస్య గురోర్నామ శంకరో నామ శంకరః ।। 10
నమస్తే భగవన్బ్రహ్మన్నిత్యుక్త్వా విరరామ హ |
తతస్తు ష్టో హరం బ్రహ్మా వాక్యమేతదువాచ హ ।।11
(శ్లో,,117-127,అధ్యా-34)

హరిహరులిద్దరూ చేసిన స్తుతికి బ్రహ్మదేవుడు ఎంతో ఆనందించాడు. వారితో ప్రేమగా ఇలా అన్నాడు. శ్రీహరీ నీవు దేవతలందరిలోకీ ప్రథమ పూజ్యుడిగా ప్రఖ్యాతి చెందుతావు అని వరమిచ్చి శివుడితో శివా! నీకేం కావాలో కోరుకో అని అడిగాడు. శివుడు బ్రహ్మకి నమస్కరించి పితామహా! నాకు ప్రత్యేకంగా ఏ వరం అక్కర్లేదు. అయితే భూలోకంలో ఎక్కడెక్కడ ఏఏ పేర్లతో నీవు కొలువున్నావో, ఆ స్థానాలు ఏమిటో తెలియచేయి అని" అడగగా బ్రహ్మ తాను కొలువున్న స్థానాల్ని తానే ఇలా చెప్పాడు.

www.sanatanadharm.com
అమరానాథ్ అమర్

# పద్మపురాణము



## భూలోకంలో బ్రహ్మక్షేత్రాలు

1.పుష్కరక్షేత్రం - సురశ్రేష్ఠుడు 2. గయాక్షేత్రం - చతుర్ముఖుడు 3. కన్యాకుబ్జం - దేవగర్భుడు 4. భృగుకక్షం - పితామహుడు 5. కావేరీ క్షేత్రం - సృష్టికర్త
6. నందిపురి - బృహస్పతి 7. ప్రభాస తీర్థం - పద్మజన్ముడు 8. వానర క్షేత్రం - సురప్రియుడు 9. ద్వారవతి - ఋగ్వేది 10. విదిశ - భువనాధిపుడు |
11.పౌండ్రకక్షేత్రం-పుండరీకుడు 12. హస్తినాపురం పింగాక్షుడు
13. జయంతం- విజయుడు 14. పుష్కరావతి జయంతుడు 15.అగ్రక్షేత్రం - పద్మహస్తుడు 16.తమోనది-తమోనదుడు 17. అహిచ్ఛన్నం-జయానందీ
18. కాంచీపురి - జనప్రియుడు 19. పాటలీపుత్రం - బ్రహ్మ 20. ఋషికుండం
21.మహితారం-ముకుందుడు 22. శ్రీకంఠక్షేత్రం - శ్రీనివాసుడు
23. కామరూప క్షేత్రం-శుభాకారుడు 24. వారణాశి-శివప్రియుడు
25. మల్లికా క్షేత్రం - విష్ణువు 26. మహేంద్రక్షేత్రం - భార్గవుడు
27. గోనందక్షేత్రం-స్థవిరాకారుడు 28. ఉజ్జయినీ క్షేత్రం - పితామహుడు
27. గోనంద క్షేత్రం - స్థవిరాకారుడు 28. ఉజ్జయినీ క్షేత్రం - పితామహుడు
29.కౌశాంబీ క్షేత్రం - మహాబోధి 30. అయోధ్యా - రాఘవుడు
31.చిత్రకూటం - మునీంద్రుడు 32. వింధ్యపర్వతం - వారాహుడు
33. గంగాద్వారం - పరమేష్ఠి 34. హిమాలయం - శంకరుడు
35. దేవికాక్షేత్రం- మృచాహస్తుడు 36. చతుర్వత క్షేత్రం - స్రుహస్తుడు
37. బృందావనం -పద్మపాణి 38. నైమిశారణ్యం - కుశహస్తుడు
39. గోపక్షక్షేత్రం-గోపీంద్రుడు 40. యమునా తటం-సచంద్రుడు
41.భాగీరథీ తీర్థం - పద్మతనుడు 42. జలంధర క్షేత్రం - జలానందుడు
43. కాంకణ క్షేత్రం - మద్రాక్షుడు 44. కాంపిల్యక్షేత్రం - కనక ||ప్రియుడు
45. వేంకటక్షేత్రం అన్నదాత 46.క్రతుస్థలం-శంభుడు
47. లంకాద్వీపం-పులస్త్యుడు 48. కాశ్మీరం - సవాహనుడు
49. అద్భుదక్షేత్రం - వశిష్ఠుడు 50. ఉత్పలావతి - నారదుడు
51. మేలక క్షేత్రం - శ్రుతిదాత 52. ప్రపాత క్షేత్రం-యాదసాంపతి
53. యజ్ఞం - సామవేదుడు 54. మధురాపురి - మధుర ప్రియుడు
55. అంకోటక్షేత్రం - యజ్ఞభోక్త 56. బ్రహ్మావాదక్షేత్రం -సురప్రియుడు |

www.sanatanadharm.com అమరనాథ్ అమర్

# పద్మపురాణము



57. గోమంతనారాయణుడు 58. మాయాపురి - ద్విజప్రియుడు 59.ఋషివేదం – దురాధర్షుడు 60. దేవాయాం - సురమర్ధనుడు 61. విజయాక్షేత్రం- మహారూపుడు.62. స్వరూపక్షేత్రం - రాష్ట్రవర్ధనుడు 63. మాలవ్యం - పృధూరుడు 64. శాకంభరీక్షేత్రం - రసప్రియుడు 65. పిండారక క్షేత్రం - గోపాలుడు 66.శంఖోద్ధార క్షేత్రం - అంగవర్ధనుడు 67. కాదంబక క్షేత్రం - ప్రజాధ్యక్షుడు 68. సమస్థలక్షేత్రం - దేవాధ్యక్షుడు 69. భద్రపీఠం - గంగాధరుడు 70. అర్బుదక్షేత్రం జలాశయుడు 71.త్ర్యంబక క్షేత్రం త్రిపురాధీశుడు
72. శ్రీపర్వతం - త్రిలోచనుడు 73. పద్మపురం - మహాదేవుడు |
74. కాపాలక్షేత్రం - వైధనుడు 75. శృంగిబేరపురం - శౌరి 76. నైమిషక్షేత్రం - చక్రపాణి 77. దంపురి - విరూపాక్షుడు 78. ధూతపాపకక్షేత్రం - గౌతముడు
79.మాల్యవంతం-హంసనాథుడు 80.వలిక్షేత్రం - ద్విజేంద్రుడు
81. ఇంద్రపురి - దేవనాథుడు 82. ద్యూతపాయ క్షేత్రం - పురందరుడు
83. లంబాక్షేత్రం హంసవాహనుడు 84. చండక్షేత్రం - గరుడప్రియుడు
85. మహోదయక్షేత్రం - మహాయజ్ఞుడు 86. యజ్ఞకేతనం - సుయజ్ఞుడు
87.సిద్ధిస్మరక్షేత్రం - పద్మవర్ణుడు 88. విభాక్షేత్రం - పద్మబోధనుడు
89. దేవదారువనం -లంగరూపుడు 90. మహాపత్తిక్షేత్రం - వినాయకుడు
91. మాతృకాస్థానక్షేత్రం - త్ర్యంబకుడు 92.అలకాక్షేత్రం-కులాధిపుడు
93. త్రికూటక్షేత్రం - గోవర్ధనుడు 94. పాతాళం వాసుకి
95. కేదారక్షేత్రం-పద్మాధ్యక్షుడు 96. కూష్మాండక్షేత్రం - సురతప్రియుడు
97.కుండవాపీ క్షేత్రం-శుభాంగదుడు 98. సారణక్షేత్రం-తక్షకుడు
99. అక్షోటక్షేత్రం - పాపహుడు 100.అంబికా క్షేత్రం సుదర్శనుడు
101. వరదాక్షేత్రం-మహావీరుడు 102.కాంతారక్షేత్రం-దుర్గనాశనుడు
103. పర్ణాటక్షేత్రం-అనంతుడు 104.ప్రకాశ T దివాకరుడు
105. విరజాక్షేత్రం - పద్మనాభుడు 106. వృకస్థలం - రుద్రుడు
107.వటకక్షేత్రం-మార్కండుడు 108. వాహినీక్షేత్రం - మృగకేతనుడు
"ఈ 108 దివ్యస్థలాల్లో 108 పేర్లతో నేను కొలువై ఉన్నాను. ఈ నా దివ్యనామాలని క్షేత్రాల పేర్లతో సహా ఎవరైతే మూడుకాలాల్లో పఠిస్తారో వారికి సకల పాపాలూ నశిస్తాయి. పుష్కర యాత్ర చేసిన వాడికి సకల

www.sanatanadharm.com

# పద్మపురాణము

తీర్థాలనీ సేవించిన ఫలితం లభిస్తుంది" అని బ్రహ్మదేవుడు హరి హరులకి ప్రబోధించాడు.

**గోపూజా మంత్రం:-**

సకలదేవతా స్వరూపిణి గోమాత, అన్ని రకాల శుభకార్యాలలో, పితృకార్యాలలో గోపూజచేస్తే శుభప్రదంగా ఉంటుంది. గోవుని నిత్యం పూజించే వారింట ఐశ్వర్యం స్థిరంగా నిలుస్తుంది. అలాంటి గోపూజని చేసేడప్పుడు ముందుగా గోవుకి స్నానం చేయించి, గంధాది ఉపచారాలు సమర్పించి అక్షతలతో నమోగోభ్యః శ్రీమతీభ్యః సౌరభేయీభ్యఏవచ |
నమో బ్రహ్మ సుతాభ్యశ్చ పవిత్రాభ్యో నమోనమః ||
(శ్లో|| 415,అధ్యా-34)

ఈ మంత్రాన్ని పఠిస్తూ గోవుని భక్తి శ్రద్ధలతో పూజించాలి. ఈ విధంగా చేసినవాడు గోదానం చేసిన ఫలితం పొందుతాడు.

**ప్రహ్లాదుడి పూర్వజన్మ వృత్తాంతం - శివశర్మ చరిత్ర**

ప్రహ్లాదుడు పరమ భాగవతోత్తముడు. దేవతలచేత కూడా పూజలందుకునేంత గొప్పవాడు. చిన్నతనం నుంచే మహిమాన్వితమైన వైష్ణవ సంప్రదాయాన్ని ఆశ్రయించాడు. తనకుమారుతో కలిసి శ్రీమహావిష్ణువుతో యుద్ధానికి తలపడి అతని చేతిలో వధించబడి వైష్ణవదేహంలో ప్రవేశించాడు. ఈ ప్రహ్లాదుడి పూర్వజన్మ వృత్తాంతం ఇలా చెప్పబడింది.

పశ్చిమ సముద్ర తీరంలో సకల సంపదలతో తులతూగే ద్వారకానగరం ఉంది. ఆ నగరంలో వేదవేదాంగాలు తెలిసిన సర్వజ్ఞుడు, వేదశాస్త్రార్థవేత్త || అయిన 'శివశర్మ' అనే విప్రోత్తముడు నివసిస్తున్నాడు. ఆ పండితుడికి సకలశాస్త్ర ||కోవిదులైన అయిదుగురు పుత్రులున్నారు. వారే 1. యజ్ఞశర్మ 2. వేదశర్మ 3. ధర్మశర్మ 4. విష్ణుశర్మ 5. సోమశర్మ వీరిలో అయిదోవాడైన సోమశర్మ అత్యంత పితృభక్తి పరాయణుడు. మిగిలిన పుత్రులు కూడా తండ్రిమాట జవదాటనివారే. వారికి పితృభక్తి తప్ప మరో విషయం తెలియదు.

శివశర్మ తన పుత్రుల పితృభక్తికి ఎంతో సంతోషించాడు. తన కుమారులకున్న పితృభక్తిని దేవతలందరికీ తెలియచేయాలనుకున్నాడు.

www.sanatanadharmam.com
అమరానాథ్ అమర్

# పద్మపురాణము

శ్రీహరి అనుగ్రహంతో శివశర్మ సకలసిద్ధుల్నీ పొందాడు. ఒకనాడు శివశర్మ తన పుత్రుల సద్భావాన్ని తెలియచేయటానికి తన తపఃప్రభావాన్ని చూపటానికి ఒక ఉపాయాన్ని ఆలోచించాడు. తన పుత్రుల పితృభక్తి ఎంత గొప్పదో తెలుసుకోవాలని ఆయన కోరిక.

శివశర్మ తన మాయాశక్తితో తన భార్య అనగా తన కుమారుల తల్లి మహాజ్వరంతో బాధపడుతూ మరణించినట్టుగా వారికి కనిపింపచేసాడు. తమని కనిపెంచిన తల్లి మరణించటాన్ని చూసి వారు తమ తండ్రితో ఇలా అన్నారు. "పితృదేవా! మా తల్లి ఇలా అకాలమరణం చెందింది. ఇప్పుడామె స్వర్గానికి వెళ్తుందా!" అని అడిగారు. అందుకు శివశర్మ పుత్రులారా! ఆమె స్వర్గానికి వెళ్ళిందా అని ఎందుకుడుగుతున్నారు అని వారిని కసిరి పరమ పితృభక్తి పరాయణుడైన పెద్దకుమారుడు యజ్ఞ శర్మని పిలిచి "కుమారా! ఇదిగో ఈ పదునైన శాస్త్రాన్ని తీసుకుని నీ తల్లి అవయవాల్ని ఖండించి వాటిని ఎక్కడో ఒకచోట పారేసిరా" అని చెప్పి పంపాడు.

యజ్ఞశర్మ తండ్రి ఆజ్ఞని పాటించి ఆమె శరీరాన్ని ఖండించి తిరిగి తండ్రి దగ్గరకి వచ్చాడు. "తండ్రీ మీరు చెప్పినట్టే చేశాను ఇంకేం చేయాలో ఆజ్ఞాపించండి" అని అన్నాడు. యజ్ఞశర్ముడి పితృభక్తి శివశర్మకి సంతృప్తి కలిగించింది. అతన్ని వెళ్ళమని చెప్పి రెండో పుత్రుడైన వేదశర్మని పిలిచాడు అతడితో "పుత్రా! నాకు కామవాంఛ తీవ్రంగా ఉంది కనుక ఒక స్త్రీని వెంటనే నా దగ్గరకి తీసుకురా" అని ఆజ్ఞాపించాడు. శివశర్మ తన మాయాశక్తితో ఒక స్త్రీని ముందుగానే సృష్టించి బైట ఉంచాడు. తండ్రి ఆజ్ఞని శిరసావహించి వేదశర్మ బైటికి వెళ్ళి అక్కడ దారిలో కనబడ్డ స్త్రీ దగ్గరకి వెళ్ళి "అమ్మా మా తండ్రి గారు కామభావంతో ఉన్నారు. దయచేసి తమరు విచ్చేసి మా తండ్రిగారిని సుఖపెట్టండి అని కోరాడు" శివశర్మ మాయాప్రభావంతో ఆ స్త్రీ వేదశర్మతో ఇలా అన్నది "నాయనా! నేను రోగగ్రస్తుడు, శిథిలశరీరం కలిగినవాడు, కామార్తుడు అయిన వృద్ధుడితో సంగమానికి అంగీకరించను. కావాలంటే నీతో రమిస్తాను. నీకానందాన్ని కలిగిస్తాను. వృద్ధుడైన నీ తండ్రి గురించి ఎందుకాలోచిస్తావు" అని పలికింది.

# పద్మపురాణము



ఆమె మాటలు వేదశర్మకి కోపం తెప్పించాయి. “దేవీ! అధర్మమైన మాటలు నాతో చెప్పద్దు. నా లాంటి పితృభక్తి పరాయణులకి నీమాటలు ఆగ్రహాన్ని తెప్పిస్తాయి. నేను నా తండ్రి గారి కోరిక తీర్చటం కోసం మీ దగ్గరకొచ్చాను. తమరిలా మాట్లాడకూడదు. దయచేసి వచ్చి మాతండ్రి గారిని సేవించండి. ఇందుకు గాను మీరేది కోరితే దాన్ని ఇస్తాను. సందేహించవద్దు” అని అన్నాడు. వేదశర్మ మాటలు విన్న స్త్రీ "నీవింతగా నీతండ్రిసుఖం కోసం ఏదైనా ఇస్తానన్నావు గనక నిన్నొక కోరిక కోరుతున్నాను. నాకు ఇంద్రుడు, మహేశ్వరుడులాంటి దేవతల్ని చూడాలనుంది. నాకది అసాధ్యం కాబట్టి వారిని చూపిస్తే నీ మాట విని నీ తండ్రిని సుఖపెడతాను అన్నది. వెంటనే వేదశర్మ తన తపోశక్తితో ఇంద్రాది దేవతల్ని ఆహ్వానించాడు. వారంతా అక్కడ ప్రత్యక్షమై నాయనా! ఏంకావాలి అనిఅడిగారు. స్వామీ! ఈ స్త్రీ కోసం మిమ్మల్ని స్మరించాను. నా తండ్రిమీద నాకు భక్తి పెంపొందేలా ఆశీర్వదించండి అని కోరాడు. దేవతలు 'తథాస్తు' అని పలికి తిరిగి వెళ్ళిపోయారు.

ఆ విధంగా దేవతల్ని సందర్శించిన స్త్రీ వేదశర్మతో “నీవు దేవతల్ని చూపించావు సరే. ఇంకొక పనిచేయి. నీ తండ్రి దగ్గరకి నేనురావాలంటే స్వయంగా నీ చేత్తో నీ తలని ఖండించుకుని దాన్ని నాకు సమర్పించు” అని కోరింది. ఎంతో ఆనందంతో అందుకంగీకరించిన వేదశర్మ, ఆమె కోరినట్టుగానే తన తలని ఖండించుకుని ఆమెకిచ్చాడు. ఆ స్త్రీ వేదశర్మ తలని తీసుకుని సరాసరి అతడి తండ్రి శివశర్మ దగ్గరకి వెళ్ళింది. శివశర్మ ముందుకొచ్చిన స్త్రీ "విప్రోత్తమా! ఇదిగో ఇది నీకుమారుడు వేదశర్మతల. నీతో నేను సుఖించటం కోసం తన తలని నాకు సమర్పించాడు. ఇక నన్ను యథేచ్ఛగా అనుభవించు అని” పలికింది. అక్కడే వున్న వేదశర్మ సోదరులు ఈ దృశ్యాన్ని చూసి కంపించిపోయారు. పితృవాక్యపాలన కోసం అతడు చేసిన త్యాగాన్ని గురించి చర్చించుకున్నారు.

అంతలో శివశర్మ తన కొడుకుల్లో ఒకడైన 'ధర్మశర్మని' పిలిచి వేదశర్మ తలని తీసుకోమన్నాడు. ధర్మశర్మ తండ్రిమాట ప్రకారం ఆ తలని తీసుకుని వెళ్ళిపోయాడు.

www.sanatanadharm.com అమర్నాథ్ అమర్

తన సోదరుడి తలను తీసుకెళ్ళిన ధర్మశర్మ తన పితృభక్తి ప్రభావంతో,

# పద్మపురాణము



తపోబలంతో, సత్యప్రభావంతో యమధర్మ రాజుని స్మరించాడు. అతడి భక్తికి చలించిపోయిన యమధర్మరాజు ప్రత్యక్షమై ఏం కావాలో కోరుకోమన్నాడు. ధర్మశర్మ ఆయనతో "ప్రభూ! నా పితృభక్తి, గురుశుశ్రూష నిజమే అయితే నా సోదరుడు 'వేదశర్మ' తిరిగి జీవించాలి అని కోరాడు.

యమధర్మరాజు అతడి కోరిక విని సంతోషించి "నాయనా! నీ పితృభక్తి పరాయణత్వం చాలా గొప్పది. ఇంద్రియనిగ్రహంతో, తపస్సుతో, శౌచంతో, సత్యవ్రతంతో నీవు కోరిన కోరికని తీరుస్తున్నాను. నీ సోదరుడు తిరిగి జీవిస్తాడు. అని అనగానే 'వేదశర్మ' పైకి లేచాడు. యమధర్మరాజు ఇద్దర్నీ ఆశీర్వదించి అంతర్ధానమయ్యాడు. తిరిగి ప్రాణాలు పొందిన వేదశర్మ సోదరా! నాకేమైంది? తండ్రిగారు వాంఛించిన స్త్రీ ఎక్కడుంది? అని సోదరుణ్ణి ప్రశ్నించాడు. ధర్మశర్మ - వేదశర్మకి జరిగిందంతా వివరించాడు. ఇద్దరూ కలిసి ఆనందంగా తండ్రి దగ్గరకి వెళ్ళారు.

ధర్మశర్మ తండ్రితో పితృదేవా! ఇదిగో నా తపోబలంతో నా సోదరుడైన ' వేదశర్మని' బ్రతికించి తీసుకొచ్చాను స్వీకరించండి అని సంతోషంగా పలికాడు. తనకుమారుడి శక్తి సామర్థ్యాలు చూసిన శివశర్మ కి చాలా ఆనందం కలిగింది. అయితే దాన్ని బైటికి ప్రదర్శించకుండా అక్కడే ఉన్న విష్ణుశర్మ ని పిలిచి "కుమారా! నీవు ఇప్పుడే స్వర్గానికి వెళ్ళి ఇంద్రుడి దగ్గరున్న అమృత భాండాన్ని తీసుకురా"! ఎందుకంటే నీ సోదరుడు తీసుకొచ్చిన ఈ కాంత అమృతం కావాలని కోరుతోంది. మేమిద్దరం అమృతాన్ని త్రాగి సుఖభోగాలు అనుభవించా లనుకుంటున్నాం వెంటనే వెళ్ళు" అని ఆజ్ఞాపించాడు.

తండ్రి ఆజ్ఞని శిరసావహించిన విష్ణుశర్మ ధర్మాత్ముడైన శివశర్మకి నమస్కరించి తన తపోబలంతో పితృభక్తి పరాయణత్వం ద్వారా లభించిన దివ్యశక్తితో అంతరిక్షంలోకి ప్రవేశించి సరాసరి ఇంద్రలోకానికి వెళ్ళాడు. విష్ణుశర్మ ఎందుకు వచ్చాడో ఇంద్రుడికి తెలిసింది. అతడి ప్రయత్నాలకి విఘ్నాలు కల్పించాలని మేనకని ప్రయోగించాడు. మేనక విష్ణుశర్మ దగ్గరకొచ్చి "విప్రోత్తమా! ఎక్కడికి వేగంగా వెళుతున్నారు? కాస్త ఆగండి. ఈ దీనురాలిని కనికరించండి" అని కోరింది. విష్ణుశర్మ ఆమెని తిరస్కరించి దేవీ! నేను

www.sanatanadharm.com

# పద్మపురాణము

పితృదేవుల కార్యం కోసం వచ్చాను. దయచేసి నన్ను ఆటంకపరచవద్దు. నేను ఈ మాయోపాయాలకి లొంగను అని అన్నాడు.
మేనక తన ప్రయత్నం సఫలం కాలేదని ఇంద్రుడి దగ్గరకెళ్ళి చెప్పింది. అప్పుడు ఇంద్రుడు భయంకరమైన ఆకారం గల రాక్షసుల్ని మాయతో సృష్టించి విష్ణుశర్మ మీదకి పంపించాడు. అయితే విష్ణుశర్మ తన తపః శక్తితో వారందర్నీ నాశనం చేసాడు. తిరిగి ఎన్నో రకాలుగా విష్ణుశర్మ వెనుదిరిగి పోయేలా ప్రయత్నాలు చేసాడు ఇంద్రుడు. అలా ఎన్ని విఘ్నాలు కల్పించినా వాటన్నిటినీ అవలీలగా ఛేదించాడు విష్ణుశర్మ. చివరికి ఇవన్నీ ఇంద్రుడే చేయిస్తున్నాడని తెలుసుకున్న విష్ణుశర్మకి అతడిమీద ఆగ్రహం కలిగింది. వెంటనే అతన్ని ఇంద్రపదవి నుంచి భ్రష్టుణ్ణి చేయాలని సంకల్పించి శపించబోయాడు. విష్ణుశర్మ ఆంతర్యం గ్రహించిన దేవేంద్రుడు వెంటనే ఆయన దగ్గరకి పరుగెత్తి వచ్చి శరణువేడుకున్నాడు. "ఓ తపోనిధీ! దయామయా! నీ తపః శక్తి అమోఘం. నీ పితృభక్తి అనన్యం. నా తప్పుల్ని క్షమించు. నీకేం కావాలో కోరుకో ప్రసాదిస్తాను" అని సవినయంగా పలికాడు. "దేవేంద్రా! నేను పితృవాక్యపాలన కోసం ఇక్కడికి వచ్చాను. నా తండ్రి నీదగ్గరున్న అమృత భాండాన్ని తెమ్మని కోరాడు. దాన్నిచ్చినట్టైతే నేను తిరిగి వెళతాను. ఇదే నా కోరిక" అన్నాడు. ఇంద్రుడు ఎంతో సంతోషంగా అమృతభాండాన్ని తెచ్చి విష్ణుశర్మకి అందించాడు.
ఆ విధంగా ఇంద్రుడినుంచి అమృతాన్ని గ్రహించిన విష్ణుశర్మ సరాసరి తన తండ్రి దగ్గరకొచ్చి "పితృదేవా! ఇదిగో తీసుకోండి అమృతభాండం. మీ కోరిక ప్రకారం ఇంద్రుడి దగ్గర్నుంచి తీసుకొచ్చాను. దీన్ని తాగి మీరు రోగాలన్నిటినీ పోగొట్టుకొని నూతన యవ్వనాన్ని పొందండి" అని చెప్పి భాండాన్ని ఆయనకందించాడు. శివశర్మకి చాలా ఆనందం కలిగింది. తన పుత్రులందరూ ఒకర్ని మించి మరొకరు తమ పితృభక్తిని చాటుకున్నారని గ్రహించి వారందర్నీ పిలిచాడు. ప్రసన్నమైన మనసుతో "కుమారులారా! మీరంతా ఎలాంటి ఎదురు ప్రశ్న వేయకుండా పితృవాక్య పాలన చేశారు. మీ పితృభక్తి సకల జనాదరణీయం. మీకు ఏంవరం కావాలో కోరుకోండి" అని ప్రేమగా అన్నాడు.


అమరనాథ్ అమర్

# పద్మపురాణము



తండ్రి మాటలు విన్న వారంతా ఎంతోసంతోషించి "తండ్రీ! ముందుగా మరణించిన మా తల్లి తిరిగి బ్రతకాలి. ఆమె సంపూర్ణ ఆరోగ్య వంతురాలు కావాలి. రాబోయే జన్మల్లోకూడా మీరే మా తల్లిదండ్రులుగా ఉండాలి" అని కోరారు. 'శివశర్మ 'తథాస్తు' అనగానే వారి తల్లి పోయిన ప్రాణాల్ని తిరిగి తెచ్చుకుని వారి ముందు నిలబడింది. అది చూసి వారంతా ఎంతో ఆనందంతో తల్లిపాదాలపై పడి నమస్కరించారు. ఆమె వారందర్నీ ప్రేమగా ఆశీర్వదించింది. ఈ ఆనందంలో శివశర్మ "పుత్రులారా! ఇంకో వరాన్ని కోరుకోండి" అని అనగానే, తండ్రీ! నీకు మామీద దయ ఉంటే ఎలాంటి సంతాపాలూ లేని విష్ణుసంబంధమైన గోలోకాన్ని చేరేలా అనుగ్రహించండి" అని కోరారు.

శివశర్మ తన కుమారుల కోరిక విని పుత్రులారా! మీరు కోరినట్టే మీకిష్టమైన ఆ గోలోకానికి వెళ్ళండి అని అన్నాడు. అదే సమయంలో గోలోకం నుంచి శ్రీమన్నారాయణుడు అక్కడికి వచ్చి పుత్రులతో భార్యతో కలిసి వున్న శివశర్మతో "విప్రోత్తమా! నీ కుమారులెంతో ధన్యులు. తమ పితృవాక్యపాలనా ధర్మంతో నన్ను గెలిచారు. మీరంతా పరమపుణ్యాత్ములు. అందరూ నా లోకానికి రండి. మీకు స్వాగతం పులుకుతున్నా" అని అన్నాడు.

శ్రీహరి మాటలు విన్న శివశర్మ ప్రభూ! తమరి ఆహ్వానానికి ఎంతో కృతజ్ఞులం. ఈ నలుగురు పుత్రులూ విష్ణులోకానికి వెళ్ళాలని కోరుకుంటున్నారు. వీరిని పంపిస్తాను. నేను నా భార్య అయిదో కుమారుడైన ఈ సోమశర్మతో కలిసి కొన్నాళ్ళు ఇక్కడే గడుపుతాను అని అన్నాడు. శ్రీహరి సరేనని శివశర్మ నలుగు పుత్రుల్ని పిలిచి పునరావృత్తి రహితమైన మోక్షాన్ని వారికి ప్రసాదించాడు. వెంటనే ఆ నలుగురూ తమ శరీరాల్ని విడిచి శ్రీహరి దివ్యశరీరంలో లీనమైపోయారు. శ్రీహరి వారిని ఆశీర్వదించి అంతర్థానమయ్యాడు.

ఆ విధంగా శ్రీహరి ద్వారా తన నలుగురు పుత్రులు మోక్షం పొందిన తరువాత మహాజ్ఞాని అయిన శివశర్మ తన చిన్న కుమారుడు సోమశర్మతో ఇలా అన్నాడు. "కుమారా! నీవు కూడా నీ అన్నల్లాగానే పితృభక్తి పరాయణుడివి. ఇదిగో ఈ అమృత భాండాన్ని చాలా జాగ్రత్తగా కాపాడు.

www.sanatanadharm.com

# పద్మపురాణము



నేను నీ తల్లి తీర్థయాత్రలకి వెళ్ళి వస్తాం తిరిగి వచ్చేవరకూ జాగ్రత్త" అని చెప్పి వెళ్ళిపోయారు. ||అలా శివశర్మ సోమశర్మకి అమృతభాండాన్ని ఇచ్చి పది సంవత్సరాల పాటు నిరంతరాయంగా తపస్సు చేసాడు. అప్పటిదాకా సోమశర్మ రాత్రింబగళ్ళు / ఎంతో జాగ్రత్తగా ఆ భాండాన్ని కాపాడసాగాడు. కొన్నాళ్ళు గడిచాక శివశర్మ తిరిగి వచ్చాడు. అయితే మామూలుగా కాక ఒక కుష్ఠువ్యాధి పీడితుడిగా భార్యతో సహా వచ్చాడు. అన్నాళ్ళ తరువాత తిరిగి వచ్చిన తల్లి తండ్రులిద్దరూ కుష్టి వ్యాధి పిడితులుగా కనిపించటంతో సోమశర్మ ఎంతో దుఃఖించాడు. కర్మఫలాన్ని ఎవరైనా అనుభవించక తప్పదని తండ్రి చేసిన హితబోధ విని క్రమంగా వ్యాధిపీడుతులైన తల్లితండ్రులకి ఎంతో శ్రద్ధగా సేవలు చేయటం మొదలుపెట్టాడు. అయితే అతడి పితృభక్తిని సంపూర్ణంగా పరీక్షించాలని భావించిన శివశర్మ ఎన్నిరకాలుగా సేవలు చేస్తున్నా అతన్ని ఘోరంగా దూషిస్తూ కొడుతూ ఉండేవాడు. తండ్రి తనని ఎన్ని మాటలన్నా వాటిని సహిస్తూ పరమశాంతంగా వారికి సేవలు చేస్తున్నాడు సోమశర్మ.

ఇంత దీక్షగా పితృభక్తిని ప్రదర్శిస్తూ తనకి సేవలు చేస్తున్న సోమశర్మను చూసి శివశర్మ ఇలా అనుకున్నాడు. ఇతడి పితృభక్తిని మరోసారి పరీక్షించాలి అని. వెంటనే పుత్రుణ్ణి పిలిచి నాయనా! నీకు అమృతభాండాన్ని ఇచ్చాను కదా! దాన్ని తీసుకురా! నేటితో మా కర్మానుభవం పూర్తయింది. ఆ అమృతాన్ని త్రాగి మా రోగాన్ని పోగొట్టుకుంటాం" అని చెప్పి పంపాడు. అయితే తన దివ్యశక్తితో అమృతభాండంలో అమృతం లేకుండా చేసాడు.

సోమశర్మ సరాసరి అమృతం దాచిన గదిలోకి వెళ్ళి భాండలోకి చూడగా అందులో అమృతం కనిపించలేదు. అతడికి దుఃఖం ముంచుకు వచ్చింది. ఏం చేయాలో పాలుపోలేదు. ఇప్పుడు అమృతం లేదంటే తండ్రి దండిస్తాడు. ఎలా? ఏంచేయాలి? అని తీవ్రంగా విచారించాడు. ఒక్కక్షణం కళ్ళుమూసుకుని నేనేగనక పితృధర్మ పరిపాలకుడినైతే! నేను గనుక మాతాపితృ సేవా పరాయణుడినైతే, ఈ అమృతభాండం తిరిగి నిండుగాక" అని ప్రార్థించాడు. ఆశ్చర్యకరంగా అతడి సంకల్పశుద్ధికి ఆ అమృతభాండం నిండుగా కనిపించింది. అది చూసి ఆనందించి దాన్ని తీసుకెళ్ళి

అమరనాథ్ అమర్

www.sanatanadharmam.com

# పద్మపురాణము



తండ్రిగారికిచ్చాడు సోమశర్మ.
శివశర్మ సంతోషంగా అమృతాన్ని త్రాగి తన భార్యతో కూడా త్రాగించి దివ్య శరీరాల్ని పొందాడు. మహాతేజస్సుతో వెలిగిపోతున్న తల్లి తండ్రుల్ని చూసి భక్తిగా వారి పాదాలకి నమస్కరించాడు సోమశర్మ. శివశర్మ ఆనందంగా తన కుమారుణ్ణి ఆశీర్వదించి, పునరావృత్తి రహితమైన నారాయణుడి పరమపదానికి తన భార్యతో సహా వెళ్ళిపోయాడు.
సోమశర్మ ఆ విధంగా తన తల్లితండ్రులకి వీడ్కోలు పలికి తపస్సు చేయటం ప్రారంభించాడు. యోగమార్గం ద్వారా ఇంద్రియనిగ్రహాన్ని పెంపొందించుకుని కఠోరదీక్షతో తపస్సు చేస్తున్న సోమశర్మకి అంత్యకాలం సమీపించింది. అదే సమయంలో కొందరు రాక్షసులు అతడి దగ్గరకొచ్చారు. వారంతా అతడి సమీపంలో తాము చేసిన ఘోరకృత్యాల గురించి సంభాషించుకోవటం ప్రారంభించారు.
తీవ్రతపోదీక్షలో ఉన్న సోమశర్మకి మాటలు లీలగా వినిపించాయి. అవి అతడి హృదయంలో ముద్రించుకుపోయాయి. రాక్షసులంటేనే అతడికి భయం కలిగింది. వారినే స్మరిస్తూ హఠాత్తుగా ప్రాణాలు విడిచాడు.
ఆ విధంగా మృత్యు సమయంలో దైత్యుల్నే స్మరిస్తూ, వారి గురించే ఆలోచిస్తూ మరణించిన కారణంగా సోమశర్మ తిరిగి దైత్యకుల వర్ధనుడైన హిరణ్యకశిపుడికి కుమారుడుగా జన్మించాడు. అతడే ప్రహ్లాదుడు.
పూర్వకల్పంలో ప్రహ్లాదుడు దేవాసుర సంగ్రామంలో శ్రీహరి చేతిలో చంపబడ్డాడు. శ్రీహరితో యుద్ధం చేస్తూ ఆ ప్రహ్లాదుడు నారాయణుడి విశ్వరూపాన్ని దర్శించి ఆయన వాసుదేవతత్త్వాన్ని కూడా తెలుసుకోగలిగాడు. శ్రీహరి చేతిలో మరణిస్తూ తన పూర్వజన్మ గుర్తుకురాగా అయ్యో! నేనీనాడు మరణిస్తున్నానే. పూర్వజన్మలో నేను సోమశర్మనుకదా! ఇప్పుడీ రాక్షసజాతిలో పుట్టాను. నేను తిరిగి శ్రీహరి దివ్యలోకానికి ఎప్పుడు చేరుకోగలను" అని తలుస్తూ మరణించాడు.
యుద్ధంలో శ్రీహరి చేతిలో తన కుమారుడు మరణించాడన్న వార్త విని అతడితల్లి కమలాదేవి ఎంతో దుఃఖించింది. తీవ్రమైన పుత్రశోకంతో ఉన్న ఆమె దగ్గరకి ఒకనాడు నారదుడు వచ్చి అమ్మా! బాధపడకు. శ్రీహరిచేతిలో

www.sanatanadharm.com అమరనాద్ అమర్

# పద్మపురాణము

చంపబడ్డ నీ పుత్రుడు తిరిగి నీకే జన్మిస్తాడు. అదే లక్షణాలతో పుట్టే అతడికి ప్రహ్లాదుడనే పేరే పెట్టు. ఇది దేవరహస్యం జాగ్రత్త" అని చెప్పి వెళ్ళిపోయాడు. నారదుడు చెప్పిన విధంగానే కొన్నాళ్ళకి ప్రహ్లాదుడు అవే రూపురేఖలతో తిరిగి జన్మించాడు. పూర్వజన్మ వాసన ఫలితంగా చిన్నతనం నుంచి శ్రీహరి ధ్యానపరుడై విష్ణు సేవలో తరించాడు. తదనంతరకాలంలో శ్రీహరి నృసింహావతారాన్ని ధరించి అతడి తండ్రి హిరణ్యకశిపుణ్ణి వధించాడు. తరువాత మహాభక్తుడైన ప్రహ్లాదుడు నృసింహుడి అనుగ్రహంతో ఇంద్రపదవిని పొంది జ్ఞానస్వరూపుడై చివరికి శ్రీహరిలో ఐక్యమైపోయాడు.

### ధర్మోపాఖ్యానం:-

అన్ని లోకాలూ ధర్మం మీదే నిలుస్తున్నాయి. ధర్మం వల్లే నడుస్తున్నాయి. అయితే ఈ ధర్మరూపాన్ని ఎవరూ చూడలేదు. ఎందుకంటే ధర్మం అనేది ఎవరూ చూడలేనిది. సత్యస్వభావం కలిగింది. అలాంటి ధర్మాన్ని దేవదానవులు కూడా చూడలేకపోయారు. అయితే ఈ ధర్మ స్వరూపాన్ని దర్శించినవాడు అత్రి అనసూయల పుత్రుడైన దత్తాత్రేయుడు ఒకడే.

దత్తాత్రేయుడు దుర్వాసుడు ఇద్దరూ మహానుభావులు. ఉత్తమ గుణాలతో, ధర్మం, సత్యం, తపస్సు ఆచరించి ముల్లోకాలలో గొప్పవారుగా కీర్తిగాంచారు. వారిద్దరూ అరణ్యానికి వెళ్ళి కేవలం గాలినే ఆహారంగా స్వీకరిస్తూ పదివేల సంవత్సరాలు కఠోరదీక్షతో తపస్సుచేసారు. అయితే వారికి ధర్మం దర్శనమివ్వలేదు. ఇంకా కఠోరదీక్షతో తమ తపస్సుని కొనసాగించారు. అయినా ధర్ముడు కరుణించలేదు. అలా తపస్సు చేసీ చేసే దుర్వాసుడు కృశించిపోయాడు. ఆయనకి ధర్ముడి మీద ఆగ్రహం కలిగింది. అది గ్రహించిన ధర్ముడు వెంటనే తన నిజస్వరూపంతో వారిముందుకొచ్చాడు. తనతో పాటు సత్యం బ్రహ్మచర్యం తపస్సుల్ని కూడా వెంటబెట్టుకొచ్చాడు.

ధర్ముడితో పాటు ధర్మస్వరూపాలైన సత్యం - బ్రహ్మచర్యం - తపస్సు అనేవి బ్రాహ్మణులరూపంలో రాగా, 'దమం' ప్రాజ్ఞుడైన ద్విజుడి రూపంతో, 'నియమం' అనేది ప్రాజ్ఞుడి రూపంతో, 'దానం' అగ్ని హోత్రుడిగా దుర్వాసుడి దగ్గర కొచ్చాయి. వీరితో పాటూ క్షమా, శాంతి, లజ్జ, అహింస, స్వచ్ఛత, అనేవి స్త్రీల రూపంతో రాగా, బుద్ధి, ప్రజ్ఞ, దయ, శ్రద్ధ, మేధ, సత్కృతి, శాంతి,

www.sanatanadharm.com అమరనాథ్ అమర్

# పద్మపురాణము



పంచయజ్ఞాలు, పవిత్రమైన సాంగవేదాలు స్వస్వరూపాన్ని ధరించి అక్కడికి వచ్చాయి. అలాగే మహాపుణ్యప్రదమైన అగ్న్యాధానాదులు, అశ్వమేధాది యాగాలు రూపలావణ్యాలతో సర్వాలంకార భూషితులై, దివ్యాభరణాలు ధరించి, దివ్యగంధాలు పూసుకుని, చక్కని తేజస్సుతో విచ్చేసాయి. ఈ విధంగా ధర్మడు సపరివారంగా దుర్వాసుడి సమీపానికి వచ్చాడు.
ధర్ముడు నెమ్మదిగా దుర్వాసుణ్ణి సమీపించి మహర్షీ! తపోధనులైన మీరు ఎందుకోపం తెచ్చుకుంటున్నారు.
క్రోధోహినాశయచేయః తపఏవ న సంశయః |
సర్వనాశకరస్తస్మా త్రోధం తత్ర వివర్జయేత్ ॥
(శ్లో॥70,అధ్యా-12)
కోపం శ్రేయస్సుని తపస్సుని నశింపచేస్తుంది. అంతేకాదు అన్ని పుణ్యకర్మల్ని నశింపచేస్తుంది. కనుక కోపాన్ని ప్రయత్న పూర్వకంగా విడిచిపెట్టాలి. ఓ విప్రోత్తమా! దయచేసి శాంతించు. నీవు చేసిన తపఃఫలం చాలా గొప్పది అని అన్నాడు. ధర్ముడు పలికిన మాటలు విని దుర్వాసమహర్షి శాంతించాడు. తనకి హితబోధ చేసిన పురుషుణ్ణి చూసి "మహాత్మా! తమరెవరు? ఇక్కడికెందు కొచ్చారు? చక్కని రూపలావణ్యాలతో ప్రకాశిస్తున్న ఈ ఏడుగురు యువతులు ఎవరు? అని ప్రశ్నించాడు.
ధర్ముడు తనతో వచ్చిన వారిని దుర్వాసమహర్షికి పరిచయం చేస్తూ వారి గురించి ఇలా చెప్పాడు.

1. బ్రహ్మచర్యం : సర్వతేజస్సమన్వితుడు, దండహస్తుడు, ప్రసన్న స్వరూపుడు, కమండలం ధరించిన బ్రాహ్మణుడు.
2. సత్యం : కపిలవర్ణుడు, పింగళాక్షుడు, దివ్యతేజోమతుడు.
3. తపస్సు : అగ్నిలాంటి తేజస్సుతో వెలుగొందేవాడు.
4. దమము : ప్రసన్నమైన వాక్కు కలిగినవాడు, దీప్తిమంతుడు, సకల ప్రాణుల్నీ దయతో చూసేవాడు, అందర్నీ ఎప్పుడూ పోషించేవాడు.
5. నియమం : జటాధారి, కఠినుడు, పింగళవర్ణుడు, అతితీవ్ర స్వభావుడు, ఖడ్గహస్తుడు, పరమశాంతుడు, నిత్యక్రియాశీలుడు.

# పద్మపురాణము



**6. శౌచం :** కాంతిమంతుడు, స్ఫటికంలా స్వచ్ఛమైనవాడు, నీటితో నిండిన కమండలం ధరించినవాడు, దంతకాష్ఠధరుడు, ద్విజుడు. మహానుభావా! వీరితో పాటు వచ్చిన స్త్రీలు ఎవరంటే వారి గుణగణాలు కూడా చెబుతున్నా విను-

**1. శుశ్రూష :** మహాసాధ్వి, సత్యభూషణురాలు, సర్వాభరణాలతో అలంకరించబడింది.

**2. గౌరి :** అతిధీరురాలు, ప్రసన్నమైన అంగాలు కలిగింది.

**3. ధాత్రి :** చిరునవ్వు ముఖం కలిగింది, పద్మాన్నిచేతిలో ధరించింది.

**4. క్షమ :** పద్మనేత్ర, సుపద్మిని, దివ్యాభరణాలు ధరించినది.

**5. శాంతి :** పరమశాంతరూపిణి, సుప్రతిష్టితురాలు, ఎన్నో మంగళాలు కలిగించేది, జ్ఞానస్వరూపిణి.

**6. అహింస :** మితభాషిణి, క్షమాయుక్త, పద్మాసనా, శ్యామవర్ణ.

**7. తపస్విని :** తప్తకాంచన వర్ణాంగి, సుప్రసన్నురాలు, జ్ఞానభావం కలిగినది.

**8. శ్రద్ధ :** ముక్తాభరణాలతో శోభించేది, పరిశుద్ధురాలు.

**9. లోకమాత :** రూపవతి, సుస్థితురాలు, చారుమంగళ.

**10. మేధ :** యశస్విని, పీనశ్రోణి, పయోధర, గౌరవర్ణం కలది.

**11.మనస్విని :** హంసలాగా తెల్లనిది, చంద్రుడిలాగా స్వచ్ఛమైనది.

**12.ప్రజ్ఞ :** పద్మాన్ని పుస్తకాన్ని ధరించేది, ఎప్పుడూ ప్రకాశించేది.

**13. దయ :** లాక్షారస వర్ణం కలిగినది, ప్రసన్నచిత్తురాలు. ఈమెప్పుడూ పీతాంబరాలతో శోభిస్తూ ఉంటుంది. ఈమే ముల్లోకాలనీ పోషించేది. లోకాలన్నిటికీ ఉపకారం చేస్తుంది. ఈ దేవి గుణగణాలనే అందరూ కీర్తిస్తుంటారు. ఈమే దయ.

**ఓ మహర్షి!** ఈ 'దయ' నాతల్లి. వృద్ధురాలు, గొప్పతపస్విని. నేను ధర్ముడిని ధర్మపురుషుణ్ణి. ఇక నీవు శాంతించు" అని అన్నాడు.

దుర్వాసుడు ధర్ముడి మాటలు విని "ఓ ధర్మపురుషా! మంచిది. తమరు నా దగ్గరకి ఎందుకు వచ్చారు? నేను మీకేమి చేయాలో చెప్పండి" అన్నాడు.

మహానుభావా! ఎందుకు నా మీద కోప్పడుతున్నావు? నీకు నేనేం అప్రియం చేసాను? నీకు చెప్పాలనిపిస్తే కారణం చెప్పు? అన్నాడు ధర్ముడు.

www.sanatanadharm.com

# పద్మపురాణము

ధర్మపురుషా! నాకు కోపం రావటానికి తగిన కారణం వుంది చెబుతాను విను. నేను చాలా కష్టపడి దయ-శౌచాలతో నా శరీరాన్ని పరిశుద్ధం చేసుకున్నాను. ఒక లక్ష సంవత్సరాలు కఠోరంగా తపస్సుచేసాను. అలాంటి నాకు దర్శన మివ్వటానికి ఇంతకాలం వేచి ఉండేలా చేశావు. నిజంగా నీకు నామీద దయలేదు. అందుకే నీమీద కోపం వచ్చింది. అందుకే నిన్ను శపించాలనుకున్నాను" అని అన్నాడు దుర్వాసుడు.

మహానుభావా! నేను నశిస్తే ఈ లోకమంతా నశిస్తుంది. నీ బాధకి గల మూలకారణాన్ని నేను తొలగిస్తాను. ఆ తరువాత సత్యం విడిచిపెడితే సుఖాన్ని కూడా ఇస్తాను.

పాపో యం సుఖమూలస్తు పుణ్యం దుః ఖేన లభ్యతే |
పుణ్యమేవం ప్రకుర్వాణః ప్రాణాప్రాణాన్విముంచతి

సుఖానికి మూలం పాపం. దుఃఖం వల్లనే పుణ్యం లభిస్తుంది. ఈ విధంగా పుణ్యాల్ని ఆచరించేవాడు ప్రాణాల్ని తృణప్రాయంగా విడిచిపెడతాడు. నీకు ఇహపరాలలో గొప్ప సుఖం కలిగేలా చేస్తాను.

ముందు సుఖాన్ని పొందినవాళ్ళే తరువాత దుఃఖాన్ని కూడా పొందుతున్నారు. ఈ దేహాన్ని విడిచినప్పటికీ సుఖదుఃఖాల్ని మరో శరీరంతో పొందుతున్నారు.

యేనకాయేన పాపాశ్చ సంచరంతిహ పాతకమ్ |
తేన పీడాం సహంత్యేవ పాతకస్య హి తత్ఫలం |
(శ్లో।।118,అధ్యా-12)

పాపాత్ములు ఏ శరీరంతో పాపం చేస్తారో అదే శరీరంతో బాధలు అనుభవిస్తారు. అది వారు చేసిన పాపానికి ఫలం" అని ధర్ముడు దుర్వాసుడికి హితబోధ చేసాడు. అంతా విన్న దుర్వాసుడు తన పట్టు విడవకుండా "ఓ ధర్మపురుషా! నీవెన్ని చెప్పినా నా కోపం పూర్తిగా నశించటం లేదు. కనుక నీకు శాపం ఇవ్వాలనే భావిస్తున్నాను" అని అన్నాడు.

మహర్షీ! నీకు నా చర్యవల్ల కోపం వస్తే దయచేసి క్షమించు. ఒకవేళ నన్ను క్షమించ లేకపోతే దాసీపుత్రుడిగా చేయి లేదా రారాజుని చేయి. రెండూ కాకపోతే ఛండాలుడిగానైనా మార్చు. బ్రాహ్మణులు వినయంతో ఉండేవారి మీద ఎప్పుడూ ప్రసన్నత చూపరుకదా!" అని విన్నవించాడు.

www.sanatanadharm.com
అమరనాథ్ అమర్

# పద్మపురాణము




పురాణ పురుషుడు (పద్మపురాణం - ఆదిఖండము)
మత్స్య పురాణము (మెదడు)
బ్రహ్మ పురాణము (శిరస్సు)
స్కంద పురాణము(వెంట్రుకలు)
విష్ణు పురాణము (కుడి భుజము)
శివ పురాణము (ఎడమ భుజము)
వామన పురాణము (చర్మము)
పద్మ పురాణము (హృదయము)
బ్రహ్మాండ పురాణము (ఎముకలు)
గరుడ పురాణము (మజ్జ)
కూర్మ పురాణము (వెన్ను)
నారద పురాణము (బొడ్డు)
భాగవతము (తొడలు)
భవిష్య పురాణము (కుడి మోకాలు)
బ్రహ్మవైవర్త పురాణము (ఎడమ మోకాలు)
లింగ పురాణము (కుడి చీలమండ)
వరాహ పురాణము (ఎడమ చీలమండ)
మార్కండేయ పురాణం (కుడిపాదం)
అగ్ని పురాణం (ఎడమ పాదం)





# పద్మపురాణము



ఆ భయంతోనే వణుకుతూ నృసింహరూపుడైన శ్రీహరిని ఇలా స్మరించాడు.

## సోమశర్మ చేసిన శ్రీహరి స్తవం

ఇంద్రనీల ప్రతీకాశం పీతవస్త్ర మహౌజసమ్ |
శంఖచక్రధరం దేవం గదా పంకజధారిణమ్ ||1
మహామౌక్తిక హారేణ ఇందువర్ణానుకానిణా
కౌస్తుభేనాపి రత్నేన ద్యోతమానం జనార్దనమ్ ||2
శ్రీ వత్సాంకేన దివ్యేన హృదయం యస్యరాజతే |
సర్వాభరణ శోభాంగం శతపత్ర నిభేక్షణమ్ ||3
సుస్మితాస్యం సుప్రసన్నం రత్నధామాభిశోభితమ్ |
భ్రాజమానం హృషీకేశం ధ్యానం తేన కృతం ధ్రువమ్ || 4
త్వమేవ శరణం కృష్ణ ! శరణాగతవత్సల |
నమోస్తు దేవదేవాయ కింమే భయంకరిష్యతి ||5
యస్యోదరే త్రయోలోకాః సప్తచాన్యే మహాత్మనః |
శరణం తం ప్రపన్నో స్మి క్వాస్తే భయం మమైవహి ||5
యస్మాద్భయాః ప్రవర్తన్తో కృత్యాదిక మహాబలాః |
సర్వభయ ప్రహర్తారం తమస్మి శరణం గతః || 7
పాతకానాంతు సర్వేషాం దానవానాం మహాభయమ్ |
రక్షకో విష్ణు భక్తానాం తమస్మి శరణం గతః || 8
వృందారకాణాం సర్వేషాం దానవానాం మహాత్మనామ్ |
యో గతిః కృష్ణభక్తానాం తమస్మి శరణం గతః || 9
అభయో భయనాశాయ పాపనాశాయ జ్ఞానవాన్ |
ఏకశ్చ బ్రహ్మరూపేణ తమస్మి శరణం గతః || 10
వ్యాధీనాం నాశకాయైయ య ఔషధస్వరూపవాన్ |
నిరామయో నిరానంద స్తమస్మి శరణం గతః ||11
అచల శ్చాల యేల్లోకా నపాపో జ్ఞానమేవచ |
తమస్మి శరణం ప్రాప్తో భయంకింమే కరిష్యతి || 12
సాధూనాం చాపి సర్వేషాం సాలకోయోహ్యనామయః |
పాతివిశ్వం చ విశ్వాత్మా తమస్మి శరణం గతః || 13

www.sanatanadharm.com

# పద్మపురాణము

యోమే మృగేంద్రరూపేణ భయందర్శ యత్యా గ్రతః |
తమహం శరణం ప్రాప్తో నరసింహం భయాపహమ్ ।। 14
మదమత్తో మహాకాయో వనహస్తీ సమాగతః |
గజలీలాగతిం దేవం శరణాగతవత్సలమ్ ||15
గజాస్యం జ్ఞానసంపన్నం సపాశాంకుశధారిణమ్ |
కాలాస్యం గజతుండం చ శరణం సుగత్యో స్మ్యహమ్ ।। 16
హిరణ్యాక్ష ప్రహర్తారం వారాహం శరణం గతః |
వామనం తం ప్రపన్నో స్మి శరణాగతవత్సలమ్ ||
హ్రస్వాస్తు వామనాః కుబ్జాః ప్రేతాః కూష్మాండకాదయః ।17
మృత్యురూపధరాస్సర్వే ధర్మయంతి భయం మమ । ||
అమృతం తం ప్రపన్నో స్మి కిం భయంమే కరిష్యతి ।। 18
బ్రహ్మాణ్యో బ్రహ్మాదో బ్రహ్మా బ్రహ్మాజ్ఞానమయో హరిః |
శరణం తం ప్రపన్నో స్మిం కిం మే కరిష్యతి ||19
అభయో యోహి జగతః భీతిఘ్నో భీతిదాయకః |
భయరూపం ప్రపన్నో స్మి భయం కిం మే కరిష్యతి || 20
తారకస్సర్వలోకానాం నాశకస్సర్వ పాపినామ్
తమహం శరణం ప్రాప్తో ధర్మరూపం జనార్ధనమ్ ।। 21
సురారణం యోహిరణే వపుర్ధారయతే ద్భుతమ్
శరణం తస్య గంతాస్మి సదా గతిరయం మమ ।। 22
ఝుంఝూవాతో మహాచండో వపుర్ధయతిమే భృశం |
శరణం తం ప్రపన్నో స్మి సదాగతి రయం మమ ।। 23
అతి శీతం చాతి వర్షా అత పస్తాపదాయకః |
ఏషాం రూపేణ యో దేవ సస్యాహం శరణం గతః ।। 24
కాలరూపా అమీప్రాప్తా భయదా మమ చాలకాః
ఏషాం శరణం ప్రపన్నో స్మి హరేస్స్వరూపిణం సదా ।। 25
యం సర్వదేవం పరమేశ్వరంహి నిష్కేవలం జ్ఞానమయం ప్రదీపమ్ |
వదంతి నారాయణ మాదిసిద్ధం సిద్ధేశ్వరం తం శరణం ప్రపద్యే ||26

www.sanatanadharm.com

# పద్మపురాణము



ఇతిధ్యాయం స్తువన్నిత్యం కేశవం క్లేశనాశనమ్
భక్త్యాతేన సమానీత స్తదాత్మ హృదయే హరిః ।। 27
(శ్లో।।13-40,అధ్యా-19)

ఈ విధంగా సోమశర్మ చేసిన శరణఘోష విని నారాయణుడు సంతోషించి ప్రత్యక్షమయ్యాడు. ఓ సోమశర్మా! ధ్యానం చాలించు లే! నేను శ్రీహరిని, ఏం కావాలో పలికిన మాటలు విన్న సోమశర్మ ధ్యానం నుంచి కళ్ళు తెరిచి, దివ్యలక్షణ సంశోభితుడై, పితాంబరధారియై, శంఖచక్ర గదాపద్మాలంకృతుడై వెలుగొందుతున్న శ్రీహరి దివ్యమంగళాకారాన్ని దర్శించాడు. కోటిసూర్య సమప్రభుడైన ఆయనకి నమస్కరించి, తన భార్యతో కూడా నమస్కరింపచేసి ఇలా ప్రార్థించాడు.

మాధవా! జయం, మానదా జయం. యోగేశా! యేగేంద్రా జయం యజ్ఞపతీ! యజ్ఞఘ్న! యజ్ఞేశా! శాశ్వతా! సర్వాంతర్యామీ ! జయం. సర్వేశ్వరా! అనన్త! యజ్ఞరూపా! నీకు నమస్కారం. జ్ఞానవంతులలో శ్రేష్ఠుడా! జ్ఞాననాయకా! జయం అన్నీ ఇచ్చువాడా సర్వజ్ఞుడా! సర్వసృష్టికర్తా జయం. జీవస్వరూపా! ఈశా! మహాజీవరూపా! నీకు నమస్కారం, ప్రజ్ఞాప్రదుడా! ప్రజ్ఞాస్వరూపా! ప్రాణప్రదా జయం. పాపఘ్న! పుణ్యేశా! పుణ్యపతీ! హరీ ! జయం. జ్ఞానస్వరూపా! ఈశా! జ్ఞానగమ్యా! నీకు నమస్కారం. పద్మప్రతాక్ష పద్మనాభా! నీకు నమస్సులు. గోవిందా! గోపాలా! శంఖధరా! పవిత్ర చక్రధరా! అవ్యక్తా! వ్యక్తరూపా! నీకు నమస్కారం. విక్రమముతో శోభించు దివ్యదేవా! విక్రమనాయకా! లక్ష్మీవిలాసాంగ! వేదమయా. నీకు నమస్కారంలు. పరాక్రమముతో శోభించు దివ్యదేహము కలవాడా! జయం జయం. ఉద్యమదాయకా! ఉద్యమ కాలరూపా! ఉద్యమ స్వరూపా! జయం. ఉద్యమశక్తా! ఉద్యమత్రయధారకా! యుద్ధోద్యమ ప్రవృత్తి కలవాడా జయం. ధర్మరూపా నీకు నమస్కారం. హిరణ్యరేతస్కా, అతితేజస్స్వరూపా! సర్వతేజోమయా! నమస్కారం. దైత్యుల తేజమును హరించువాడా! పాపుల తేజమును హరించువాడా,

# పద్మపురాణము



గోబ్రాహ్మణహితమును కూర్చువాడా! పరమాత్మా! నీకు నమస్కారం.
హుతభుక్కునకు హవ్యవాహునకు, కవ్యవహునకు స్వధారూపునకు
నమస్కారం. స్వాహారూపునకు, యజ్ఞునకు పావనునకు నమస్కారం.
శారఙ్గహస్తునకు, హరికి, పాపహారికి నమస్కారం. సదసత్పేరకునకు
విజ్ఞానశాలికి, వేదస్వరూపునకు పావనునకు నమస్కారం. హరికేశునకు
సర్వక్లేశహరునకు, కేశవునకు పరునకు విశ్వధారికి నమస్కారం.
కృపాకరునకు హర్షమయునకు అనన్తునకు శుద్ధునకు క్లేశనాశికి నమస్కారం.
ఆనందరూపునకు, దివ్యునకు దివ్యరూపునకు, రుద్రులచే నమస్కరించబడు
పాదములు కలవానికి బ్రహ్మచే నమస్కరించబడు ఆబీపదములు కలవానికి
నమస్కారం. ఓంకారునకు, శుద్ధునకు, అచలునకు నమస్కారం. వ్యాప్తికి
వ్యాపకునకు సర్వ వ్యసనహారికి వరాహునకు, మహాకూర్మరూపునకు
నమస్కారం. వామనరూపికి, నరసింహరూపికి, మహాత్మునకు, దివ్యునకు,
సర్వక్షత్రవధగావించిన పరశురామునకు నమస్కారం. శ్రీకృష్ణునకు, బుద్ధునకు,
మ్లేచ్ఛనాశకునకు నమస్సులు. కపిలబ్రాహ్మణునకు, హయగ్రీవ భగవానునకు
నమస్కారం. వ్యాసరూపునకు సర్వమయునకు నమస్కారం.

ఈ విధంగా హృషీకేశుడికి నమస్కరించి జయజయధ్వానాలు చేయగానే
శ్రీహరి ఎంతో ఆనందించి ప్రసన్నుడై అతడి ముందు నిల్చి వరం
కోరుకోమన్నాడు. స్వామి మాటవిని సోమశర్మ "ప్రభూ! తమరు నామీద
దయచూపి నా వంశాన్ని తరింపచేసే వాణ్ణి, విష్ణుభక్తి తత్పరుణ్ణి,
పుణ్యభావాలు కలిగినవాడిని, దాతగా వుండే వాడిని, సకల సద్గుణ
సంపన్నుడైన పుత్రుణ్ణి ప్రసాదించండి" అని కోరాడు.

సోమశర్మ కోరిక విన్న శ్రీహరి ఆ కోరిక చాలా ధర్మ బద్ధమైందని గ్రహించి
"విప్రోత్తమా! నీ కోరిక ఫలించుగాక! నా అనుగ్రహంతో నా వంశాన్ని
తరింపచేసే 'సువ్రతుడు' అనే పుత్రుడు నీకు జన్మిస్తాడు.

నీవు కూడా ఎన్నో పుణ్యాలు చేసిన కారణంగా దివ్యమానుష
భోగాలనుభవిస్తావు" అని పలికి అదృశ్యమయ్యాడు.

ఇక ఆనాటి నుంచీ సోమశర్మ తన భార్య సుమనతో కలిసి రేవా తీరంలో
www.sanatanadharm.com అనువాదం అమర్
ఉన్న అమరకంటక క్షేత్రంలో స్థిరపడి ఎన్నో దానధర్మాది కార్యక్రమాల్ని

# పద్మపురాణము



చేస్తున్నారు. కొన్నాళ్ళకి శ్రీహరి అనుగ్రహంతో ఆ దంపతులకి ఆయన చెప్పినట్టుగానే సువ్రతుడనే బాలుడు ఉదయించాడు.

### అంగుడు చేసిన వాసుదేవస్తుతి

పూర్వం అంగుడునేవాడు శ్రీహరి గురించి తపస్సు చేసి ఉత్తముడైన పుత్రుణ్ణి వరంగా పొందాలని భావించాడు. వెంటనే భూమండలంలో మహోన్నతమైనది, సకల దేవతలకీ నివాస స్థానమైనది, అందమైన లతలతో, వనాలతో, పూలతోటలతో ప్రకాశించేది అయిన మేరు పర్వత శిఖరాన్ని చేరుకున్నాడు. పవిత్రమైన ఆ పర్వత శిఖరం మీద పరమపావని అయిన గంగానది ప్రవహిస్తోంది. ఋషులు, మునులు నిత్యం సేవించే ఆ గంగాతీరం దగ్గరకి అత్రిముని పుత్రుడైన 'అంగుడు' చేరుకున్నాడు. అక్కడే ఒక ఆశ్రమాన్ని ఏర్పర్చుకుని ఇంద్రియనిగ్రహంతో హృదయంలో హృషీకేశుణ్ణి నిలిపి త్రికరణ శుద్ధిగా ధ్యానం చేయటం ప్రారంభించాడు.

ఆ విధంగా శ్రీహరి గురించి ధ్యానిస్తున్న అంగుడు సకలజీవరాసుల్లో వాసుదేవుణ్ణి దర్శించసాగాడు. అలా వంద సంవత్సరాలు గడిచిపోయింది. అతడి తపస్సుకి ఎన్నో రకాల విఘ్నాలు వచ్చినప్పటికీ వాటన్నిటినీ నృసింహుడి అనుగ్రహంతో ఛేదించి తన తపస్సుని కొనసాగించాడు. ఇలా కఠోరదీక్షతో సాధన చేస్తున్న అంగుడి చిత్తశుద్ధికి మెచ్చిన వాసుదేవుడు ఒక శుభమూహూర్తంలో అతడికి ప్రత్యక్షమయ్యాడు. జగన్నాథుడైన వాసుదేవుడి దర్శనంతో పులకించి పోయిన 'అంగుడు' ఆ దివ్యమంగళాకారుడైన వాసుదేవుణ్ణి పవిత్రమైన మాటల్లో ఇలా స్తుతించాడు.

**వాసుదేవస్తుతి:-**

త్వంగతి స్సర్వభూతానాం భూతభావన పావన!
భూతాత్మా సర్వభూతేశ నమస్తుభ్యం గుణాత్మనే ।। 1
గుణరూపాయ గుహ్యాయ గుణాతీతాయతే నమః ।
గుణాయ గుణకర్తేచ గుణాఢ్యాయ గుణాత్మనే ।।2
భవాయ భవకర్తేచ భక్తానాం భవహారిణే
భవోద్భవాయ గుహ్యాయ నమో భవవినాశినే ।।3


అమరానాథ్ అమర్

# పద్మపురాణము

యజ్ఞాయ యజ్ఞరూపాయ యజ్ఞేశాయ నమో నమః
యజ్ఞకర్మ ప్రసజ్ఞాయ నమశ్శబ్ధధరాయచ ॥ 4
నమో నమో హిరణ్యాయ నమో రధాంగధారిణే ।
సత్యాయ సత్యభావాయ సర్వసత్యమయాయచ ॥ 5
ధర్మాయ ధర్మకర్తేచ సర్వ కర్తేచతే నమః ।
ధర్మాజ్ఞాయ సువీరాయ ధర్మాధారాయతే నమః ॥ 6
నమః పుణ్యాయ పుత్రాయ హ్య పుత్రాయ మహాత్మనే
మాయామోహ వినాశాయ సర్వమాయా కరాయతే ॥ 7
మాయాధరాయ మూర్తాయ త్వమూర్తాయ నమో నమః
సర్వమూర్తిధరాయైవ శఙ్కరాయ నమో నమః ॥ 8
బ్రహ్మణే బ్రహ్మరూపాయ పరబ్రహ్మ స్వరూపిణే
నమస్తే సర్వధామ్నేచ నమో ధామధరాయచ ॥9
శ్రీపతే శ్రీనివాసాయ శ్రీధరాయ నమో నమః ।
క్షీరసాగరవాసాయ చామృతాయచతే నమః ॥ 10
మహాపద్మాయ ఘోరాయ మహాప్రజ్ఞాపరాయచ
అక్రూరాయ ప్రమేధ్యాయ మేధ్యానాం పతయే నమః ॥11
అనన్తాయ హ్య శేషాయ చానఘాయ నమో నమః ।
ఆకాశస్య ప్రకాశాయ పక్షిరూపాయతే నమః ॥ 12
హుతాయ హుతభోక్త్రేచ హవీరూపాయతే నమః
బుద్ధాయ బుద్ధరూపాయ సదా బుద్ధాయతే నమః ॥ 13
నమో హవ్యాయ కవ్యాయ స్వధాకారాయతే నమః ।
బుద్ధాయ బుద్ధరూపాయ సదా బుద్ధయతే నమః॥ 14
వ్యాసాయ వాసవాయైవ వసురూపాయతే నమః ।
వాసుదేవాయ విశ్వాయ వహ్నిరూపాయతే నమః ॥ 15
హరయే కేవలాయైవ వామనాయ నమోనమః ।
నమో నృసింహదేవాయ సత్త్వపాలాయతే నమః ॥ 16
నమో గోవిన్దగోపాయ నమ ఏకాక్షరాయచ నమః ।
స్వర్వాక్షరాయైవ హంసరూపాయతే నమః ॥ 17

www.sanatanadharm.com

అమరానాథ్ అమర్

# పద్మపురాణము



త్రితత్త్వాయ నమస్తుభ్యం పంచతత్త్వాయతే నమః |
పంచవింశతితత్త్వాయ తత్వాధారాయవై నమః ।। 18
కృష్ణాయ కృష్ణరూపాయ లక్ష్మీనాధాయతే నమః |
నమః పద్మపలాశాక్ష అనన్దాయ పరాయచ ।। 19
నమో విశ్వంభరాయైెయ పాపనాశాయవై నమః |
నమః పుణ్యసుపుణ్యాయ సత్యధర్మాయతే నమః ||20
నమో నమశ్శాశ్వత అవ్యయాయ నమో నమస్సర్వ నభోమయాయ |
శ్రీపద్మనాభాయ మహేశ్వరాయ నమామితే కేశవ పాదపద్మమ్ ।। 21
ఆనన్ద కన్ద కమలాప్రియ వాసుదేవ సర్వేశ ఈశ మధుసూదన దేహిదాస్యమ్ ।
పాదౌ నమామి తవ కేశవ జన్మ జన్మ కృపాం కురుష్వ మమశాస్త్రిద శంఖపాణే
|| 22
సంసారదారుణహుతాశన తాపదగ్ధం పుత్రాది బంధుమరణైర్బ హుశోకతాపైః|
జ్ఞానాంబుదేన మమప్లావయ పద్మనాభ దీనస్య మచ్ఛరణరూప భవస్వనాధ
।।23
(శ్లో।।32-54,అధ్యా-32)

ఈ విధంగా మహాత్ముడైన అంగుడు చేసిన స్తుతికి ఎంతో సంతోషించిన శ్రీహరి జగన్మంగళాకారమైన తన దివ్యరూపాన్ని అంగుడికి చూపించాడు. "ఓ విప్రోత్తమా! నీకేం వరం కావాలో కోరుకో" అని పలికాడు. అందుకు అంగుడు ఆనందించి 'స్వామీ! పురుషోత్తమా! పరంధామా! పరాత్పరా! నేను నీ దాసుణ్ణి. నాకు యోగ్యుడైన పుత్రుణ్ణి ప్రసాదించు. అతడు ఇంద్రుడిలా లోకరక్షకుడు కావాలి. సకల దేవతలకీ ప్రియుడవ్వాలి. ధర్మ తేజస్సుతో దేవ బ్రాహ్మణులందరిచేతా గౌరవించబడాలి. యోగిశ్రేష్ఠుడు, ఉత్తముడు కావాలి" అని కోరాడు.

శ్రీహరి అంగుడి కోరికని విని 'తథాస్తు' అంగరాజా! నీ కోరికలన్నీ తీరుతాయి. నీవు కోరిన గుణగణాలతోనే నీకు పుత్రుడు జన్మిస్తాడు అని చెప్పి అంతర్థానమయ్యాడు. తరువాత కొంత కాలానికి అంగుడు సునీథ అనే కన్యని వివాహం చేసుకున్నాడు. ఆ దంపతులకి శ్రీహరి అనుగ్రహంతో సర్వశుభలక్షణ సంశోభితుడైన 'వేనుడు' అనే కుమారుడు జన్మించాడు.

www.sanatanadharm.com

# పద్మపురాణము

దాన మాహాత్మ్యం:-

నిత్యం - నైమిత్తికం - కామ్యం - ప్రాదుకం అని దానాలు నాలుగు విధాలుగా ఉంటాయి. ఈ దానాలు చేయటానికి తగిన సమయాలు కూడా శాస్త్రాల్లో చెప్పబడ్డాయి.

1. నిత్యదానం : సూర్యోదయ కాలంలో చేసే దానం సకల పాపాలనీ హరిస్తుంది. ఎందుకంటే సూర్యోదయకాలంలో ఘోరమైన అంధకారం నశిస్తుంది. ఆకాశంలో సూర్యభగవానుడు దివ్య తేజస్సుతో ప్రకాశిస్తుంటాడు. ఆయన దివ్య తేజస్సుతో దహించబడి పాపాలన్నీ భస్మమైపోతాయి.
ఉదయించే సూర్యుణ్ణి చూసి ఏ దానం చేసినా అతడికి నిత్యం పుణ్యం వృద్ధి చెందుతూనే ఉంటుంది. ఉదయం పూట దానం చేయాలనుకునేవాడు ముందుగా స్నానంచేసి దేవ పితృదేవతల్ని అర్చించి ఆ తరువాతే దానం చేయాలి. యోగ్యుడైనవాడికి తన శక్తికి తగినవిధంగా పవిత్రమైన మనసుతో అన్నం, పాలు, పళ్ళు, పూలు, వస్త్రాలు, తాంబూలం, భూమి, బంగారం, లాంటివి దానం చేసేవాడికి వచ్చే పుణ్యం అనంతం. అదేవిధంగా మధ్యాహ్నం చేసే దానంకూడా ఉత్తమమైనదే. మధ్యాహ్నం పూట ఆహారం పానీయాలు, లేపనం, గంధం, కుంకుమ, కర్పూరం, వస్త్రాలంకార సహితంగా దానం చేసినవాడికి భోగభాగ్యాలు ప్రసాదించబడతాయి.

త్రికాలెష్వపిదాతవ్యం దానమేవం చ న సంశయః |
శూన్యం దినం నకర్తస్య మాత్మనో హితమచ్ఛతా |
(శ్లో।।59,అధ్యా-39)

శ్రేయస్సుని కోరుకునేవాడు మూడు కాలాల్లో దానం చేయాలి. ఈ విషయంలో ఎలాంటి సందేహం పడక్కర్లేదు. తనకి హితం కావాలని కోరుకునేవాడు దానం చేయనిరోజు తనకి ఉండకుండా ఉండేలా చూసుకోవాలి. అనగా ప్రతిరోజూ ఏదో ఒకటి దానం చేయాలి.

దానం చేసినవాడు ఆ దానప్రభావం వల్ల మహాజ్ఞానాన్ని ఎన్నో పనుల్ని చేసే సామర్థ్యాన్ని పొంది, ధనవంతుడిగా, గుణవంతుడిగా, పండితుడిగా, వివేకవంతుడిగా మారతాడు. ఒకరోజు, ఒకమాసం, ఒకపక్షం భోజనాన్ని ఎవరికీ దానం చేయనివాడికి అన్ని భోగాల్ని తొలగించి, భోజనం తినలేని

www.sanatanadharmam.com

# పద్మపురాణము



**దాన మాహాత్మ్యం:-**

నిత్యం - నైమిత్తికం - కామ్యం - ప్రాదుకం అని దానాలు నాలుగు విధాలుగా ఉంటాయి. ఈ దానాలు చేయటానికి తగిన సమయాలు కూడా శాస్త్రాల్లో చెప్పబడ్డాయి.

**1. నిత్యదానం :** సూర్యోదయ కాలంలో చేసే దానం సకల పాపాలనీ హరిస్తుంది. ఎందుకంటే సూర్యోదయకాలంలో ఘోరమైన అంధకారం నశిస్తుంది. ఆకాశంలో సూర్యభగవానుడు దివ్య తేజస్సుతో ప్రకాశిస్తుంటాడు. ఆయన దివ్య తేజస్సుతో దహించబడి పాపాలన్నీ భస్మమైపోతాయి. ఉదయించే సూర్యుణ్ణి చూసి ఏ దానం చేసినా అతడికి నిత్యం పుణ్యం వృద్ధి చెందుతూనే ఉంటుంది. ఉదయం పూట దానం చేయాలనుకునేవాడు ముందుగా స్నానంచేసి దేవ పితృదేవతల్ని అర్చించి ఆ తరువాతే దానం చేయాలి. యోగ్యుడైనవాడికి తన శక్తికి తగినవిధంగా పవిత్రమైన మనసుతో అన్నం, పాలు, పళ్ళు, పూలు, వస్త్రాలు, తాంబూలం, భూమి, బంగారం, లాంటివి దానం చేసేవాడికి వచ్చే పుణ్యం అనంతం. అదేవిధంగా మధ్యాహ్నం చేసే దానంకూడా ఉత్తమమైనదే. మధ్యాహ్నం పూట ఆహారం పానీయాలు, లేపనం, గంధం, కుంకుమ, కర్పూరం, వస్త్రాలంకార సహితంగా దానం చేసినవాడికి భోగభాగ్యాలు ప్రసాదించబడతాయి.

త్రికాలెష్వపిదాతవ్యం దానమేవం చ న సంశయః |
శూన్యం దినం నకర్తస్య మాత్మనో హితమచ్ఛతా |
(శ్లో।।59,అధ్యా-39)

శ్రేయస్సుని కోరుకునేవాడు మూడు కాలాల్లో దానం చేయాలి. ఈ విషయంలో ఎలాంటి సందేహం పడక్కర్లేదు. తనకి హితం కావాలని కోరుకునేవాడు దానం చేయనిరోజు తనకి ఉండకుండా ఉండేలా చూసుకోవాలి. అనగా ప్రతిరోజూ ఏదో ఒకటి దానం చేయాలి.

దానం చేసినవాడు ఆ దానప్రభావం వల్ల మహాజ్ఞానాన్ని ఎన్నో పనుల్ని చేసే సామర్థ్యాన్ని పొంది, ధనవంతుడిగా, గుణవంతుడిగా, పండితుడిగా, వివేకవంతుడిగా మారతాడు. ఒకరోజు, ఒకమాసం, ఒకపక్షం భోజనాన్ని ఎవరికీ దానం చేయనివాడికి అన్ని భోగాల్ని తొలగించి, భోజనం తినలేని

www.sanatanadharm.com
అమరానాథ్ అమర్

# పద్మపురాణము



వాడుగా చేస్తానని సాక్షాత్తు శ్రీకృష్ణుడే ప్రబోధించాడు. కనుక శ్రీకృష్ణుడి నుంచి దండించబడకుండాలంటే యథాశక్తి రోజుకి లేదా పక్షానికి లేదా మాసానికి ఒక్క సారన్నా అన్నదానం చేయాలి.

**2. నైమిత్తిక కాలదానం :-** అమావాస్య, పూర్ణిమ, సంక్రమణాలు ఏర్పడిన రోజులు. వ్యతీపాత దినాలు, వైదృతియోగాలు, ఏకాదశులు మహామాఘీ (మాఘపూర్ణిమ) ఆషాఢ పూర్ణిమ, శ్రావణ పూర్ణిమ, వైశాఖ పూర్ణిమ, కార్తీక పూర్ణిమ, సోమవారం అమావాస్య కలిపి వచ్చిన రోజు (సోమవతీ అమావాస్య), మన్వంతరాల రోజులు, ఉగాదులు పితృపక్షాలలోని క్షయతిథులు వీటన్నిటినీ నిమిత్తకాలాలంటారు. ఈ నైమిత్తకాలాలలో దానధర్మాలు చేస్తే అవి అనంతమైన పుణ్యఫలాలనిస్తాయి. ఇలాంటి పవిత్రమైన రోజుల్లో శ్రీహరినుద్దేశించి యోగ్యులైన విప్రులకి యథాశక్తి దానధర్మాలు చేసిన వారికి భోగమోక్షాలు రెండూ ప్రాప్తిస్తాయి.

**3. కామ్యకాల దానం :** దానాలు చేసే సమయాలలో కామ్యకాలం కూడా ఒకటి. ఏదైనా కోరికల్ని తీర్చుకోవాలని ఉద్దేశించి చేసే దానాలని కామ్య దానాలంటారు. వ్రతాలు, పూజలు, నోములు, కామ్యహోమాలు, అభిషేకాలు వీటిని తమ తమ కోరికలకి అనుగుణంగా నిర్వహించి, ఆ సందర్భంగా చేసే దానాలు, దక్షిణలు అన్నదానాలు, భూగోదానాలు ఇవన్నీ కామ్యదానాల క్రిందే వస్తాయి.

**4. ప్రాయిక (అభ్యుదయకాల) దానం:-** మానవులు తమకి, తమ కుటుంబాలవారికి అభివృద్ధి కలగాలని నిర్వహించే కర్మలనే అభ్యుదయ లేక ప్రాయిక కర్మలు అంటారు. ఇవి శుభకార్యాలు. వివాహం, పుత్రుడికి చేసే ఉపనయనం, భవననిర్మాణ సందర్భంగా చేసే శంకుస్థాపన, ధ్వజప్రతిష్ఠ, దేవాలయ ప్రతిష్ఠ, వాపీ, కూప తటాకాల ప్రతిష్ఠ, ఆరామ ప్రతిష్ఠ, గృహ ప్రవేశకార్యక్రమం ఇవన్నీ దానం చేయటానికి అనువైన పుణ్యకాలాలు.

**5. అంత్యకాల దానం :-** ఈ నాలుగురకాల దానాలతో పాటు మృత్యు సమయం ఆసన్నమైందని తెలిసిన మానవుడు, సుఖంగా యమమార్గంలో ప్రయాణించటానికి దానం చేయాలి. ఆ సమయంలో చేసిన దానం ఆ మానవుడికి శుభమైన ఫలితాలనిస్తుంది.

www.sanatanadharm.com

అమరానాథ్ అమర్

# పద్మపురాణము



తీర్థదానం : భూమండలంలో మానవుల్ని పవిత్రుల్ని చేసే ఎన్నో తీర్థాలున్నాయి. వాటన్నిటిని పుణ్యతీర్థాలంటారు. వీటిలో ప్రధానమైనవి.

సుతీర్థానామియంగంగా భాతిపుణ్యా సరస్వతీ |
రేవాచయమునా తాపీ తథా చర్మణ్వతీనదీ ||1
సరయూర్ఘరరా వేణ సర్వపాప ప్రణాశినీ |
కావేరీ కపిలాచాన్యా విశాలా విశ్వతారిణీ | 2
గోదావరీ సమాఖ్యాతా తుంగభద్రా నరోత్తమా |
పాపానాంభీతిగా నిత్యం భీమరథీ ప్రపర్యతే | 3
దేవికా కృష్ణ గంగాచ అన్యాస్సరిర్వరోత్తమా |
ఏతాసాం పుణ్యకాలేషు సంతితీర్థాన్యనేకతః ||4
(శ్లో||88-91,అధ్యా-39)

గంగా, సరస్వతీ, రేవా (నర్మదా), యమునా, తాపీ, చర్మణ్వతీ, సరయూ, ఘర్ఘరా, వేణా, సకల పాపాలనీ తొలగించే కావేరీ, కపిలా, సకల మానవుల్నీ తరింపచేసే విశాలా, గోదావరీ, తుంగభద్రా, పాపాలు చేసేవారికి భయాన్ని కలిగించే భీమరథీ, దేవికా, కృష్ణా ఇలా ఎన్నో పుణ్యనదులున్నాయి. ఈ నదుల్లోకి విశేషమైన పర్వదినాలలో అనంతమైన పుణ్యతీర్థాలు ప్రవేశిస్తాయి. ఇవి గ్రామాల్లో ఉన్నా, అరణ్యాలలో ఉన్నా, అంతటా పవిత్రమైనవే. ఆయా నదుల్లో పుణ్యకాలాలలో స్నానం చేసి, తీర్థవిధులు నిర్వర్తించి దానధర్మాలు ఆచరించాలి. దీనినే తీర్థదానం అంటారు. ఇది అక్షయమైన పుణ్యఫలితాన్ని కలిగిస్తుంది. ఒకవేళ స్నానం చేసే తీర్థం పేరు తెలియకపోతే దాన్ని 'విష్ణుతీర్థంగా" పేర్కొనాలి.

తీర్థాల స్వరూపం :- భూమండలంలో ప్రవహించే నదులే కాదు మానససరోవరం, పుష్కరసరోవరం లాంటి దివ్యమైన సరస్సులు, వసుధారా, | పంచధారా, సహస్రధారావంటి జలపాతాలు, సముద్రాలు, వీటితోపాటు భూమండలం మీద ఉన్న హిమాలయ, వింధ్య, మేరు, సహ్యాద్రి, నీలగిరి లాంటి పర్వతాలు కూడా తీర్థపరులే.

యజ్ఞభూమి, యజ్ఞం, అగ్నిహోత్రం, శ్రాద్ధభూమి, దేవాలయం, యాగశాల అలాగే వేదాధ్యయనశాల, గోశాల - ఇవి కూడా ఉత్తమ తీర్థాలే.

# పద్మపురాణము

ఇక సోమయాగం చేసినవాడు ఎక్కడుంటే ఆ ప్రదేశం తీర్ధస్థలమే అవుతుంది. వీటితోపాటు ఆరామాలు, రావిచెట్టు ఉన్న ప్రదేశం, మేడిచెట్టు, మర్రిచెట్టు ఇంకా పవిత్రమైన వృక్షాలున్న ప్రతిప్రాంతం తీర్థమే.

ఏతేతీర్థాస్సమాఖ్యాతాః పితామాతా తథైవచ |
పురాణం పఠ్యతేయత్ర గురుర్యత్ర స్వయంస్థితః ||
సుభార్యా తిష్ఠతే యత్ర తత్ర తీర్థం న సంశయః |
సుపత్రస్తిష్ఠతే యత్ర తత్ర తీర్థం న సంశయః ||
(శ్లో|| 105-106,అధ్యా-39)

తల్లి తండ్రి ఉన్న ప్రదేశం, పురాణాలు శ్రద్ధగా చదివేచోటు, గురువు నివసించే ప్రదేశం, ఉత్తమురాలైన భార్య, ఉత్తముడైన పుత్రుడు, ఉత్తమమైన రాజభవనాలున్న చోటు - ఇవన్నీ పుణ్య తీర్థాలే. ఈ తీర్థాలున్న ప్రదేశాలన్నీ దాన యోగ్యాలే. ఇక్కడ చేసిన దానం కూడా అఖండమైన ఫలితాలనిస్తుంది.

**దానయోగ్యులు :** దానాన్ని సరైన వారికే చేయాలి. అంతేకాని అపాత్రదానం అనగా అయోగ్యులైనవారికి చేయకూడదు. బ్రాహ్మణుడై, మంచికులంలో పుట్టి వుండాలి. అలాంటి ఉత్తమ విప్రుడు, వేదాధ్యయనం చేసినవాడు, ఇంద్రియ నిగ్రహం కలిగినవాడు, త్రికరణశుద్ధి గలవాడు, న్యాయంగా సంపాదించిన ధనాన్నే ఉపయోగించేవాడు, ప్రజ్ఞావంతుడు, జ్ఞానవంతుడు, దైవారాధన చేసేవాడు, సత్యవాక్పరిపాలకుడు, పుణ్య కర్మల్ని ఆచరించేవాడు, శ్రీహరి భక్తుడు, పండితుడు, ధర్మం తెలిసినవాడు, దురాశ లేనివాడు, దుష్టులకి దూరంగా ఉండేవాడు ఇలాంటి వాడిని ఉత్తముడని, ఉత్తమ పాత్రత కలిగినవాడని అంటారు. కనుక ఇలాంటి వారికి దానం చేయాలి.

**దానయోగ్యులు కానివారు :** వేదాధ్యయనాది ఆచారాన్ని శ్రద్ధగా పాటించిన వాడైనప్పటికీ ఏమాత్రం తృప్తి చెందని వాడు, దాన యోగ్యుడు కాడు. అలాగే ఒంటికన్నుతో ఉన్నవాడు, ధూర్తుడు, బాగా నల్లగా ఉన్నవాడు, కపిల వర్ణంతో ఉండేవాడు, మురికి పట్టిన దంతాలు కలవాడు, నల్లని దంతాలున్నవాడు, పచ్చనిదంతాలున్నవాడు, చిరుగోళ్ళు కలిగినవాడు, చర్మవ్యాధితో బాధపడేవాడు, ఖలుడు, విటుడు, అన్యాయ మార్గంలో ధనాన్ని సంపాదించేవాడు, సదాచారాలని పాటించనివాడు ఇలాంటి వారంతా

www.sanatanadharm.com
అమరావాద్ అమర్

# పద్మపురాణము



దానయోగ్యులు కారు. వీరికి దానం చేయకూడదు. అలా చేస్తే పుణ్యానికి బదులు పాపం వస్తుంది.

**దానం ఎప్పుడు చేయాలి? :** ఉత్తమమైన దానం చేసేకాలం ఏదంటే శ్రద్ధ కలిగిన సమయం.అనగా దానం చేయాలన్న శ్రద్ధ ఎప్పుడు కలిగితే అదే దానానికి ఉత్తమకాలం.

నాస్తి శ్రద్ధాసమం పుణ్యం నాస్తి శ్రద్ధా సమం సుఖం |
నాస్తి శ్రద్ధా సమం తీర్ధం సంసారే ప్రాణినాంనృప ||
(శ్లో।। 125,అధ్యా-39)

శ్రద్ధతో సమానమైన పుణ్య లేదు. శ్రద్ధతో సమానమైన సుఖం లేదు. అలాగే శ్రద్ధతో సమానమైన తీర్థం కూడా లేదు. కనుక శ్రద్ధ ఉన్నప్పుడే దానం చేయాలి. ఒకవేళ శ్రద్ధలేకపోతే హరినామస్మరణ చేయాలి. ఈ విధంగా యథావిధిగా శాస్త్రోక్త పద్ధతిలో దానధర్మాలు చేసినవారికి శ్రీహరి అనుగ్రహంతో సకల సుఖాలూ లభిస్తాయి (పరమ పవిత్రమైన ఈ దాన వృత్తాంతాన్ని శ్రీహరి వేనుడికి బోధించాడు).

## మాతాపితల సేవాఫలం

తపస్సు చేయటం, యజ్ఞయాగాలు నిర్వహించటం, తీర్థయాత్రలు చేయటం, వ్రతాలు నోములు నియమంగా చేయటం వీటన్నిటికన్నా గొప్పది ఉత్తములైన మాతా పితరుల సేవ. తల్లితండ్రుల పాదోదకాన్ని తీసుకున్నవాడు సకలపుణ్యతీర్థాల జలాలనీ సేవించిన ఫలితాన్ని పొందుతాడు. తల్లి తండ్రుల సేవచేసే వారికి వేరే తపస్సులతో పనిలేదు. తల్లితండ్రులకి సేవచేసిన పుత్రులకి ఉత్తమగతులు కలుగుతాయి.

పుత్రస్య జాయతేలోకో మాతుశుశ్రూషణాదపి |
పితుశుశ్రూణే తద్వత్ మహత్పుణ్యం ప్రజాయతే ।। 1
తత్ర గంగా గయాతీర్థం తత్రపుష్కరమేవచ |
యత్రమాతా పితాతిష్టేత్ పుత్రస్యాపి న సంశయః || 2
అన్యాని తత్రతీర్థాని పుణ్యాని వివిధానిచ |
భవన్త్యేతాని పుత్రస్య పితుశుశ్రూషణాదపి ||3
(శ్లో।। 71-73,అధ్యా-62)

www.sanatanadharm.com

అమరానాథ్ అమర్

# పద్మపురాణము



తల్లిని సేవించటం వల్ల కుమారుడుకి ఉత్తమలోకాలు లభిస్తాయి. అలాగే తండ్రిని సేవించటం వల్ల కూడా మహాపుణ్యం లభిస్తుంది. తల్లి తండ్రులున్న చోటే పుత్రుడికి గంగా, గయాతీర్థస్థలం. తల్లి తండ్రుల సేవచేసినవాడికి అన్ని తీర్థాల్నీ సేవించిన ఫలం లభిస్తుంది. మాతా పితలసేవలో తరించిన వాడికి దానం, తపస్సు చేసినంత పుణ్యం కూడా ప్రాప్తిస్తుంది. ఇహపరాల్లో సకల సుఖాలు తల్లితండ్రుల సేవచేసిన వారికి లభిస్తాయి. ఇంకా తల్లి తండ్రుల సేవచేసిన వారికి ఎలాంటి శుభఫలితాలు కలుగుతాయంటే అతన్ని దేవతలు కూడా అభిమానిస్తారు. ఋషులు అతన్ని చూసి ఆశీర్వదిస్తారు.
ముల్లోకవాసులూ అలాంటి పుణ్యాత్ముణ్ణి చూసి ఆనందిస్తారు.
ప్రతిరోజూ మాతాపితలకి పాదప్రక్షాళన చేసినవాడికి గంగాతీర్థంలో స్నానంచేసిన ఫలం లభిస్తుంది. పవిత్రమైన ఆహారపదార్థాలతో తల్లి తండ్రుల్ని సంతృప్తి పరిస్తే అలాంటివాడు సర్వజ్ఞుడై అఖండమైన కీర్తి ప్రతిష్ఠలు పొందుతాడు.

మాతరం పితరం దృష్ట్వాహర్షాత్సంభాషయేత్సుతః |
నిధయస్తస్య సంతుష్టా తస్యగేహే వసంతితే ||
(శ్లో।।82,అధ్యా-62)

తల్లి తండ్రులతో సంతోషంగా ప్రేమగా సంభాషించిన వాడిని చూసి ఎంతో సంతోషించి సకల నిధులూ అతడి ఇంట్లో స్థిరంగా కొలువుంటాయి.
తల్లి తండ్రులకి స్నానం చేయించేడప్పుడు వారి శరీరం మీద నుంచి పుత్రుల శరీరం మీద నీటి బిందువులు పడితేఅతడికి సర్వతీర్థ స్నానఫలం దక్కుతుంది.
పతితుడు, వృద్ధుడు, వికలాంగుడు, వ్యాధిగ్రస్తుడు అయిన తండ్రి లేదా తల్లికి సేవలు చేసిన వాడికి శ్రీహరి ప్రసన్నుడై వరాలిస్తాడు. యోగులు కూడా చేరలేని శ్రీహరి ప్రసన్నుడై వరాలిస్తాడు. యోగులు కూడా చేరలేని వైకుంఠధామాన్ని అతడు చేరుకుంటాడు. వికలాంగులు, వృద్ధులు, దీనులైన తల్లి తండ్రుల్ని పరిత్యజించినవారు భయంకరమైన నరకాన్ని చేరుకుంటారు. వృద్ధులైన తల్లి తండ్రుల్ని అవమానించి ప్రవర్తించేవాడు శతకోటి జన్మలు మొసలిగా జన్మిస్తాడు. కఠినమైన మాటలతో తల్లి తండ్రుల్ని బాధించిన వాడు పెద్దపులి లేక భల్లూకంగా జన్మిస్తాడు.

www.sanatanadharm.com
అమరానాథ్ అమర్

# పద్మపురాణము



పుత్రులకి తల్లి తండ్రులకన్నా సమానమైన తీర్థంలేదు.
ఇహ పరాలలో నేను తరించటానికి పితృదేవుణ్ణి పూజిస్తున్నాను. అలాగే మాతృదేవతని కూడా పూజిస్తున్నాను. కనుకనే నేను యోగినయ్యాను. తల్లితండ్రుల అనుగ్రహంతోనే నాకు జ్ఞానం కలిగింది. అని గ్రహించిన పుత్రుడు ఉత్తముడు. తల్లి తండ్రుల్ని పూజించని వారు చదివిన వేదాలు చేసిన దానాలు, యజ్ఞాలు అన్నీ వ్యర్థం తల్లితండ్రుల్ని సేవించటం పుత్రుల ధర్మం. మానవుల్లో తల్లితండ్రులే గొప్ప తీర్థం. తల్లి తండ్రుల సేవే పుత్రులకి మోక్షం. అదే వారికి వేల జన్మలు పుణ్యఫలాన్నిస్తుంది.

## బ్రహ్మ ఘాతకులు

* క్రోధంతోకానీ, ద్వేషంతోకానీ, భయంతోకానీ, లోభంతోకానీ విశేషించి బ్రాహ్మణుడి హృదయం క్షోభించేలా మాట్లాడేవాడు బ్రహ్మఘాతకుడు
* ఏమీలేని బీద బ్రాహ్మణుణ్ణి పిలిచి దానం చేస్తానని చెప్పి పిలిపించి, ఆ తరువాత ఏమీ ఇవ్వకుండా పంపించేవాడు.
* తనకున్న విద్యాభిమానంతో, దురహంకారంతో విప్రుణ్ణి నిందించేవాడు.
* సభ మధ్యలో, పదిమందిలో బ్రాహ్మణుడి గురించి అవమానకరంగా మాట్లాడేవాడు.
* అబద్ధంతో తనకు లేని గుణాల్ని ఉన్న గుణాలుగా చెప్పుకుంటూ గురువుని ద్వేషించేవాడు.
* ఆకలిదప్పికలతో తపించే శరీరం కలిగినవారికి, అన్నాన్ని నీళ్ళని కోరుకునేవారికి విఘ్నాలు కలగచేసేవాడు.
* అసత్యాలాడేవాడు ఇతరులమీద నిందలు మోపేవాడు, ఇతరుల్లో దోషాల్ని వెతికేవాడు, కౄరుడు.
* దేవతలకి, బ్రాహ్మణులకి గోదానం భూదానం చేసి తదనంతర కాలం వాటిని తిరిగి తీసుకునేవాడు.
* బ్రాహ్మణులు దాచమని ఉంచిన ధనాన్ని అపహరించేవాడు.
* అగ్నిహోత్రం పంచయజ్ఞాది కర్మల్ని విడిచిపెట్టినవాడు.
* తల్లితండ్రులు గురువుల విషయంలో అబద్ధపు సాక్ష్యాలు చెప్పేవాడు.
* తినకూడనివి తినేవాడు, శివభక్తుల్ని దూషించేవాడు.

www.sanatanadharm.com

అమరానాథ్ అమర్

# పద్మపురాణము

ఈ విధమైన పనుల్ని చేసేవారంతా బ్రహ్మ ఘాతకులే అనగా | బ్రహ్మహత్యాపాపం చేసిన వారే అవుతారు. కనుక ఈ దుష్కృత్యాల్ని ఎవరూ ఆచరించకూడదు.

పాపులు - పాపాలు:-

సకల శాస్త్రాల్లో చెప్పిన ధర్మాల్ని ఉల్లంఘించేవారు, ఆవుల్ని అపహరించేవారు, దయలేనివారు, సేవకుల్ని పశువుల్ని విక్రయించేవారు అబద్ధాలాడేవారు, ఇతరులు చెప్పే అసత్యాలని వినేవారు, స్వామిద్రోహం, గురుద్రోహం చేసేవారు, చపలచిత్తంతో ప్రవర్తించేవారు, ఆకలితో ఉన్న తన బంధు, మిత్ర పరివారాన్నంతా విడిచి తానొక్కడే భుజించేవాడు, మిత్ర పరివారాన్నంతా విడిచి తానొక్కడే భుజించేవాడు, తనకు తానుగా నియమాలు మార్చుకుని ఇంద్రియ నిగ్రహాన్ని కోల్పోయినవాడు, మద్యపానం చేసిన వారితో కలిసి నివసించేవాడు, ఆకలి దప్పికలతో బాధపడుతున్న గోవుల్ని రక్షించనివాడు వీరంతా మహాపాపులని గ్రహించాలి. సాధువుల్ని విప్రుల్ని గురువుల్ని దండించేవారు, తప్పుచేయని స్త్రీని బాధపెట్టేవారు, బలహీనుల్ని పోషించనివారు, తప్పిపోయిన వారిని వెతకనివారు, సేవకుల చేత శక్తికి మించి బరువుని మోయించేవారు, పాపచింతనతో కూడిన వారితో కలిసి భుజించేవారు, వృషభాల వృషణాలని కొట్టేవారు, ఆవుల్ని దూడల్ని బంధించేవారు, ఆకలి దప్పికలతో వచ్చిన వారిని ఆదరించనివారు నరకానికివెళతారు.

శాస్త్ర విధిని ఆచరించనివారు, అనాథలు, బాలలు, దీనులు, వృద్ధులు, వికలాంగులు, వారిమీద దయని శ్రద్ధని చూపించనివారు నరకానికి వెళతారు. అలాగే మేకల్ని గేదెల్ని దున్నపోతుల్ని పోషించనివారు, శూద్రుడై ఉండి బ్రాహ్మణ క్షత్రియ ఆచారాలు పాటించేవాడు, శిల్పులు, వడ్రంగి, బట్టలు నేసేవారు, వైద్యులు, దేవలకులు, అమాత్య పదవిని నిర్వహించేవారు నరకానికి వెళతారు.

శాస్త్ర విరుద్ధంగా పన్నులు స్వీకరించేవారు వ్యర్థంగా ఇతరుల్ని దండించేవారు, వంచకులు, జూదరులు, అధికారులు, దొంగలు పీడించబడే జనాలు ఎవరి రాజ్యంలో ఉంటారో అలాంటి రాజు నరకంలో

www.sanatanadharmam.com అనురానాథ్ అమర్

# పద్మపురాణము

బాధలనుభవిస్తాడు. అన్యాయంగా ప్రవర్తించే రాజునుంచి దానం తీసుకున్నవాడు కూడా ఘోరమైన నరకానికి వెళతాడు. అలాగే ఇతరుల భార్యని అనుభవించాలనుకునేవారు, చోరులు ఎవరిరాజ్యంలో ఉంటారో ఆ రాజు కూడా పాపం చేసినవాడే అవుతాడు. దొంగ కానివాణ్ణి దొంగగా, దొంగతనం చేసినవాణ్ణి చేయని వాడిగా శిక్షించే రాజు నరకానికి వెళతాడు. నెయ్యి, నూనె, అన్నం, పానీయం, మద్యం, మాంసం, ఆసవం, బెల్లం, చెఱుకు, కూరలు, పెరుగు, తృణధాన్యాలు, కర్రలు, పూలు, ఆకులు, రాగి, వెండి, పాదరక్షలు, గొడుగు, పల్లకీ, ఆసనం, సీసం, తగరం, కాంస్యం, శంఖం, వేణువు, గృహోపకరణాలు, పట్టు, నూలు, దారం నార, పత్తి, సూక్ష్మ వస్త్రాలు, వీటిని లోభత్వంతో దొంగిలించేవాడు నరకానికి వెళతాడు.

నరకేషు ధ్రుతం గచ్ఛేత్ అపహృత్యల్పకానిచ |
యద్వాతద్వాపరిద్రవ్యం అసిసర్షపమాత్రకమ్ ||
(శ్లో।। 102,అధ్యా-67)

ఇతరులకి సంబంధించిన ద్రవ్యాన్ని ఏ కొంచెం అనగా ఆవగింజంత అపహరించినా నరకానికి తప్పకుండా చేరతాడు. అధర్మాన్ని ఆచరించేవాడు యమలోకంలో చిత్రహింసలకి గురౌతాడు.

నృపతిశ్శాసకం ప్రోక్తః ప్రచ్ఛన్నానాంచ ధర్మరాట్ ।
తస్మాత్కృతస్య పావస్య ప్రాయశ్చిత్తం సమాచరేత్ ।।
నాభుక్తస్యాన్యథానాశః కల్పకోటి శతైరపి |
యః కరోతి స్వయం కర్మ కారయేద్వానుమోదయేత్ ।
కాయేన మనసా వాచా తస్యబాధోగతిః ఫలం | ||
(శ్లో।। 108-110,అధ్యా-67)

పరదారలతో రమించిన వాడిని, దొంగతనం చేసిన వాడిని పరుల ద్రవ్యాన్ని అపహరించిన వాడిని రాజు శిక్షిస్తాడు. ఒక వేళ రాజు నుంచి వారు తప్పించుకున్నా యమధర్మరాజు చేతిలో వారికి శిక్ష తప్పదు. కనుక చేసిన పాపానికి ఎవరికైనా ప్రాయశ్చిత్తం తప్పదు. అనుభవించకుండా పాప కర్మఫలం కోటిజన్మలెత్తినా నశించదు. శరీరంతో, మాటతో, మనసుతో పాపాల్ని తాను చేసినా లేక చేయించినా,

www.sanatanadharm.com
అమరానాథ్ అమర్

# పద్మపురాణము

ఆమెదించినా అలాంటివారికి అధోగతి తప్పదు.
(ఈ ధర్మ విషయాలన్నిటిని ధర్మవేత్త అయిన ఇంద్రసారథి మా తల్లి యయాతి మహారాజుకి బోధించాడు).

## సుకృత కర్మఫలం

పాపంచేసిన జీవులందరూ నాలుగు రకాలుగా యమలోకాన్ని చేరుకుంటాడు. గర్భంలో ఉన్నవాళ్ళు, పుట్టిన వాళ్ళు, బాలురు, యువకులు, మధ్యవయస్కులు, పురుషులు, స్త్రీలు, నపుంసకులు, వృద్ధులూ అందరూ నరకానికి వెళ్ళాల్సిన వారే. యమలోకంలో ప్రాణుల శుభాశుభకర్మల్ని చిత్రగుప్తుడు విచారిస్తాడు. యమలోకానికి వెళ్ళని ప్రాణీ వుండడు. చేసిన కర్మని ఎవరైనా అనుభవించాల్సిందే.

శుభకర్మల్ని ఎక్కువగా ఆచరించినవాళ్ళు గౌరవప్రదంగా సౌమ్యమార్గంలో యమలోకానికి తీసుకెళ్ళబడతారు. పాదుకలు, పాదరక్షలు, గొడుగు విప్రులకి దానంచేసిన వాళ్ళు విమానాలలో యమలోకాన్ని చేరుకుంటారు. వస్త్రదానం చేసిన వారు నూతన వస్త్రాలు ధరించి వెళతారు. అలాగే పల్లకి దానం చేసినవారు పల్లకిలో, పూలతోటల్ని దానం చేసినవారు పూలవిమానంలో ఆనందంగా యమలోకానికి వెళతారు.

దేవాలయాన్ని నిర్మించినవారు, యతులకి ఆశ్రమాలు నిర్మించినవారు, అనాథ శరణాలయాల్ని స్థాపించినవారు, ఉత్తమ మార్గంలో యమలోకాన్ని చేరుకుంటారు. దేవతల్ని, అగ్నిహోత్రాన్ని, గురువుల్ని, విపుల్ని, తల్లితండ్రుల్ని పూజించినవారు శ్రద్ధతో ఏ కొంచెం దానంచేసినా అది అనంతమైన ఫలాన్నిస్తుంది.

శ్రద్ధగా శ్రాద్ధం చేయాలి. అలా చేసిన శ్రాద్ధకర్మలో భాగంగా ఏకొంచెం దానం చేసినా అది చేసిన వాడి పాపకర్మలన్నిటనీ తొలగిస్తుంది.

శ్రద్ధీయతే సదాతస్మాత్ శ్రద్ధయాసత్ఫలంభవేత్ |
గుణాన్వితేషు దీనేషు యచ్ఛక్త్యావసధాన్యపి |
తస్మాత్ శ్రద్ధాన్వితైర్దేయం తత్ఫలం భవతి ధ్రువమ్ ||
(శ్లో||15-16,అధ్యా-68)


అమరానాథ్ అమర్

# పద్మపురాణము



దానాన్ని ధర్మాన్ని శ్రద్ధగా ఆచరించిన వాడు సత్ఫలితాన్ని పొందుతాడు. గుణవంతుడైన వాడు దీనుల్ని గుర్తించి తన శక్తికొద్దీ వస్త్రాల్ని దానం చేయాలి. శ్రద్ధగా ఒక్క చిల్లిగవ్వ దానం చేసినా అతడు దేవతలందరికీ ప్రీతిపాత్రుడవుతాడు. కనుక ఏ దానం చేసినా శ్రద్ధగా చేయాలి.

**తులసీ మాహాత్మ్యం:-**

సర్వేభ్యః పత్రపుష్పేభ్యః సత్తమాతులసీ శివా !
సర్వకామప్రదా శుద్ధా వైష్ణవీ విష్ణుసుప్రియా ॥
భక్తిముక్తి ప్రదా ముఖ్యా సర్వలోకపరా శుభా ।
యామాశ్రిత్య గతాః స్వర్గమక్షయం మునిసత్తమా ॥

భూలోకంలో ఉన్న అన్ని పత్రాలకన్నా తులసీ పత్రం శ్రేష్ఠమైనది. శుభప్రదమైనది కూడా. విష్ణు పత్నిగా విఖ్యాతి పొందిన ఈ తులసీ దేవిని పూజిస్తే కోరిన కోరికలన్నీ తీరుతాయి. పరమపావని అయిన ఈ తులసీ దేవిని పూజించటం వల్లనే మహామునులందరూ స్వర్గవాసాన్ని పొందారు. భక్తి శ్రద్ధలతో తనని పూజించిన వారికి మంచి గుణాన్ని, సంపదని, భార్యని, సంతానాన్ని, ఇంటిని, ఇలా సకల సుఖభోగాల్నీ తులసీదేవి ప్రసాదిస్తుంది.

గంగాది నదీజలాలు, పుష్కరజలాలతో కన్నా సామాన్యమైన నీళ్ళలో తులసీ దళాల్ని వేసి దానితో అభిషేకిస్తే శ్రీహరి సంతృప్తి చెందుతాడు.

పూజనేకీర్తనే ధ్యానే రోపణే ధారణే కలౌ ।
తులసీ దహతేపాపం స్వర్గం మోక్షం దదాతిచ ॥

పాపభూయిష్టమైన ఈ కలియుగంలో ఎవరైతే నిశ్చలమైన భక్తితో తులసిచెట్టుని పూజిస్తారో, తులసిని గురించి ధ్యానిస్తారో, తులసి మొక్కల్ని విరివిగా నాటుతారో, తులసీ దళాల్ని పవిత్రంగా భావించి తలమీద ధరిస్తారో వారి పాపాలన్నీ నశించిపోతాయి.

**ఉసిరికాయ ప్రాశస్త్యం:-**

ఉసిరికాయనే ధాత్రీ ఫలం అంటారు. ఆధ్యాత్మికంగా ఆరోగ్యపరంగా ఈ కాయకి ఎంతో ప్రాధాన్యం ఇవ్వబడింది.

ధాత్రీఫలం పరంపూతం సర్వలోకేషు విశ్రుతం ।
యస్యరోపాన్నరోనారీ ముచ్యతే జన్మబంధనాత్ ॥1

www.sanatanadharm.com

అమరానాథ్ అమర్

# పద్మపురాణము



భక్షత్రేభవేదాయుః పానేవైధర్మ సంచయః |
అలక్ష్మీనాశనం స్నానే సర్వైశ్వర్య మవాప్నుయాత్ ||2

* ఉసిరిపండు ఎంతో పవిత్రమైనదిగా ముల్లోకాల్లో కీర్తించబడింది.
* ఉసిరిమొక్కల్ని నాటితే భవబంధాలు దూరమౌతాయి.
* ఉసిరికాయని తింటే ఆయుర్దాయం పెరుగుతుంది.
* ఉసిరిరసంతో స్నానం చేస్తే దరిద్రం తొలగిపోతుంది.
* ఉసిరిచెట్టు ఉన్న ఇంట ఐశ్వర్యం తాండవిస్తుంది.
* ఈచెట్టు ఉన్న ఇంట్లో దుష్టగ్రహపీడల వుండదు.
* శుక్ల లేక కృష్ణ పక్షంలోగానీ ఏకాదశి నాడుగానీ ఉసిరి ఆకుల్ని నీళల్లో వేసి లేదా ఉసిరిరసాన్ని కలుపుకుని గానీ స్నానం చేస్తే పాపాలన్నీ క్షీణిస్తాయి.
* నిత్యం ఉసిరి రసంతో తలకి స్నానం చేస్తే కేశాలు నల్లగా ఏపుగా పెరుగుతాయి.
* ఉసిరిరసం నియమంగా సేవించిన వారికి పునర్జన్మ ఉండదు.
* ధాత్రీ వృక్షాన్ని(ఉసిరి) చూసినా తాకినా ఆ వృక్ష నామాన్మి స్మరించినా శ్రీహరి ప్రీతి చెందుతాడు.
* ఉసిరి చెట్టు ఉన్న స్థలంలో లక్ష్మీనారాయణులు, బ్రహ్మ సరస్వతులు నివసిస్తారు.

సర్వయజ్ఞేషు కార్యేషు శస్త్రం చామలకేఫలం |
సర్వదేవస్య పూజాయాం వర్జయిత్వా రవిసుతం ||
తత్మాద్రవిదినే తాత సప్తమ్యాం చ విశేషతః |
ధాత్రీ ఫలాని సతతం దూరతః పరివర్జయేత్ ||

వివిధ రకాల యజ్ఞయాగాల్లో సకలదేవతల పూజలో ఉసిరిఫలాన్ని వినియోగిస్తారు. అయితే కేవలం సూర్యుడి పూజలో మాత్రమే ఉసిరి ఫలాన్ని వినియోగించరు. అందుకే సూర్యవారమైన ఆదివారం, అలాగే సప్తమీ తిథినాడు ఉసిరికాయని తాకకూడదు, స్వీకరించకూడదు.

**పద్మపురాణం ఫలశ్రుతి:-**

పూజ్యుల్లో మొదటివాడైన శ్రీహరిని, పరమభాగవతోత్తముల చరిత్రల్ని వివరించే పురాణాలైన మత్స్య కూర్మ, విష్ణు పద్మ పురాణాలని

# పద్మపురాణము



పూజించినవారికి పఠించినవారికి గొప్ప శ్రేయస్సు కలుగుతుంది.
యద్యదిష్టం పఠంత్యేతత్ శృణ్వంతి చ ముముక్షవః |
లభంతే తత్తదేవాశు ప్రసాదాత్కమలాపతేః |
ఏఏ కోరికలతో ఈ పద్మపురాణాన్ని పఠిస్తారో లేక శ్రవణం చేస్తారో వారి కోరికలన్నీ లక్ష్మీపతి శ్రీహరి అనుగ్రహంతో సత్వరమే నెరవేరతాయి.

## స్వస్తి

## సర్వేజనాః సుఖినోభవన్తు








ఎవరైనా దాతలు ఆర్థిక సహాయం చెయ్యాలి అనుకుంటే.. మా నంబర్ (PHONEPE, GOOGLEPAY, PAYTM)కు చెయ్యగలరు..

9573483440@ptsbi

AMARANATH BHAGAVATH





Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM
అమరానాథ్ అమర్

www.sanatanadharm.com

# పద్మపురాణము

పద్మపురాణము



పద్మపురాణము



అమర్‌నాథ్ అమర్